REGISTERED No. 1118.

వారపత్రిక
సంవత్సరచందా 4 0 0
వారపత్రిక సంవత్సరమునకు తప్పక ముందాగ పంపబడును.

సంవత్సరాది సంచికలు
దినపత్రిక చందాదారులకు 1 0 0
వారపత్రిక „ 1 0 0
చందాదారులు కానివారికి 2 0 0
సంచికల నంపుటకు టపాల ఖర్చులు ప్రతి 1-కి 0 6 0

భారతి
సచిత్రమాసపత్రిక
సంవత్సర చందా 6 0 0
అర్ధసంవత్సర చందా 3 0 0
విడిప్రతి 0 8 0

ఆంధ్రపత్రిక

ANDHRA PATHIKA DAILY.

ప్రతిదినము ప్రకటింపబడును

Post Box No. 212. Telephone No. 2544.

సంపుటము 23 Vol. 23

చెన్నపట్టణము 1936-వ సం॥ మేనెల 12-వ తేది మంగళవారము
(ధాతనామ సంవత్సరము వైశాఖ బహుళ షష్ఠి)
MADRAS TUESDAY 12th MAY 1936

సంచిక 38 No. 37

ఆంధ్రదినపత్రిక
జాబితాదారులకి
సంవత్సరమునకు 24 0 0
ఆరుమాసములకు 12 0 0
మూడుమాసములకు 6 4 0
మాసమునకు 2 2 0
కాని జబ్బందారులకి
సంవత్సరమునకు 20 0 0
ఆరుమాసములకు 10 0 0
మూడుమాసములకు 5 4 0
మాసమునకు 1 12 0
ఏజన్సీద్వారా తీసికొనువారికి
వెల 1-కి రు. 2-0-0

తేలుమందు
వెల సీసా 1 కి రు 0-8-0
తేలుకాటువలన అపాయము లేదు గాని విశేష బాధ గలదు. తేలుకాటువలన విషము నెత్తురులో ప్రవేశింపదు. బాధ పరిమాణములవంట పెద్దవరముద్దగ్గరనుండిలాగుట ప్రారంభించును. కుట్టినచోటును చుండపాగునటుల చేసిన బాధ తగ్గును. ఈ ప్రాయోగము నశేషులు పరిశీలించిరి. ఇది మిగుల మేలుగలిగి నీటివలె నుండును. చెడకుండుటకుగాను రబ్బరుబిరడా గల సీసాలో నుండు పోయబడినది. కుట్టినచోట కొంచెము నుండుపోసిన, బాధ మాయమగును. నుండును గలిగియున్న, తాము బాధపడక ఇతరులకు పుణ్యము గట్టుకొనవచ్చును. ప్రతిఇంట నుండదగినది.
అమృతాంజనముడిపో,
మద్రాసు. బొంబాయి.

అమృతాంజనము
అనగా నేమి?
తలనొప్పుల నివారిణి
మరియు
దగ్గు, జలుబు, పార్శ్వనొప్పులు
వాపు, దురద, బెణుకు మొదలైన
వాటికి అద్భుతనివారిణి.

హైహిని తైలము
వెల సీసా 1-కి 0-12-0
5 తులా నూనె గల పెద్ద సీసా
స్త్రీ పురుషులు వాడుటకు
యోగ్యమైనది.
ఇది మనఃపరిశ్రమము చేయుచు విద్యార్థులు, క్లీడర్లు ఉద్యోగస్థులు మొదలగువారికి సుఖ నిద్ర, విశ్రాంతి నిచ్చును. సుందరుల మోవాలావణ్యములకు ప్రాకు కురులకు తుకోవాలముగ పెంచి కాపాడును. ఈ తైలమునందు గల రమణీయమగు సువాసన చెప్పదలచినగాను తలకు గాచి దువ్వుకొనిన, ఇతరులు పాడుగు వారలకు కూడ పరిమళము వ్యాపించును. తల లో చుండును పుట్టనియ్యదు. దీనియందు మనోహరమగు సువాసన ద్రవ్యములను చేర్చి తయారుచేయించి వేలకొలది సీసాల విక్రయించి మెప్పు బడియున్నాము. దేనికేల, ఒకసారి పరిశీలించిన నిజము తెలియగలదు.
అమృతాంజనం డిపో.
బొంబాయి—మద్రాసు

దేవధన్వంతరి
మహా సంజీవిని
ఆర్థరైటిస్ నివారిణి
గనోక్వెల్
పాలు కాగుట, కీళ్ళు, రోజులు పోగొట్టును. కలు అయిన గారిని సమాన మిచ్చేదము. ఇత నాటకములు తెలియు కేసులలో సహితము నిజి తెలివి తేటలు సత్ఫలితం.
కాశీశ్వరా ఫార్మసీ. పాలకొల్లు.
(బ్రాంచీ విశాఖపట్టణం.

ప్రచిన సెషుసవాయిలకు
ఆరోగ్యకరము, త్రిశూలం, విష్ణుచక్రము, కీ మాక్ బెనీరియల్ గన్ స్వంతాయుధము. మాకు స్వేచ్ఛలు. ఎందుకా నివారణకాని లు మాకు వ్రాయుడు. సీసా 1 కి రు 2 లు. ముద్రఫార్మసి, రాజమండ్రి. బ్రాంచిలు కాకినాడ, గుంటూరు, కాకినాడ.
2 (80-2)

హెూమోపతిక్
మెడికల్ హాల్, పిఠాపురం
తెలుగుభాషలో వెలువడిన మా గ్రంథములకు గొప్ప తగ్గింపు ధరలు. 1 రు. నుండి 0-10-0 కు. మే 1 నుండి 3 మాసములవరకే 2 గ్రంథములు ఒకేసారి కొనవలెను.
గ్రంథకర్త:—సుల్యాల శ్రీ మాధవరావు బి. ఏ.
1 సూక్ష్మ సూక్ష్మవైద్యము 1 భా. రు 0-10-0
2 హెూమోపతీ వైద్యశాస్త్రము 0-10-0
జూలై 1వ తేదీ నుండి మా హెూమోపతి పాఠశాలలోనికి విద్యార్థులు చేర్చుకొనబడుదురు. వివరములకు 0-0-9 పోష్టు లేబిల్సు పంపవలెను. ఆంధ్ర హెూమోపతి జర్నల్ సం॥ చందా రు 2 లు.

మూర్ఛ సంజీవి నిలయం
స్థాపితం 1812
మూర్ఛ హిస్టీరియా వ్యాధులచే బాధపడెడి వారు తరతరములుగాను అనుభవసిద్ధమై ప్రఖ్యాతి నొంది గొప్ప డాక్టర్లు ఉద్యోగస్తులు నాయకులచే బాగుపడ్డలుంది, దిన దినాభివృద్ధి నొందుచున్న ఈ మహర్షి ప్రోక్తమగు మూర్ఛ సంజీవిని సేవించిన బల్వ వయమై ఆరోగ్యము గలుగును. కేట్లాగ కోరినవారికి ఉచితముగా పంపబడును.
డా॥ అప్పుమిల్లి సుబ్రహ్మణ్యంచౌదరి, మూర్ఛ & హిస్టీరియా స్పెషలిష్టు, నందిగామ.
P. O. కోరుకొండ, రాజమండ్రితాలూకా తూర్పు గోదావరి జిల్లా.

స్నానము చేసినతరువాత
మీకు పరిశుభ్రమేనా
లేక కొంతమట్టుకు శుభ్రముగా నుండునా?
పారపాటుమాత్రముపనిచేయదు. అన్నిసబ్బులు శరీరమును పూర్తిగా పరిశుభ్రపరుపవు. కొన్నిసబ్బులలోని నూనెలు, పలుకులు మొదలైనవి రోమకూపములకు అంటుకొని పోవును. నిజముగా సరియైన మంచి సబ్బు శరీరమునుమాత్రమే కాక, రోమకూపములనుసూడ శుభ్రము చేయగలెను. ఈ రోమకూపములనుండియే శరీరముయొక్క మలినము వచ్చిపోవుచుండును. ఈ రెండు విధములైన పరిశుభ్రతయు మార్గోసబ్బు వలన నెరవేరును. దీని నురుగు విషనివారకమైనది. ప్రతి రోమకూపముండా అది శరీరములోనికి పొచ్చుకొనిపోయి దుమ్ము దుమారము జిగట మొదలైన మలినమును యావత్తు పోగొట్టును. అపుడు దేహము మృదువుగాను నాజూకుగాను నుండును. అంతేకాకుండ మార్గోసబ్బులో వేపనూనె కలిసియుండుటవలన అది శరీరమునకు యెంతో మంచిది.


వాటిలో ఒక చుక్కగూడ వేపనూనె యుండదు.

మార్గోసబ్బు ఒక్కటియే వేపనూనెతో చేయబడును. కాబట్టి వీటిమాదిరి యితర సబ్బులను చూచి మోసపోవద్దు. ఈరోజున ఒక భర్త మార్గోసబ్బు తెచ్చి వాడుదు. శరీరము ఆరోగ్యముగా నుండును.

MARGO SOAP
టాయిలెట్ అండ్ మెడిసినల్
రహస్యసాధనముతో తయారుచేయబడి: కలకత్తా కెమికల్ కంపెనీ లిమిటెడ్.
ఎల్లపుడు దీనినే వాడుడు.

శ్రీయుత ఉన్నవ లక్ష్మీనారాయణగారు రచించిన
మాలపల్లి
సంపూర్ణము (రివైజ్డు ఎడిషన్)
(పునర్ముద్రణము)
ఖరీదు రు 3/- లు మాత్రమే
కొలది ప్రతులే మిగిలియున్నవి కావున కావలసినవారు వెంటనే తెప్పించుకొన గోరుచున్నాము.
ఆంధ్రపత్రికా కార్యాలయము, 7, తంబుచెట్టి వీధి, మద్రాసు.

A. P. HODIWALLA & CO.,
Marble Tile Merchants, 7, Bank Street, Fort, BOMBAY.
అన్నిసైజులలోను ఇటాలియన్ తెలుపు, రంగురంగులయొక్కయు, గార్నెట్ ఫౌంటెనుల యొక్కయు, శిలావిగ్రహములయొక్కయు, అన్నిసైజుల వాల్ గ్లేజుడు అండ్ మెజోలికా టైల్సు యొక్కయు దిగుమతిదారులు.

శ్రీ దుర్గా కళామందిరము, బెజవాడ.
ప్రతిదినము మూడుప్రదర్శనములు
సాయంత్రం 6-30] [రాత్రి 9-45
1936 సం॥ మేనెల 8 వ తేదీ శుక్రవారం మొదలు
ఈస్టయిండియా ఫిల్ముకంపెనీవారి క్రొత్త రెండు తెలుగుటాకీలు
సతీఅనసూయ
(పతీవ్రతకుబందరు బాలబాలికలు)
ధువవిజయము
పాత్రధారులు:—
మాస్టరు జి. నరసింహస్వామిగారు ధృవుడు
మాస్టరు జి. భాస్కరరావుగారు ఉత్తమ
మిస్ యం. హేమలత సురుచి
„ సీతారాం సునీతి
„ లలిత వాసంతిక

వెలువడినది! వెలువడినది
శ్రీ అ. కాళేశ్వరరావు పంతులుగారి
చైనా జాతీయోద్యమము
2 భాగములు - వెల రు 1-8-0.
ప్రతులకు:—
మేనేజరు, జాతీయగ్రంథమాల,
భారతీ నికేతనము,
కాకినాడ:—వ్రాయుడు.

నోటీసు
బెజవాడలోని పమామ్మపల్లిపురం బాలుర పాఠశాలకు పరమ్మరులు చేయుటకుగాను సీలు చేసిన టెండర్లు 22-5-36 తేదీ పగలు పదిగంటల లోపుగా తీసికొనబడును. పూర్తివివరములకు గాను దిగువ అడ్రసుకు వ్రాసి తెలిసికొనవచ్చును.
మ్యూనిసిపల్ ఆఫీసు, బెజవాడ
డి. లెట్రావుస్వామిపిళ్లై, కమీషనరు.

భారతీయచి
గ్రంథకర్త: తలిశెట్టి రామారావు, బి. యల్.,
ప్రాచీనకాలమునుండి భారతదేశమున చిత్రకళ పాటించుచున్న మార్పులు, అభివృద్ధి మొదలయిన విషయములు, హైందవ చిత్రలేఖనోదయము, బౌద్ధకాలమునాటి చిత్రకళ, అజంతవిధానము, బాఘవిహారములందలి చిత్రకళ, మొగలు చిత్రకళ, రాజపుత్ర చిత్రములపై ఖరి, నేటిచిత్రములు మొదలయినవానిని గూర్చిన చరిత్రాదులు వివరము గ్రంథమున చర్చింపబడినవి. ఆయాకాలపు చిత్రవిధానమును తెలుపునట్టి త్రివర్ణ-ఏకవర్ణచిత్రములు సుమారుగ ఇందు గలవు. చిత్రకారులు, చిత్రకళాజిజ్ఞాసువులు, చిత్రకళాభిమానులు నను వారందరెల్లరు తప్పక చదువవలసిన గ్రంథము. వెల. రు. 0-0-0.
మేనేజరు, ఆంధ్రగ్రంథమాల, నం. 2, తంబుచెట్టివీధి, మదరాసు

ప్రతాపకస్తూరిమాత్రలు

మిక్కిలి ఘాటును సువాసనగలవి. అజీర్ణము, వాయువు, జలుబు, జ్వరము, దగ్గు-మొదలగునాటిని హరించి ఆరోగ్యమును కలిగించును. ప్రతి యింటనుండదగినవి.
300 మాత్రల సీసా రు 0—4—0
ఉజను సీసాలు రు2-8-0
పోష్టేజి ప్రత్యేకము
పి. శి. ఏ. & కంపెనీ,
ఆయుర్వేద సమాజం
పెరిదేవి - నెల్లూరుజిల్లా.
2 (5-2)

1936] రైతాంగ [1936
వయోజనవిద్యాలయము
కృష్ణాయపాలెం
(తాడేపల్లిగూడెం తాలూకా, ప॥గోదావరిజిల్లా)
గ్రామప్రజలలో చాలమంది రైతులే. ప్రస్తుత గ్రామపాఠశాలలలో చెప్పేచదువు రైతుబిడ్డలకు ఏమాత్రం ఉపయోగించనిదే యను సంగతి మన జాతీయనాయకులు అనేకవత్సరములనుండి గ్రామప్రజలలో ప్రచారం చేసిరి. వాటిఫలితముగనే యిట్టి పాఠశాలలను గ్రామములలో పెట్టుటకు తగినశక్తి కలిగినది.
ఈ పాఠశాల యీ వత్సరం జూలైనెలలో యీగ్రామమున ప్రారంభమై వారమున కొక రోజు చొ॥ 52 వారములు (అనగా ఒక ఏడాది) జరుపబడును. ఈ పాఠశాలలో మన విద్యా, విత్త, రాజకీయములను గూర్చిన చదువు 17 వత్సరములు వయస్సులగాయతు 35 వత్సరములు వయస్సున్న వారికి చెప్పబడును. ఈ శాస్త్రములలో అనుభవజ్ఞులను పండితులను ఆంధ్రదేశములోని వివిధ జిల్లాలనుండి ఆహ్వానించి ఆట్టివారిచే విద్యాసేవ ఏర్పాట్లు చేయబడును. ఏడాది అనంతరము యిందు చదివినవారికి విద్యాలయమువారు పరీక్షను గావించి యోగ్యతాపత్రము లాసంగ ఏర్పాట్లు గావింపబడును. వివరాలు తెలుసుకొన గోరువారు యీవిద్యాలయపు కార్యదర్శి పుట్టా సుబ్బారావుగారిని (కృష్ణాయపాలెంలో) కలసికొని దరఖాస్తులను వారికి యివ్వగోరిన.
ఇట్లు
శనివారపు సుబ్బారావు, అధ్యక్షులు.
పుట్టా సుబ్బారావు, కార్యదర్శి.
సుద్దకూరి తిరుమలరాయుడు.
కందాళం వెంకటరామానుజాచార్యులు
దుగ్గిన వెంకట్రాయుడు.
ఉంగుటిల్లి సత్యనారాయణమూర్తి.
రైతాంగ విద్యాలయాధ్యక్షులు.

అబిసీనియా అపజయము-భారతీయుల సానుభూతి

—:o:—

జాతిసమితి తనబాధ్యతను నిర్వర్తించలేదు

"జాతిసమితిలో భారతదేశప్రతినిధి యుండనక్కరలేదు"

అలహాబాదులో జవహరిలాలుగారి అధ్యక్షతను

మద్రాసులో కాశీనాథుని నాగేశ్వరరావుగారి అధ్యక్షతను బహిరంగసభలు జరిగెను

కలకత్తాలో ఇద్దరు అరెస్టు చేయబడిరి

అలహాబాదు, మే 9:—

అబిసీనియాప్రజలకు కలిగిన అపజయమునకై వారియెడల సానుభూతిని వెలిబుచ్చుటకై అలహాబాదులో జరిగిన సభలయందు పండిత జవహరిలాలుగారిట్లుపన్యసించిరి:—

వీరులైన అబిసీనియా ప్రజలకు కలిగిన అపజయమువల్ల మనము చాలా నూత్నవిషయమును గ్రహింపవలసియున్నది. మొదటినుండపాశవికమైన సామ్రాజ్యాహంకారమున్న, ఫాసిజమున్న ఒక్క జాతిలోనే చేరినవే. రెంటికిని మూలసంకల్ప మొక్కటే. తమకు లోబడినవారిని పీడించుటయే యీరెండు తత్వములను సాధనమార్గమై యున్నది: ఏ దేశమైనను రెండువిధములైన స్వాతంత్ర్యమును కోరుచుండును. ఒకటి జాతీయ స్వాతంత్ర్యము. రెండవది అంతర్జాతీయ పరస్పర జయాంకులను డి తప్పించుకొనుట, ఆనగా సామ్రాజ్యశృంఖలనుండి విమోచన పొందుట.

ఈ అపజయమువల్ల మరొక గుణపాఠము గ్రహింపవలసియున్నది. యూరోపు ఖండంలోని పెద్దరాజ్యాలనా రందరును అబిసీనియా యెడల యెట్లు ప్రవర్తింతురో మన కపు తెలిసినది. ముఖ్యంగా ఇంగ్లాండు యొక్క ధోరణిని చూడవలసియున్నది. ఇటలీపై ఆంక్షను ప్రయోగించెద మని శుష్క ప్రతిజ్ఞలు పల్కిరి. కాని వారందరును కలిసి ఏమియు చేయలేకపోయిరి. ఈ ఐరోపా రాజ్యాలవారందరును కపటనాటక మాడి తుదకు అబిసీనియాకు ద్రోహము చేసిరి.

మూడవ గుణపాఠ మింకొకటి మనము గ్రహింపవలసినది కలదు. నానా జాతిసమితి మిన్నక / రూచుచుండెను. ఘోర మరణసాధనములు అబిసీనియాలో ప్రయోగింపబడుచునే యుండెను. నానా జాతిసమితి యనుపేరుతో నైనను ఒక ధర్మశీలము నేర్పరచి యుద్ధములు లేకుండ శాంతిని ప్రతిష్ఠించవలెనని ధనాఢ్య ప్రాబల్యముగల ప్రభుత్వము లన్నియు ప్రాకులాడినవి. వీరు సంకల్పించిన యీ శాంతి ప్రతిష్ఠాపనా సంస్థకూడ వ్యర్థమైనది. ఈ విధంగా జాతిసమితి నిరర్థక మగుటవల్ల యీ దోషము ప్రపంచమునకంతకును బాధించును. కనుక భారతదేశమును కూడ బాధించును. అబిసీనియాను చావగొట్టి అబిసీనియనులను పీల్చి పిప్పిచేసినట్లుగా తదితర రాజ్యాలవారు మమ్మలను కూడ పీడించుట సహింపజాలమనెడి యుద్రేకము కొన్ని దేశాలవారికి ప్పుడు కలిగినది. మనమట్టుకు మనము సామ్రాజ్యకాంక్షకును, ఫాసిజంతత్వమునకును ఎదురొడ్డి పోరాడుచున్నాము. ఈ ప్రపంచపోరాటసందర్భములో మన జాతీయ స్వాతంత్ర్య పోరాటమునే మనము తలపోయుచున్నాము.

బ్రిటిష్ సామ్రాజ్యాహంకారమును అధిక్షేపించుటకై మన మచట యిచ్చటకనేకమార్లు సభలు చేయుచుంటిమి. పారస్వాతంత్ర్యమును కూడ మనకు లేకుండ చేసినందులకై మన యనుంచు మిత్రుడైన సుభాషచంద్రబోసుగారికి జరుపుచున్న అపకారమును ఖండించుటకై రేపు ఇచట మనము సమావేశము కావలసి యున్నది.

అబిసీనియాలోని ప్రజలు మనజాతివారు కాకపోవచ్చును. కాని, వారును మనవలెనే సామ్రాజ్యాహంకారమునకు ఆహుతి యగుచున్నారు.

మనదేశంలో సామ్రాజ్యాధికారము తొలుదొల్తగా విజృంభించినది. బ్రిటిష్ సామ్రాజ్యాహంకారమే దేను ఇటలీవారికి మార్గదర్శకమై యీ నూతన మహా ప్రచారమును మహా పాతకమును చేయించినది. ఈ దుర్నయమున కాహుతియగుచున్న అబిసీనియనులకై మన మేమహాయమును చేయలేక యున్నాము. కాని సామ్రాజ్యవంతయును ధిక్కరించుటకు మనముకూడ వారితో సమానంగా పోరాడుచుండగల మని అబిసీనియనులకు మన సంకల్పమును తెలియచేయ దగును.

ఈసభ పురుషోత్తమదాసుటాండను పార్కులో జరిగెను.

తీర్మానము

ఈక్రింది తీర్మానము సభలో ఆమోదింపబడెను. అబిసీనియాప్రజలయెడల, భారతీయులు తమసానుభూతిని వెల్లడించుచున్నారు. అబిసీనియాయుద్ధములో ఇటలీవారు ప్రయోగించిన మారణసాధనములు రాక్షస ప్రయోగములై యున్నవి. ఇటలీరాజధానిమాత్రి సులభంగా సానుకూలమగుటకు యితర రాజ్యాలవారు అబిసీనియాను సమ్మతించి మోసపుచ్చుట చాలా అధర్మము. అని యీసభవారు తీర్మానించుచున్నారు.

మనస్థితిలాగ్యతతో సంతసము నొందుటకు జాతిసమితి సమ్మతిలేకపోవ వ్యర్థమైనది గనుక జాతిసమితిలో భారతదేశయొక్క ప్రతినిధి ఇకముందు ఉండనవసరము లేదని ఈ సభవారు తీర్మానించుచున్నారు.

నిర్నిమిత్తంగా యిటలీవారు దండెత్తివచ్చినప్పుడు అబిసీనియనులు చూపించిన ధైర్యసాహసములను భారతీయులు కొనియాడుచున్నారు. అబిసీనియా యుద్ధంలో యిటలీవారు ప్రయోగించిన మరణ సాధనములు అమానుషములని యీ సభవారు ఖండించుచున్నారు.

ఇటలీ అబిసీనియా యుద్ధవిషయంలో నానాజాతి సమితియొక్క వ్యవహార ధోరణిని యీ సభవారు గర్హించుచున్నారు. ఇప్పటికైనను అబిసీనియా చక్రవర్తికి రాజ్యమును యిప్పించిన యడల జాతి సమితియొక్క ప్రతిష్ఠ నిలువగలదు. ఇండియా గవర్నమెంటువారు జాతి సమితి సభ్యత్వమును వదలుకొనవలెను.

యాకూబ్ హుస్సేనుగారు

తర్వాత యాకూబ్ హుస్సేనుగారు మాట్లాడిరి:—అనాగరికులయిన అబిసీనియనులకు నాగరికత నేర్పుటకై అబిసీనియాను యిటలీవారు జయించితిమని చెప్పుచున్నారు కాని అబిసీనియనులే సరసులు, ఇటలీవారే క్రూరులు, యూరోపియను జాతులవారు ఆఫ్రికా ఖండమంతయును భుక్తపరచుకొనిరి, కాని అచటి ఆదిమ నివాసులకు నిలువ నీడలేకుండజేయుచున్నారు.

వి. చక్రవైట్టిగారు

అబిసీనియా చక్రవర్తి మేనాబాణి సంతతి వారు క్రైస్తవ మతమును మొట్టమొదట స్వీకరించినది అబిసీనియనులే. కాని నేడు యూరోపియను జాతివారికి మతాభిమానమనునదిలేదు, నానాజాతి సమితి సమష్టి సంరక్షణావకాశమును కల్పించెదనని ప్రకటించినది కాని యిదంతయు వట్టి బూటకమైనది, ఈకాలంలో ఎవరికి వారు కత్తులను నూరుకొని యుండుటయే కర్తవ్యము, జపాను దేశము చూడండి 50, సంవత్సరాలలో నెంతమైకివచ్చినదో ఇటలీకూడ జపానును ధిక్కరించలేదు. అబిసీనియాను రక్షించవలసినదని అబిసీనియారాణి మానవకోటి కంతకును మొరపెట్టుకొనినది. కాని యెవరును యేమియును జేయజాలకపోయిరి. అన్నిదేశాలవారును యీరీతిగా మహాపరాధములను జేసినవారైయున్నారు. పూర్వమొకప్పుడు రోమనులు యింగ్లాండును జయించిరి. ఇంగ్లాండులోని బౌడిషియా రాణి యొక్క మతిగురువు యోద్ధకువెళ్లి రోమనుల దుర్నయమునుగూర్చి మొఱపెట్టుకొనెను రోమనులు నాశనమయ్యెదరని మతిగురువప్పుడు చెప్పెను అయనమాట ప్రకారమే రోమనగరము కొంతకాలమునకు శత్రువుల చేతులలోబడెను.

సత్యమూర్తిగారు

ఇటలీపై కిరసనాయిలు ఆంక్షలను ప్రయోగించవలెనని యొక్కవైపున జాతిసమితివారు ఆలోచనలు చేయుచుండగా మరొకవైపున యింగ్లీషువారు యిటలీకి కిరసనాయిలును పెట్రోలును అమ్ముచునే యుండిరి. అబిసీనియా చక్రవర్తి పారిపోవుటకంటె యుద్ధములో మరణించుటయు దుర్దశగా నుండెడిది. ఆయన ప్రాణత్యాగమువల్ల ప్రజలు రెట్టించిన రోషావేశముతో యుద్ధమును సాగించియుండెడివారు. తమ దేశమును ఇటలీవారికి దక్కకుండ జేసెడివారు. ఇటలీవారు ఆయుధబలముచే మూఢాధారముగ చూపించుచున్నారు. కనుక లోకములో పరరాజ్యకాంక్షితులయిన జాతులవారందరును ఏకమై యొక సమితిగా యేర్పడవలెను. ప్రస్తుతము జాతిసమితి నిరర్థకమైనది గనుక యికముందు భారతదేశము జాతితో సభ్యత్వమును వదలుకొనవలెను. అధ్యక్షునికి వందనములతో సభ మునిగెను.

కలకత్తా

కలకత్తాలో అయిదు సభలు యేకకాలమందే అయిదు ప్రాంతములందు జరిగెను. కాలేజీ స్క్వయరులో జరిగిన సభకు డా. ఇంద్రనారాయణేను గుప్తగా రధ్యక్షత వహించిరి. జాతిసమితిలోనుండి భారతదేశము సభ్యత్వమును వదలుకోవలెననికూడ తీర్మానము చేయబడెను. సామ్రాజ్య ప్రతికూల సంఘములవారు 200 మంది ఒక వూరేగింపుగా ఆక్టరులోని మాన్యుమెంటు వద్దనుండి యిటాలియను కాన్సులు కార్యాలయము వద్దకు వెళ్లిరి. అక్కడ వీరందరు నిలువబడి యొక అరగంటసేపు 'ఫాసిజమును' దూషించుచూ కేకలు వేసిరి. ఇంతలో పోలీసువారు వచ్చి అచ్చటకు ఊరేగింపు రాకూడదని నిషేధింపబడినట్లుగా తెలియజేసి జనులను వెళ్లిపొమ్మనిరి. ఇద్దరిని అరెస్టు చేసిరి.

కరాచీ

అబిసీనియా పట్ల సానుభూతిని తెలుపుటకై కరాచీ కార్పొరేషను వారు నేటిసాయంకాలము 2 నిమిషములు సభా వ్యవహారములను నిలిపివేసిరి.

ఢిల్లీ

ఢిల్లీలో క్వీన్సు గార్డనుమీద సభ జరుపబడెను. అప ఫఫాలీగారు పండిత యింద్రాగారు, దేశబంధు దాస్ గుప్తాగారు శ్రీమతి సత్యవతిగారు సభలో ఉపన్యసించిరి. ఇటలీని గర్హించుచు అబిసీనియాపట్ల సానుభూతిని తెలియజేయుచు తీర్మానము చేయబడెను.

లాహోరు

హిందువులు, మహమ్మదీయులు, సిక్కులు మొదలయిన అన్నిసంఘములవారు జిల్లాకాంగ్రెసు కమిటీ యాజమాన్యమున సభ జేసిరి. భారతదేశము నానాదేశసమితిలోనుండి తన సభ్యత్వమును వదలకోవలెనని తీర్మానము చేసి అబిసీనియనులయెడ సానుభూతిని తెలుపుచు తీర్మానము జేసిరి.

బొంబాయి

బొంబాయిలోగూడ సభజేసిరి. అబిసీనియనులపట్ల సానుభూతిని తెలియజేయుచు తీర్మానము జేసిరి.

డాక్టరు అన్సారీగారు

శ్రీయుత టంగుటూరి ప్రకాశం పంతులుగారు

"ఇట్టి ముఖ్యసమయమున అన్సారీగారు పృతికొందుట గొప్పదురదృష్టము. అన్సారీగారికి మనోదార్ఢ్యము, పట్టుదల, వివేకము మున్నగు సుగుణములన్నియును కలవు. వీరు ప్రతివిషయమునను మంచిసలహానిచ్చుచుండిరి. కాని తరుచుగా యితరులు వీరి సలహాను వినెడివారు కారు. కాంగ్రెసువారు శాసనసభలలో ప్రవేశించవలెనను మొదట అన్సారీగారే ప్రారంభించిరి. లక్నో కాంగ్రెసు మహాసభలలో వీరు చాల శ్రద్ధగా పనిచేసిరి. అన్సారీగారు నిజమైన నాయకుడు. వీరికి మతదురభిమానము లేశమైనను లేదు గాన హిందువులును మహమ్మదీయులును గూడ వీరిని నాయకునిగా నంగీకరించిరి." అని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షుడు టంగుటూరి ప్రకాశం పంతులుగారు తెలిపిరి.

నేలం విజయరాఘవాచారిగారు

"అన్సారీగారు నాకు ప్రియమిత్రులు సోదరసమానులు. వీరిదేశాభిమానము నిరుపమానము. వీరు శాంతస్వభావులు, సద్వర్తనులు. వీరి భావములు త్వరగా మారవు. ఇట్టి మిత్రుడును నాయకుడును దొరకుటయందైనను ఉండుట అరుదు. దేశసేవ వీరికి ప్రియతమము హిందూ మహమ్మదీయ మైత్రిని కలిగించుటకు వీరు సర్వశక్తులను వినియోగించుచుండిరి. వీరి దైవభక్తి గాఢమైనది. ఇతర మతములవారి ఉద్దేశములను వీరు సానుభూతితోనుదయతోనుసర్తించుచుండిరి. హిందూ మహమ్మదీయ మైత్రిని కలిగింప గోరువారు హకీం అజ్మల్ ఖాను డాక్టరుఅన్సారీగార్ల జీవితములు నాదర్శముగా గొనినచో నది అచిరకాలమున చేకూరగలదు. అందు దేశమనంను భారతజాతి ఒక్కటే యేర్పడగలదు. అన్సారీగారు గొప్ప మహమ్మదీయుడు. అంతకంటెను మిక్కిలి గొప్ప భారతీయుడు, వీరి మరణమువలన దేశము నపప్రబలమగు నష్టము కలిగినది." అని వెనుక భారత కాంగ్రెసు మహాసభకు అధ్యక్షత వహించిన సి. విజయరాఘవాచారి (సేలం)గారు తెలిపిరి.

(అ. ప్రె.)

లాహోరు నాయకుల సంవాదము

లాహోరు, మే 10:—

డా॥ అన్సారీగారి మరణము యిచ్చటి నాయకులకు అపరిమితమైన దుఃఖము కలుగజేసినది.

ఇదివరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో సభ్యుడుగా నుండిన మహమ్మద్ ఆలమ్‌గారు ఈ క్రిందివిధముగా చెప్పిరి:—

ఈ కాలపు మహమ్మదీయ రాజకీయ చేతలందరికంటెను డా॥ అన్సారీగారు గొప్పవారు. కపటములేకుండ పనిచేయువాడు గూడను. ఆయన మరణము దేశమునకు నష్టము నాకు నాయకుడుగా నుండినవాడు మక్షణించినాడు."

డా. సత్యపాలుగారు

పంజాబు రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాధ్యక్షుడగు డా॥ సత్యపాలుగారు ఈ క్రిందివిధముగా చెప్పిరి:—

డా॥అన్సారీగారు కాంగ్రెసుకు అపరిమితమగు బలముచేకూర్చిరి. వివిధమతములవారికిని సఖ్యము కుదుర్చుటయు దేశములోశాంతి పరస్పరసద్భావములు కలుగజేయుటయు ఆయన ముఖ్యోద్దేశ్యమై యుండెను.

సర్దారు కాన్దూలసింగు కావీరుగారు

సర్దార్ కాన్దూలసింగుగారు ఈక్రిందివిధముగ చెప్పిరి:—

హిందూమహమ్మదీయ సఖ్యతకై డా॥అన్సారీగారు రెండుతెగల ప్రయత్నించెను. వివిధసంఘములకు సఖ్యము కుదుర్చుటలో డా॥ అన్సారీగారికంటె యెక్కువ పాటుబడినవారు మరియొకరు గలరా అని నాకు సందేహము కలుగుచున్నది

సుభాషచంద్రబోసు డే సందర్భమున జరిగిన సభలో అన్సారీగారి కుమారునకు సానుభూతి తెలుపబడెను.

(అ. ప్రె.)

అన్సారీగారి దినము మే 17

అలహాబాదు, మే 10:—

కాంగ్రెసధ్యక్షుని ఆదేశము

అన్సారీగారి మరణవార్త విన్నతోడనే ఉదయము సమావేశమైన సంయుక్తరాష్ట్ర కాంగ్రెసు కమిటీ కొంతసేపటివరకు సమావేశమును చాలించెను. అంతకుముందు వారి దేశసేవను మెచ్చుకొనుచు వారి కుటుంబమునకు సానుభూతి తెలుపుచు తీర్మానమొకటి చెసెను.

కాంగ్రెసధ్యక్షులగు పండిత జవహర్లాలు నెహ్రూగారిట్లు చెప్పిరి. "జాతికంతకు ఆదర్శప్రాయుడగు వంటి వారును, జాతీ మౌఢ్యమునకు స్తంభమువంటి వారును అగు మరియొక దేశపుత్రుడు మరణించుటవలన దేశనాయకుల మరణముచే కుందియున్న దేశమునకు మరింత దుఃఖముకల్గినది. స్వాతంత్ర్య పోరాటమునందు వారొనరించిన త్యాగమును దేశమెన్నడు మరువదు, మనకెప్పుడు పథప్రదర్శకులై యుండినట్టివారు నేటినుండి మనకు లేనివారగుచున్నారు.

31 ఏండ్లక్రిందట మొదట ఆతనితో సంభాషించితిని, తరువాత అయనకు నాకు కుదిరిన స్నేహము చేప్పి ప్రయోజనములేదు. మే 17 వ తేది వారి స్మారకదినమున దేశమందల్లి సభలు జరుపవలెను.

వారి అభిప్రాయములతో విభేదించి పనిచేసి వారి కీర్తికి కారణమైన వారి ధర్మపత్నికి సానుభూతి తెలుపుట మన విధి."

జవహర్లాల్‌గారికి స్వాగతము

బొంబాయిలో ఏర్పాట్లు

బొంబాయిలో అరు రోజులుండురు

బొంబాయి మే 9:—

పండిత జవహర్లాలుగారు, బొంబాయి నగరమునకు పైవారమువచ్చి 6 రోజులు అనగా 21 వ తేదివరకుండురు, బొంబాయి రాష్ట్ర కాంగ్రెసు కమిటీవారికి స్వాగతమిచ్చుటకు చాల వైభవయుతమగు ఏర్పాట్లుచేయుచున్నది.

కార్మిక స్వాగతము

అఖిలభారత కార్మికసంస్థలలో నొకటియగు అఖిలభారత కార్మిక యూనియను కాంగ్రెసు యొక్క సమావేశమునందు జవహర్లాలుగారు ప్రేక్షకులుగా నుండురు. ఇతరకార్యక్రమము చాల కలదు. అనేక సభలయందు ఉపన్యసింపవలసియున్నారు. నగరకాంగ్రెసువాదులతో సంభాషింతురు.

21 వ తేది పూనాకు పోదురు. 22 తేది జరుగు మహారాష్ట్ర కాంగ్రెసు కమిటీ మీటింగునకు పోదురు. ఆ మీటింగులో మహారాష్ట్రులలో నెచ్చట రాబోవు కాంగ్రెసుసమావేశమును జరుపవలెనను విషయము నిర్ణయించబడును. (అ. ప్రె.)

సత్యమూర్తిగారు

"నామిత్రుడును గొప్పదేశసేవకులును, అగు అన్సారీగారు మరణించుట నాకు విషాదము కలిగించినది. ఢిల్లీలో వారిని నేనుచూచినపుడు ఇంత త్వరలో వారు మరణింతురని నేనూహించలేదు. వారు జీవించియుండినచో బహుశః రాజకీయములలో పాల్గొనియుండునని నాయూహ, రాజకీయ సమస్యలపై వారు నిష్కర్షగా తను అభిప్రాయములను తెల్పుచుండెడివారు. అన్సారీగారు మద్రాసు కాంగ్రెసధ్యక్షులుగా బనిచేసియుండిరి. కాన మద్రాసు వాసులకు వారు పరిచితులే. వారిమామగారగు హకీంఅజ్మల్ ఖాన్‌గారివలెవారును హిందూ ముస్లిం సఖ్యతకు నిరంతరము పాటుబడిరి. అట్టి విశాలజాతీయభావముగల నెర్వాలీగారు మరణించిరి. ఇప్పుడు వీడును మరణించిరి. క్రొత్త రాజ్యాంగ విధానమునుపట్ల కాంగ్రెసు వైఖరి నిర్ణయించుటకు కాంగ్రెసు నాయకుల సమావేశము, వారింట్లో జరిగినపుడు నేనుగూడ నుంటిని.

అన్సారీగారి కుటుంబమునకు నా తరపున, తమిళనాడు కాంగ్రెసు కమిటీతరపున సానుభూతి తెలియచేయుచున్నాను.

బరంపురంలో సుభాష్ దినము

జోగయ్యపంతులుగారి అధ్యక్షత క్రింద జరుగుట

బరంపురం, మే 11:—

అఖిలభారత సుభాష్ చంద్రబోసు దినము నిన్న ఇచ్చట పాటింపబడెను. గంజాం జిల్లా కాంగ్రెసు సంఘము, నిన్న సాయంకాలమున 6 గంటలపుడు, ఆంధ్రభాషాభివర్ధనీ సమాజమందిరములో, ఒక బహిరంగసభను జరిపెను. సుభాష్‌చంద్రుని అరెస్టుమగూర్చియు, పౌరస్వాతంత్ర్యమును అణగద్రొక్కబడుటకు గూర్చి లక్నో కాంగ్రెసు గావించిన రెండు తీర్మానములు ఆమోదింపబడెను. అగ్రాసనాధిపత్యమును వహించియుండిన వరహగిరి జోగయ్యపంతులుగారు తెలుగుభాషలో ఉపన్యసించుచు, సుభాష్ చంద్రబోసుగారు చేసిన ఘనత్యాగములనుగూర్చియు, అనుభవించిన మహాకష్టములను గూర్చియు వివరించుగ సభ కెరిగించిరి. గవర్నమెంటువారి నిర్బంధ విధానమును గూర్చిగూడ సభ్యులకు విపులపరచిరి.

పిదప జగన్నాథ మిశ్రోగారు ఒరియా భాషయందు ప్రసంగించిరి. సభలో హాజరైయుండిన ప్రముఖులందు పండిత ఉన్నవ రామలింగంగారును, అడ్వొకేటు పి. సి. చటర్జీగారును యుండిరి.

అబిసీనియాదినము

ఈనెల 9 వ తేదీన అబిసీనియాదినము బరంపురములో పాటింపబడెను. ఆనాడు సాయంకాలము, నేషనల్ హోటలులో, జిల్లా కాంగ్రెసు కమిటీ ప్రెసిడెంటు అగు దివాకరుగారి అధ్యక్షతక్రింద సభ జరిగినది. అబిసీనియాపట్ల సానుభూతి తెలుపు తీర్మానము ఆమోదించబడెను. (స్వ. వి. తంతి)

అన్సారీగారి మరణము

వ్రజలాల్ నెహ్రూగారి ఆవేదము

ట్రిచాంద్రం, మే 11:—

అన్సారీగారి మరణవార్త తెల్పగా కేరళసమావేశాధ్యక్షులాలగు వ్రజలాల్ నెహ్రూగారు తమ సంతాపము నిట్లు తెలియచ్చిరి:—

గొప్ప దేశసేవకుని దేశము కోల్పోయినది. వారిని పోలినవారింకొకరు లేరు. మా కుటుంబమునకు వారు చిరకాల మిత్రులు. నాగుణము నణచుకోలేకున్నాను. (అ. ప్రె.)

సయ్యద్ అబ్దుల్లా బ్రెల్వీగారు

బొంబాయి, మే 10—

అన్సారీనిగూర్చి సయ్యద్ అబ్దుల్లా బ్రెల్వీగారిట్లు చెప్పిరి:—

హిందూ మహమ్మదీయ సఖ్యతకు గాంధీగారికంటెగూడ అన్సారీగారు హెచ్చుగా కృషి సల్పెనని చెప్పవచ్చును. హిందూ మహమ్మదీయ సఖ్యతకును, దేశస్వాతంత్ర్యమునకును పోరాడుచు ఆయన నడచెను. ఆయనకు చాలమంది మిత్రులుండిరి, శత్రువులు లేరు. ఆయనవంటివానిని మనము చూడలేము. (అ. ప్రె. స్వ.)

సుభాష్‌బోసు నిర్బంధము

దేశమందంతట నిరసనము

సుభాష్‌బోసు దినము ఎల్లెడల జరుపబడుట

కలకత్తా కార్పొరేషన్ తీర్మానము

జబ్బల్పూరు, మే 11:—

కాంగ్రెసధ్యక్షుని ఆదేశ ప్రకారము మొన్న అడిస్‌అబాబా సుభాష్‌బోసు దినములు జబ్బల్పూరులో జరుపబడెను.

రంగూను, మే 11:—

రంగూనులో సుభాష్‌బోసు దినమునాడు, గుజరాత్ అసోసియేషను హాలులో సి. వి. గల్లియారాగారి అధ్యక్షతను, సతి శివానంద సభవారి యాజమాన్యమున భవాని నవేశన్‌గారి అధ్యక్షతను, రెండు బ్రహ్మాండమగు బహిరంగసభలు జరిగెను. సుభాష్‌బోసుగారి దేశసేవను కొనియాడుచు వారి నిర్బంధమును ఆక్షేపించుచు తీర్మానములు చేయబడెను.

(యు. ప్రె.)

రాజేంద్రప్రసాదుగారి అధ్యక్షతను సభ

పాట్నా, 21:—

ఇచ్చట సుభాష్‌బోసు దినమునాడు జరిగిన పెద్ద బహిరంగసభకు రాజేంద్రప్రసాద్‌గారధ్యక్షతి వహించిరి. ఆనాడే అన్సారీగారి మరణవార్త తెలియుటవలన ఆ సభలో వారి కుటుంబమునకు సానుభూతి తెలుపు తీర్మానముగూడ ననుసరింపబడెను. తరువాత సభ విషయమును గుంచి రాజేంద్రప్రసాద్‌గారు మాట్లాడుచు ప్రజల హక్కులలో కెల్లవిచారణ లేకుండ నిర్బంధింపరాదనుట ముఖ్యమైనదనియు ఇతర దేశములలో ప్రభుత్వము లిట్టి ప్రజల హక్కులకు భంగము కలిగింపవనియు, విచారణ లేకుండ ఇండియాలో మూడు నాలుగువేలమంది నిర్బంధింపబడుట ప్రజల సామాన్య హక్కులను భంగపరచుటే యనియు, అన్నిరాజకీయ పక్షములు ఏకమై ఈభంగ పాటును తొలగింప వలెనని యుద్బోధించిరి.

బోసుగారి అరెస్టునకు తీవ్రమగు అసమ్మతి తెలుపుచు తీర్మానింప బడెను రాజేంద్ర ప్రసాదు గారి అధ్యక్షతిను ఈనగరములో ఆదినమున మరియొక బహిరంగ సభగూడ జరిగెను.

కార్మిక కాంగ్రెసు తీర్మానము

కాశీ మే 11:—

సంయుక్త రాష్ట్ర కార్మిక యూనియను కాంగ్రెసు సమావేశమై ప్రభుత్వ నిర్బంధ విధానమునకు విచారణ లేకుండ బోసుగారి నిర్బంధమునకు అసమ్మతి సూచించుచు విచారణ లేకుండ వారి వలె నిర్బంధింప బడినట్టియు ఇతర రాజకీయ ఖైదీల యొక్కయు దుర్భర స్థితిని ఖండించుచు తీర్మాన మొనరించెను.

క్రొత్తరాజ్యాంగ విధానమునకు భారతదేశ రాజకీయ మోక్షమాశించు ఎల్లరాజకీయ పక్షములు ఐకమత్యముతో కూడిన ప్రతిఘటనమ చూపవలెనని తీర్మానింపబడెను. త్రిప్రకాశ్ స్వామి సంపూర్ణానంద్ హరిహర నాథశాస్త్రిగార్లు పన్యసించిరి.

సుభాష్‌బోసుదినము, అబిసీ జరుపబడెను.

కలకత్తా కార్పొ

కలకత్తా, మె 11:—

కలకత్తా కార్పొరేషనులో వెనుక ప్రధాన కార్యనిర్వాహకాధికారి కారిగానున్న మేయరుగానుచేసిన సుభాష్‌బోసుగారి నిర్బంధమువలన దేశములో ఏర్పడిన పరిస్థితులను ఇతర సభాకార్యక్రమాలు చర్చించవలెనని జలాలుద్దీన్ హషేమీగారి అధ్యక్షతను మేయరను మతించుటవలన ఆవిషయము చర్చకువచ్చెను. బోసుగారి నిర్బంధమును ఖండించుచు సనత్కుమార రాయ్ చౌదరిగారు కొనితెచ్చిన తీర్మానమంగీకరింపబడెను. అనుకూలురు 33 స్టరు ప్రతికూలుగా 29 మంది ఆతీర్మానమును బలపరుచు హషేమీగారు, బోసుగారికి తనకు సహవాసము కలదనియు, వారికి అరాచకత్వముతో సంబంధమించుకైనను లేదనియు, బెంగాలుయువకులకు, వారిపై గౌరవ మెండనియు చెప్పిరి. బోసుగారి నిర్బంధమును పట్టిమాడ క్రొత్త రాజ్యాంగ విధానము నందును ఇప్పటివలె నిర్బంధములు తీవ్రముగా కొనసాగుచున్నే గోచరించు చున్నదని తెలిపిరి.

ముస్లిములు వైఖరి

ఈతీర్మానము హిందూ సభ్యులందరు అనుకూలముగా వోటుచేసిరి. వారిలో కోయులిషన్ పక్షములోని వారు కూడ కలరు.

3 ముస్లిం ముస్లిములు మాత్రము తీర్మానమునకనుకూలముగా వోటు చేసిరి. చాలమంది ముస్లిములును డెప్యూటీ మేయరగు అబ్దుల్ రహీం గారును, ప్రతికూలముగా వోటు చేసిరి. మేయరగు సర్. హరి శంకర్‌పాల్ గారెటును వోటు చేయలేదు.

సరసాపూరు పోలీసు పెరేడు

సరసాపూరు, మే 11:—

నేటి ఉదయము 6-30 గంటలకు పెరేడు మైదానమున పోలీసు వారు చేరి. డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు వైస్రాయి సందేశము చదివిరి. పలు మేజిస్ట్రేటులు వైస్రాయి సందేశమునకు తెలుపు తదనుగుణము పలికిరి. అధికార అనధికార ప్రముఖులు పాల్గొనిరి.

(స్వ. వి. తంతి)

ఆంధ్రదేశవార్తలు

విలేఖకులకు విజ్ఞప్తి

ఆంధ్రపత్రికయం దేవైన వార్తావిశేషములు ప్రచురింపవలె నని వ్రాయ స్వకీయవిలేఖకులుగాని, ప్రత్యేక విలేఖకులుగాని, యితరులుగాని ఆ యుత్తరములపైవిలాసము 'సంపాదకుడు, ఆంధ్రపత్రిక' యని వ్రాయవలెను. కార్యాలయమునం దెవరిపేరునగాని పంపవలదు. ప్రకటనాదివిశేషములను వ్రాయునపుడు 'మానేజరు, ఆంధ్రపత్రిక' అని వ్రాయవలెను. విలేఖకులీ యంశములను గమనింప విజ్ఞప్తి.

విలేఖకులు వార్తలను పంపునపుడు అవి జరిగిననాడుగాని, మరునాడుగాని పంపవలసియుండు నియు తెలిసికొనగోరెదము. అటులు పంపకున్న యెడలను ఆలస్యమైనయెడలను ప్రచురణార్హములు గాజాలవు. (సంపాదకుడు)

మదనపల్లి

—(:o:)—

జార్జికార నేమన్ క్లబ్ టెన్నిసు పందెములు

(స్వకీయవిలేఖరి)

మదనపల్లి, మే 9:—

పై టెన్నిసు పందెములో పోటీచేయుటకు కడప, అనంతపురము, కర్నూలు, మదరాసు, చిత్తూరు జిల్లాలు మొదలగు జిల్లాలనుండి అనేకమంది వచ్చియున్నారు. సదరు పందెములు ప్రతిదినము సాయంత్రము తెల్లవారి జరుగుచున్నవి. వేసవికాలమునకు 'వీదల వుదకమండలమని' పేరుగాంచిన ఈ మదనపల్లెకు వచ్చిన అనేకులు పందెములు చూచుటకు వచ్చుచున్నారు.

నిన్నటి పందెములో అనంతపురమునుండి వచ్చిన ఛ్యాంపియన్ రామారావుగారు బహుకష్టముపైన బి. వి. రామచంద్రారెడ్డి అను విద్యార్థిని వోడించిరి.

కాంగ్రెసు సముఖుల రాక

ఇచ్చటికిగోపాలరెడ్డిగారున్ను, అనంతశయనం అయ్యంగారు యం. యల్. ఎ. గారున్ను విచ్చేసి రాబోవు చిత్తూ జిల్లాబోర్డు అధ్యక్ష పదవి విషయమును గురించి ఇచ్చట కొందరి ప్రముఖులతో చర్చించిరి. తెలియవలసిన జస్టిసు పక్షము వారు తరువాత కాంగ్రెసు పక్షమువారున్ను ఏకగ్రీవముగ కుమారు రామకృష్ణారెడ్డి బి. ఎ. బి. యల్. గారున్ను కొనులాగు తీర్మానములు జరిగినట్లు తెలియవచ్చినది.

గాంధీగారి రాకను గూర్చి కాంగ్రెసు ప్రముఖులు కాంగ్రెసుకు తెలియవలసిన విషయము ప్రకారము జరిపిరి. పోటీ బంగారుపేటల లైసెన్సుతకరార్లు జిల్లాబోర్డు అధ్యక్షులకున్ను, జిల్లాపోలీసు సూపరింటెండెంటు గారికిన్ని మోటారు బస్సుల లైసెన్సు, జి. పర్మిట్టుల విషయములోకలిగిన భేదాభిప్రాయములవల్ల మేలాఖరునుండి అన్ని మోటారుబస్సులు నిలిపివేయబడునని పదంతి కలిగినది.

బెజవాడ

—(:)—

అబిసీనియాయెడల సానుభూతిసభ

బెజవాడ, మే 9:—

అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుని ఆదేశానుసారముగ అబిసీనియాపట్ల సానుభూతి తెలుపుటకై నగరకాంగ్రెస్ సంఘయాజమాన్యమున నేటి సాయంత్రం 6-30 గంటలకు రామమోహన గ్రంథాలయభవనమున బహిరంగసభ జరిగెను. శ్రీ గాడిచెర్ల హరిసర్వోత్తమరావుగారధ్యక్షత వహించిరి. అధ్యక్షులవారు ఇటలీవారి అమానుష చర్యలను తీవ్రముగ విమర్శించుచూ, పాశ్చాత్యుల సామ్రాజ్య కాంక్షను, అందులకై వారవలంబించుచున్న విధానములను విమర్శించుచూ బహుప్రలముగనుపన్యసించిరి. పిదప ఈ దిగువ తీర్మానము శ్రీ మల్లెన శ్రీరామమూర్తిగారిచే ఉపన్యసింపబడి శ్రీ శివలెంక మల్లికార్జునరావుగారిచే బలపరుపబడి ఆమోదింపబడెను.

అమానుషముగా, అకారణముగా అబిసీనియా రాజ్యమును ధ్వంసమొనర్చిన యిటలీదేశపు నియంతయగు ముసోలినీయొక్క దౌర్జన్యమును, క్రూరత్వమును, సామ్రాజ్యకాంక్షను, యీ సభవారు తీవ్రముగ నిరసించుచూ, అబిసీనియాదేశ ప్రజల ధైర్యసాహస త్యాగములను కొనియాడుచూ, అబిసీనియా చక్రవర్తిని యథాస్థానమునకు తీసుకొని రాగలంతటకు జాతీయాంతర్జాతీయ సమితివారిని, అతని శరణు కోరిన బ్రిటిష్‌వారిని యీ సభవారు కోరుచున్నారు.

తుదకు అధ్యక్షులవారికి నల్లెల శ్రీరామమూర్తిగారు వందనము లర్పించుటతో సభ ముగించబడెను. (ఆ. వి:)

సర్ కూర్మా వెంకటరెడ్డినాయుడుగారికి అభినందనములు

బెజవాడ, మే 10:—

గౌరవనీయులగు రాయబహాదరు సర్. కూర్మా వెంకటరెడ్డినాయుడుగారు మద్రాసు రాష్ట్రమునకు ఆక్టింగు గవర్నరుగ నియమించబడినందులకుగాను వారి నభినందించుచు బెజవాడ పురపాలక సంఘమువారు నిన్నసాయంత్రం జరిగిన అత్యవసరసభయందు ఏకగ్రీవముగ తీర్మానము గావించిరి. తీర్మానము డాక్టరు డి. గోవిందరాజులునాయుడుగారిచే ఉపపాదింపబడి, దంటు శ్రీనివాస శర్మగారిచే బలపరచబడినది.

కీర్తిశేషులైన దిగవల్లి తిమ్మరాజు పంతులుగారు

ఉయ్యూరు యెస్టేటులో చాలసంవత్సరములు దివానుగనుండిన దిగవల్లి తిమ్మరాజుపంతులుగారు యీనెల 2 వ తేదీని ఉదకమండలమందు హెల్తుఆఫీసరుగ నున్న తమ రెండవ కుమారులగు రావుసాహెబు డాక్టరు దిగవల్లి సుబ్బారావుగారి గృహమున పరమపదించిరని తెలియవచ్చినది. కాకినాడ పట్టణమున పేరుగాంచినవంశమునకు చెందినవారై యున్నారు. 1870 సం॥ రమున జనన మందిరి. 1890 లో బి. ఏ. పట్టమునందిరి. రివిన్యూశాఖలోచేరి తహశీల్దారుపని చేసిరి. పిమ్మట దివాన్‌గిరికి వచ్చిరి. వీరికి వేదాంత విచారణయం దభిరుచి మెండు. వీరికి ముగ్గురు సమాళ్లు, ముగ్గురు కుమార్తెలు గలరు. కీర్తిశేషుని మంచితనమును ఎల్ల రంగీకరించిరి. వీరు జీవితమును చాల పవిత్రముగ గడపిరి. పరమేశ్వరుడు వీరియాత్మకు శాంతి నొసంగుగాత. (స్వ. వి.)

తెనాలి

(స్వకీయ విలేఖరి)

గాంధీమహాత్మునిరాక

తెనాలి, మే 9:—

నేడు ఉదయమున బెజవాడనుండి వచ్చు [illegible] ట్రంకు ఎక్స్‌ప్రెస్సులో శ్రీయుతులు మహాత్మాగాంధిగారును, శ్రీమతి కస్తూరిబాయి గాంధిగారు మొదలగువారును వచ్చిరి రైలు స్లాటుపారంభాదా తెనాలి పురజనులు తండోప తండములుగా నిండిపోయిరి. జిల్లా కాంగ్రెసు కమిటి కార్యదర్శి మంతెన వెంకటరాజుగారును తెనాలి కాంగ్రెసు కమిటి అధ్యక్షులు మహమ్మదు యిస్మాయిల్ సాహెబుగారును మహాత్ముడున్న పెట్టెలోనికి చెల్లి నూలు దండలు ఫలములు సమర్పించి స్వాగత మొసగిరి తెనాలి మారీసుపేట బ్రోకరు సంఘంవారు పొన్నూరు హనుమంతరావు వగైరాలు ఫలములు నొసంగిరి. జయ జయ ధ్వానములు చెలరేగుచుండ యం. జి. రంగారావు మహాత్ముని రైలుపెట్టె ద్వారముకడకు తీసుకొనివచ్చిరి. మహాత్ముడు చిరునగవున ప్రజా సమూహములకు నమస్కరించుచూ హరిజనోద్ధరణకై కానుక లాసంగవలసిన దిగా కోరుచే ప్రజలత్యుత్సాహముతో కానుకలు కుప్ప లెప్పలుగా కురిపించిరి. రైలు కదలువరకు మహాత్ముడు తన హస్తమును చాచి దీనోద్ధరణకై కానుకలు యాచించుటజూడ భక్తరక్షణకై అభయ హస్తమును చాచు శ్రీ మహావిష్ణువు వలె జూపరులకు కనుపట్టెను యింతలో గాంధీ మహాత్మాకు జేయను ధ్వనులతో రైలు కదలెను.

బాలుడు బండిక్రిందపడి మరణించుట

తెనాలి ముత్తంశెట్టి పాలెంలో యిటుక ఆవములకు మట్టితోలుచున్న బండిమీద 8 సంవత్సరముల పిల్లవాడు కూర్చొనియుండెను. సదరు బండి వర్షకాలముగానున్న రోడ్డు దిగుచుండగా పిల్లవాడు క్రిందపడెను. బండితోలువాడు యిది చూడకయే తోలెను వెంటనే బండిపిల్లవాని పొట్టమీదిగా నిండుబండి పోయెను. వెంటనే పిల్లవాడు నెత్తురు గ్రక్కుకొని ఆస్పత్రిలో చచ్చిపోయెను.

హిందీప్రచారము

ఆంధ్రరాష్ట్ర హిందీప్రచారసభ

ఆంధ్రరాష్ట్ర హిందీప్రచారసభకు సభ్యులుగా జేరెదమని నేటివఱకు వాగ్దానములు చేసిన వారును, త్వరగా డబ్బుపంపి సభ్యులుగాచేర బ్రార్థన. జూన్ నెల ఆఖరులో గానీ సమునూర్గురు సభ్యులు చేరవలసియున్నారు. వీలుచో జూన్ నెల ఆఖరు వారమునందే సామాన్య సభాసమావేశము జరుపవలయునని యున్నది. కనుక ఆంధ్రరాష్ట్రమునందలి అన్ని జిల్లాలనుండియు ఇంకను అనేకమంది హిందూప్రచారాభిమానులు సభ్యులుగాచేరి ఆంధ్ర రాష్ట్రముయొక్క వ్యక్తిత్వమును నిలబెట్టి సభాకార్యములను జయప్రదముగా కొనసాగింపజేసి హిందీప్రచారము ఆంధ్రరాష్ట్రమున ఇంకను అధికముగా జరుగుటకు తోడ్పడ ప్రార్థన. హిందీ ప్రచారకు లందలును, తాత్కాలిక కార్యనిర్వాహకసభ్యులును ఇందులకై గట్టి కృషిచేసి తమ తమ కేంద్రములనుండి సభ్యులను జేర్పింప బ్రార్థన. సభ్యత్వపు దరఖాస్తు ఫారములు మా కార్యాలయమునకు వ్రాసిన బడుయగలరు.

నేటివరకు 16 సుమ ఐదు రూప్యముల నొసంగి సభ్యులుగా చేరిరి.

పీనపాటి వేంకటసుబ్బారావు,
కార్యదర్శి.

బరంపురంలేఖ

(స్వకీయ విలేఖరి)

ఖైదీ ఉరిపోసికొని చచ్చుట

బరంపురం, మే 9:—

అక్రమసారాయి నేరమునకు జెయిలుశిక్ష విధింపబడి నరసన్నపేట సబుజెయిలులో నుంపబడిన ఖయిదీ ఒకడు మొన్నటిరాత్రి 8 గంటలు 1 గంటమధ్య ఉరిపోసికొని చచ్చిపోయినట్లు తెలియచున్నది.

బలవంతపు మానభంగము కేసు

ఒక ఒరియాకరణమయువతి భర్తతో తీవ్రముగ కలహ మాడి పుట్టినింటికి పారిపోవదలచి మొన్నరాత్రి వెన్నెలలో మందసాస్టేషనుకువచ్చి ప్లాటుఫారముపై నిలిచియుండెనట. మొన్నటి రాత్రి బరంపురంనుండి పళాసాపైపు వెళ్లుచుండిన గూడ్సుట్రయిను మందపాలో ఆగినప్పుడు అందలి డ్రైవరు, గార్డు, మొదలగువారు ఈమెను చూచిరట. పిలిచి పలుకరించి మాటలాడి ఆమె సంగతి తెలుసుకొని పుట్టినింటికి పోవలసినచోట దింపివేయుదుమని చెప్పి ఆమెను గూడ్సుబండిలో నెక్కించుకొనిపోయి కొంత దూరమతరువాత ఆమెను మోహపరచి, బళపర్చుకొన యత్నించిరి లోబడదనితోచగా ఇంజను ఫర్నేసులో త్రోసి కాల్చివేయుదుమనియు, రైలునుండి క్రిందికి పడద్రోసి చంపివేయుదు మ యు బెదరిచ్చి, తుదకు దారి మధ్యను రైలు బండి ఆపి, దరినున్న పొలములలోనికి ఆమెను తీసుకొనిపోయి, ఒకరితరువాత ఒకరుగ ఆమెను బలవంతపరచి మానభంగము చేసి విడిచిపెట్టి, మరల యథాప్రకారముగ గూడ్సు రైలెయినను పళాసవైపునకునడపించుకొని పోయిరట. ఇంతలో ఆమెభర్త భార్యను వెదకికొనుచు మందసాస్టేషనుకు వచ్చి రైల్వేవారికి తెలుపుకొనగా వారు పళాసకు టెలిఫోను చేసిరట. పళాసలో రైల్వే పోలీసులు అనుమానపడి గూడ్సుడ్రయివరును, గార్డు అగు అహమ్మద్ అను మహమ్మదీయుని పట్టుకొని చిక్కు ప్రశ్నలువేసి తొందరచేయగా వారు ఆ విషయంగతి కొంత చెప్పిరట. తరువాత, ఆమె దొడిచిపెట్టిన స్థలమునుండి ఆమెను తీసుకొని వచ్చిరట. అందరినీ చేర్చి నిన్నఉదయం ప్యాసెంజరులో రైల్వేపోలీసులు బరంపురము తీసుకొని వచ్చినట్లును, కస్టడీలో ఉంచినట్లును ఆమెవాగ్మూలము చేసినట్లును గవర్నమెంటు ఆసుపత్రిలో లేడీ డాక్టరుచే ఆమెను పరీక్ష చేయించినట్లును, రేపు కేసుపెట్టు ఏర్పాట్లు జరుగుచున్నట్లును తెలియుచున్నది.

కాకతాళీయముగ బరంపురం రైల్వేస్టేషను వద్దకు వచ్చియుండిన జిల్లాపోలీసు సూపరింటెండెంటు మిర్‌జియా ఉద్దీన్ సాహెబుగారికి కూడ ఈ సంగతి తెలియజేయబడెనట.

ఒరిస్సా కాపిటలుకొఱకు స్థలపరీక్షగూర్చి గవర్నరుగారి రాక

ఓడ్రరాష్ట్రమునకు ప్రధాన నగరము ఎచట నిర్ణయింపబడవలెను, లేక ఎచట నిర్మాణము చేయబడవలెను, అను విషయమునుగూర్చి ప్రభుత్వమువారు పైట్సు సెలెక్షను కమిటీయను సంఘమును నియమించియున్నారు. వారు రిపోర్టును తయారుచేయుదుగు. ఈమధ్య ఒరిస్సా ప్రభుత్వ ప్రధానోద్యోగులుకూడ వచ్చి స్థలములను చూచుకొని పోవుచున్నారు. బరంపురం, ఛత్రపురం, గోపాలపురములకు మధ్యగా, ముఖ్యముగ గోపాలపురము రేవుకు చేరువగా మఖీడిపాలెం, రోంగైలుండాలనుమ ఖాలీదేశము బాగుగ నున్నదని అభిప్రాయము ప్రబలుచున్నట్లున్నది. ఒరిస్సా గవర్నరుగారును, సతియు, కార్యదర్శియు, అంగరక్షకులు సహా ప్రయివేటువిజిటుగ మే16వ తేదిని ఛత్రపురమువచ్చి, అటునుండి యీస్థలమును చూచుకొని మరల ఛత్రపురంమీదుగా ఒరిస్సా వెళ్లిపోవుదురని నిశ్చయమైనట్లు తెలియుచున్నది. అయితే నిర్మింపబడబోవు ఈప్రధానసగరమునకు న్యూ ఒరిస్సా పత్రిక అప్పుడే ఉదయనగరమను నామకరణముచేసినది!

దొంగ పట్టువడుట

ఇదివరకు సుమారు 3 మాసములకుపైగా బరంపురంలో సహాయ జిల్లావైద్యశాఖాధికారి యగు డా॥ శ్రీ టి. యస్. హరినారాయణగారియింట (గెట్టిమి రామమూర్తి నాయుడుగారి భవనమున) నెండి బంగారు నగలును కొన్ని ఖరీదగు పట్టుబట్టలును మొత్తము సుమారు 5 వేల విలువగలవి దొంగలు దోచికొని పోయినసంగతి పత్రికకు రిపోర్టు అయియేయున్నది. దానినిగూర్చి పోలీసువారు యింతవరకు ప్రయత్నించినను అంతు దొరకకుండెను.

గత వారమున విజయనగరమున ఒకస్లీడరుగారియింట దొంగ ప్రవేశించగా స్లీడరుగారు చాల తెలివితేటలతో ఉపాయముపన్ని వానిని పోలీసులకు పట్టియిచ్చినట్లును, తరువాత దర్యాప్తులపైని ఆ దొంగ బన్చు రామస్వామి అను మారుపేరు గల చిన్నయ్యనాయుడు అను 38 సంవత్సరములవాడనియు, అతడు యిదివరకు 7 సార్లు నేరస్థుడుగ ఖయిదు చేయబడియుండి జెయిలులోనుండి తప్పించుకొని పారిపోయి పోలీసులచే వెదకబడుచుండినవాడనియు తేలినది. ఇతడిదివరకు బరంపురం భాపురములో అల్యూమినియము గిన్నెల దుకాణము పెట్టియుండినవాడు. ఇతని బిడ్డలును ఒక ఆడుమనిషియు పూరీ జగన్నాథములో యిల్లు అద్దెకు తీసుకొని యున్నారట. విజయనగరములో దొంగను అరెస్టు చేసి, పూరీ యింటిలో ఆమెను అరెస్టుచేసి, పూరీలో యిల్లు సోదా చేయగా కొన్ని విలువైన వస్తువులు దొరకినవట. శ్రీ హరినారాయణ దంపతులను పూరీకి పిలిపించి ఆ వస్తువులను చూడు మనగా అందు సుమారు 2000 విలువగలనగలు తమవేయని వారు గుర్తు పట్టి రుజువు చేసిరట. ధర్యాప్తు జరుగుచున్నది. ఇంకను కొంత సామాను దొరకవలసియే యున్నదట.

"కన్యాశుల్కము" తెలుగుటాకీ

బరంపురము ఆంధ్ర పట్టభద్రుల నాటక సంఘమువారు ఆచిరకాలములోనే "కన్యాశుల్కము" నాటకమును మొట్టమొదటి సాంఘికకథగా తెలుగుటాకీ ఫిల్ము తీయించు ఏర్పాటులు ఆరంభమయినవి. గ్రంథకర్త యగు శ్రీ॥ శ్రీ॥ సుప్రసిద్ధ గురజాడ వెంకట అప్పారావుగారి సమకాలీనులును ఆప్తమిత్రులు నగు వృద్ధ పండితులు మహోపాధ్యాయ రా॥ సా॥ గిడుగు వెంకటరామమూర్తి పంతులుగారి సలహా సహాయములతోను దొరకుట దుర్లభమగు తొలిముద్రణ ప్రతిని, తరువాతి ద్వితీయ ముద్రణ ప్రతినికూడ చూచి సరిపెట్టుకొని అనుకరించుచును, గిడుగు వెంకట సీతాపతిగారు బి. ఎ., ఎల్. టి. వెలువలి వీరరాఘవస్వామిగారు బి. ఎ. ఎల్. టి. దేవరకొండ రామమూర్తిగారు బి. ఏ, విశ్వభారతి పట్టభద్రులగు పోతాప్రగడ లక్ష్మీనరసింహారావుగారు మొదలగు కళాశీలు రనేకులు ముఖ్యపాత్రలు వైకొనుచును, ఈ మాటలాడు ఫిల్ము తయారుచేయింతు రని తెలియుచున్నది.

దీనితోపాటు తెలుగులో యింతవరకును లేని పార్టు రీల్ కామెడీలు, హాస్యవ్యంగ్యప్రదర్శన చిత్రముల అనుబంధము ఫిల్ము కొరకు తీయించు యేర్పాటును తలపెట్టియున్నారని తెలియుచున్నది.

బెంగుళూరు

(స్వకీయవిలేఖరి)

ఆరోగ్యవారోత్సవములు

బెంగుళూరు, మే 10:—

మైసూరుసంస్థానపు దివాన్‌గారైన సర్ మిర్జా. యం. ఇస్మైలుగారు నిన్న ఉదయం ఇంటర్మీడియట్ కాలేజీయందు నెలకొల్పబడిన ఆరోగ్యప్రదర్శనమును బహిరంగపరచిరి. ఆరోగ్యవారపందర్శనమున జరిగిన శిశుప్రదర్శనములో విజయులైన శిశువులకు బహుమతులను కూడ నొసగిరి.

బెంగుళూరు నగరపాలక సంఘాధ్యక్షులైన రావ్ బహద్దరు బి. కె. గడుడాచారిగారు ప్రస్థుతమున పురపాలకసంఘమువారితరపున దివాన్‌గారినాహ్వానించుచు యీ యేటి ఆరోగ్యవారపు ఏర్పాట్లు నిరిటికంటె చాల జయప్రదముగా నుండుట కేర్పాటు చేయబడెనని తెల్పిరి.

దివాన్‌గారు తమ ఉపన్యాసము నొసంగుచు బెంగుళూరు పురపాలకసంఘమువారు ప్రజా ఆరోగ్యమునకు సంబంధించిన విషయములలో చాలశ్రద్ధ వహించుటయే గాక, అనుమానములైన వైద్యశాలలను, నిర్మింపించి ప్రజల కమోఘమైన సహాయము చేయుచుండుట చాల శ్లాఘనీయమని తెల్పిరి. తుదకు బహుమతుల నొసంగి, ప్రదర్శనమును బహిరంగపరచిరి.

రాజమంత్రప్రవీణ యస్. పి. రాజగోపాలాచార్యులు, శ్రీయుత వ్యాపతిమాధవరావుగారు, ఎ. వి. రామనాథన్‌గారు, దివాన్ బహద్దర్ యస్. యస్. అయ్యంగారు, రావుసాహెబు సి. హనుమదనరావుగారు, డాక్టరు కృష్ణస్వామి అయ్యరుగారు మున్నగు పురప్రముఖులు పల్వురీ సమావేశమునకు విచ్చేసియుండిరి.

"అడిసుఅబాబా దినము"

నిన్నటిదినము, మే 9 వ తేది "అడిస్ అబాబా దినము" గా పరిగణింపవలయునను, భారతకాంగ్రెసు అధ్యక్షులైన పండిత జవహర్‌లాలుగారి కోరికననుసరించి, సాయంకాల మారు గంటలకు బెంగుళూరు కంటోన్మెంటు కాంగ్రెసు కమిటీవారి యాజమాన్యమున భూపాళం సుబ్బయ్యశెట్టి సత్రమునం దొక బహిరంగసభ జరిగినది. యస్. సుందరంగారధ్యక్షత వహించిరి.

శ్రీయుతులు, కె. టి. భాష్యం, పి. రామశర్మగార్లు మున్నగువారుపన్యసించి యుండిరి.

క్రొత్త ఫిలింకంపెనీ

ప్రఖ్యాత ఫిలుం డైరెక్టరైన భవ్నానీగారి యధ్వర్యమున బెంగుళూరునం దొక ఫిల్ముకంపెనీ ప్రారంభింపబడు నని తెలియుచున్నది. భవ్నానిగారికీర్తిచంద్రికలు "వసంతసేన" ద్వార ఖండఖండాంతరముల వ్యాపించినది. మైసూరు ప్రభుత్వము వారి కీపర్థ కెల్లవిధముల తోడ్పడెదరని తెలియుచున్నది.

ఈ కంపెనీవారు సాధారణముగా పౌరాణిక గాథలను గాక సాంఘిక చిత్రములనే తయారు చేసెదరని కూడ తెలియుచున్నది.

మైసూరు దివాన్‌గారైన సర్ మిర్జా ఇస్మైలుగారు శుక్రవారం సాయంత్రం వాణీవిలాస్ హాస్పిటల్ కాంపౌండునందు కొత్తగనుగా నిర్మింపబడిన వెంకటముసెయ్యశెట్టి, లక్ష్మీదేవమ్మ శిశువైద్యశాలను బహిరంగపరచిరి.

ఈ వైద్యశాలానిర్మాణమునకై శ్రీ॥ శ్రీ॥ చింతలపల్లి వెంకట ముసెయ్యశెట్టిగారి భార్యయైన లక్ష్మీదేవమ్మగారు 50,000 రూపాయలును, వారి కుమార్తెయైన రుక్మమ్మగారు 13,000 రూపాయలును విరాళము లొసంగియుండిరి.

మీ సహజమయిన సౌందర్యమును

ఫోర్ హాన్స్ టూత్ పేస్టుచేత పెంపొందించుకొనుడు.

సౌందర్యలక్షణము లన్నిటిలోకెల్ల ముఖ్యమైనది ముద్దులమూటగట్టు చిరునవ్వు— అయితే నోటిలోనిపండ్లు, చిగుళ్లను ఆరోగ్యముగా లేనియెడల అట్టిచిరునవ్వు రాణించదు.

అప్పరసలను మించిన చక్కదనముగల నారీమణు లందరును తమ నోటిలోని చిగుళ్లను కాపాడుకొనుటకై ఫోర్‌హాన్స్ టూత్ పేస్టుతోనే పండ్లను తోముకొనుచుందురు. పయోరియా అను దంతవ్యాధి నోటిలో ప్రవేశించినతోడనే యిక చక్కదనము మక్కచెక్కలైపోవు ననువిషయము వారికి తెలియును. చిగుళ్లు మెత్తబడును. నెత్తురుకారుట మొదలుపెట్టును. పండ్లు కదలును. క్రమేణ యూడిపోవుచుండును. పయోరియా అనుఘోరవ్యాధిని రాకుండ కాపాడునది ఫోర్‌హాన్స్ టూత్ పేస్టు తప్ప మరియొకటిలే దని తెలిసికొనియే వివేకవంతు లందరు దానినే తప్పక వాడుచుందురు. ఫోర్‌హాన్స్ దంతములను చిగుళ్లను బాగుపరచును.

Write for free sample: — Muller, Maclean & Co., Inc.
38, J Churchgate St. Bombay, India.

Name _____
Address _____

Forhan's
Cleans Teeth · Saves Gums

6F3



క్రాంప్టన్ కాంతివంతమై దీర్ఘకాలమువరకుండు దీపము

మీ దుకాణదారుని యడుగుడు, లేక ఈ క్రింది చిరునామాకు వ్రాయుడు

ది క్రాంప్టన్ ఇంజనీరింగు కంపెనీ (మద్రాసు) లిమిటెడ్,
ఫస్టులైన్ బీచ్, మద్రాసు, ఫోన్ నెం.2933
బ్రాంచీలు:—కొచ్చిన్, కోయంబత్తూరు, విశాఖపట్నం. (రి)

హరిజనులు దేవాలయ ప్రవేశము

ప్రభుత్వచర్య అవసరము

కేరళమునకు వ్రజలాల్ నెహ్రూగారి విజ్ఞప్తి

ట్రివాండ్రం, మే 9:—

"కేరళదేశము తన హరిజనులపట్ల చూపిన అలక్ష్యభావమును ప్రశ్చాత్తప్త హృదయముతో సవరించుకొనవలెను. వారిని దేవాలయములలోనికి నిరాటంకముగా రానిచ్చుట ఇందుకు మార్గము. ఇట్లు చేసినచో ఇతరహిందువులతో వారికి గల సమానత్వమును అంగీకరించినట్లగును" అని కేరళ ఆలయ ప్రవేశసమావేశమున కధ్యక్షత వహించుటకై నిన్న వచ్చియుండిన వ్రజలాల్ నెహ్రూగారు, కేరళమునకు తమ సందేశముగా తెలిపిరి.

సమావేశము నేడు రేపు జరుగగలదు. నగరమునందు వ్రజలాల్ నెహ్రూగారికి అఖండస్వాగత మొసగబడెను.

అధ్యక్షోపన్యాసము

కేరళ హరిజనసేవక సంఘాధ్యక్షులగు పరమేశ్వరఱావిల్లెగారు, సమావేశమున కధ్యక్షులగు వ్రజలాల్ నెహ్రూగారిని గౌరవపూర్వకముగా సూచించుటయు, రావుసాహెబ్ ఉల్లూరు పరమేశ్వరఱ అయ్యగారు బలపరచుటయు జరిగిన పిదప, వ్రజలాల్ నెహ్రూగారు ఈ క్రిందివిషయములను తెలుపుచు తమ అధ్యక్షోపన్యాస మొసగిరి:—

"హిందూమతము, హిందూదైవతములు మనకును హరిజనులకును ఎట్లు సమానములో దేవాలయ ప్రవేశార్హతయు మనకువారికి అట్లే సమాన హక్కుగా నేను భావించుచున్నాను. వారు మనము ఏకసంఘములోనివారము. మన కున్న హక్కులు వారికిని ఉండవలెను.

ప్రజాభిప్రాయ మా సుముఖము

ఎవ్వరో కొందరు పూర్వకాలపునాటివారు తప్ప ఇతరులెవ్వరు హరిజనులు దేవాలయములోనికి రారాదని అభ్యంతరపరుచువారు లేరు. ఉన్నతధర్మముల బోధించిన హిందూమతములో అస్పృశ్యతా దురాచారమున కాధారము గలదని నేను తలపజాలను. ధర్మమునూట ఆటుంచినను, హరిజనులందరు ఇతరమతములలో కలిసిన తమ మత సంఖ్య క్షీణించునను స్వసంఘ స్వమత రక్షణ భావముతోనైన హరిజనులను చేరదీయుట మంచిది.

దేవాలయములలోనికి వారిని రానిచ్చినంత మాత్రమున ఏమగునని కొందరు ప్రశ్నింపవచ్చును.

దేవాలయప్రవేశము : దాని ప్రాముఖ్యము

మనతోపాటు దేవాలయములలోనికి వారు రావచ్చుననుట అంగీకృతమైనపుడు క్రమక్రమముగా వారు మనకన్న తక్కువవారు, ఎప్పుడు ఆదశలోనే ఉండవలసినవారు అను భావముహుడమార్పుచెందును. ఇందువలన సాంఘికసమత్వము వారికి లభించును. సాంఘిక సమత్వము కలిగిన పిదప మనమును వారును కలిసి ఆర్థికాభివృద్ధికై పోరాడవచ్చును.

హరిజనులు అన్యమతముల జొరరాదు

హరిజనులును ఈసమయమున తొందరపడి ఇతరమతములను స్వీకరించుట తగదు. ఇతరులతోపాటు తవదియు అను హిందూమతమును విడిచిపోవుటకు, అగ్రవర్ణముల నిర్లక్ష్యభావము తగినకారణము కారాదు. మత మనునది ఇచ్చచొప్పున మార్చుకొనదగినది కాదు. తనకు బుద్ధిపూర్వకముగా ఇతర మతములో ఏమైన ఆధిక్యము కనబడినగాని మతము మార్చుకొనరాదు. సాంఘికాదికారణముల కట్టిపని చేయుట తగదు, పోనీ సాంఘికహోదాయైన మతాంతరస్వీకరణమువలన బాగుపడుచున్నదా అన అదియును లేదు. ఇతర మతములలోను వారిని దూరస్థులుగానే యుంచుచున్నారు. వీరితోపాటు ఇతర మతములకును అస్పృశ్యతా దురాచారము వ్యాపించుట మాత్రము జరుగుచున్నది. హిందూమతములో నుండినచో వారిస్థితి బాగుపడుట కవకాశము గలదు. ఏలన, అగ్రవర్ణులు హరిజనులపట్ల నొనరించిన అపరాధములకు పశ్చాత్తాపు లగుటయు వారిదృక్పథము అతిత్వరగా మార్చుటయు జరుగుచున్నది. ఇట్టి సమయమున ఓరిమి కోల్పోవుట హరిజనులకు లాభకరముకాదు. సంస్కర్తలకు హిందువులు పూర్వాచార పరాయణుల మనస్సులను మార్చుటకు చేయుచున్న యత్నములను యెజవాలు గ్రహింపకపోవుటయు ఇతరమతములవెంబడికి పరుగెత్తుటయు సమంజసముకాదు.

ప్రభుత్వచర్య ఆవశ్యకత

కేరళములో బావులను, బళ్లను హరిజనుల నుపయోగింపనిచ్చుట చాలయు క్రమగానున్నది. దేవాలయ ప్రవేశవిషయమున ప్రభుత్వము చర్యకైకొనుట అవసరము. కేరళప్రజలలో చాలమంది కీ విషయమున హరిజనులపట్లసానుభూతి కలదు. కావున తిరువాంకూరు ప్రభుత్వము ప్రతిదేవాలయము హరిజనులకు నీయవలెనని శాసించుటవలన ఎట్టి ఇబ్బందియు కలుగదు.

దేవాలయప్రవేశము ఏర్పరచిన నిబంధనలు చాలవు. 10 సంతృప్తి ఇంత పెరిగిన సమయమున ధ్వజస్తంభమునకు హరిజనులను రానీయవలెను. ఇత్యాది దేశములందు మనవలు పనికిరావు. కొన్ని ఆలయములలోనికి మాత్రము వారిని రానీయవలెననుటయు తగదు. తిరువాంకూరు ప్రభుత్వములను, కేరళదేవాలయములకు అధికారవర్గములును వెంటనే చర్యకైకొనవలెను.

తిరువాంకూరు మహారాజుగారి వద్దకు పోయి ఈవిషయమై నచ్చచెప్పుట కొక రాయబారవర్గమును సమావేశము నియమించెను,

కేరళ హిందువులు హరిజనుల దేవాలయ ప్రవేశమునకై తీవ్రముగా పాటుబడవలెనని సమావేశము తీర్మానించెను. (అ. ప్రె.)

19 వ శైవ మహాసభ

కృష్ణాజిల్లా గుడివాడతాలూకాయిలాకా యలకుర్రు అగ్రహారములో ఈ నెల 15, 16, 17 తేదీలందు శైవపండితసభయు, శైవమహాసభయు జరుగును. కావున, శైవమహాజనులెల్లరు విచ్చేసినభళను జయప్రదముగా నెరవేర్పవ ప్రార్థితులు.

9-5-36, శివలెంక మల్లికార్జునరావు.

గిరిగారిని వెడలిపొమ్మనుట

ఫ్రెంచి ప్రభుత్వచర్య

కార్మికులకై పాటుపడరాదు

కార్మికుల అధోగతినిగూర్చి గిరిగారు ఫ్రాన్సుకు వ్రాయుట

పాండిచ్చేరి మే 11:—

అసెంబ్లీ సభ్యులును సుప్రసిద్ధ కార్మికనాయకులును అగు గిరిగారిని; మరియొక కార్మికనాయకులను, గురుస్వామిగారిని 2 గంటలలోపుగా పాండిచ్చేరి వదలి ఫ్రెంచిదేశహద్దులను దాటిపోవలెనని ఫ్రెంచిగవర్నరు ఉత్తరువుచేసినట్లు ఫ్రెంచి పోలీసు కమిషనరను, మాంట్రాయిసరు గారును, అసిస్టెంటు పోలీసుకమిషనరగు అండర్ గారు, మధ్యాహ్నం 12-30 గంటలకు తెలియజేసిరి. వ్రాతిపూర్వకముగా ఉత్తరువొసగవలెనని గిరిగారడుగగా, అట్లు వీలులేదనియు, చెప్పుటకు మాత్రమే గవర్నరుచే నియమింపబడితి మనియు వారు చెప్పిరి. ఉత్తరు వుల్లంఘించుచో అరెస్టు చేయవలసివచ్చునని. రాత్రికైలంకు పోదుమని గిరిగారు తెల్పినను వారు వినక, గిరిగారిని గురుస్వామిగారిని పాండిచ్చేరి ఫ్రెంచిసరిహద్దులకు ఆవలివరకు సంపి విడొక్కల్పి తిరిగివచ్చిరి.

ఇచ్చటికార్మికపరిస్థితులు

ఇచ్చటి కార్మికులలో అసంతృప్తి ప్రబలియున్నది. సవర్ణమిల్లులో సమ్మె తీవ్రముగా జరుగుచున్నది. ఇచ్చటి కార్మికులపట్ల బ్రిటిషు సరిహద్దులోని ఎం. ఎస్. ఎం. రైల్వే పనివారి యూనియన సానుభూతి కలిగియున్నది.

అంతర్జాతీయ సమితి కార్మిక కార్యాలయమున కిచ్చటి కార్మిక పరిస్థితులు తెలియ జేయబడెను. కాని అందువలను హెచ్చుఫలితము కలుగ లేదు. అంతర్జాతీయ సమితి సిఫార్సు చేసిన కార్మిక సహాయకశాసనము లెవ్వియు ఇచ్చట అమలు జరుపబడ లేదు. ఫ్రాన్సుదేశములో కార్మికుల పరిస్థితులు బాగున్నవి గాని ఫ్రాన్సు పరిపాలనలో నున్న ఇండియాభాగములో అట్లులేవు. ఇచ్చట కార్మిక సమావేశము జరుపుటకు కొందరు నిశ్చయించి గిరిగారిని గురుస్వామిగారిని వరదరాజులు నాయుడు గారిని ఆహ్వానించిరి. నాయుడు గారు మాత్రము కారణాంతరములవలన పోలేదు. గిరిగారిని గురుస్వామి గారిని ఆవల పంపివైచుటకు ముందే సమావేశము జరుగకుండ నిషేధించి సబిన్స్పెక్టరు వెంకట సుబ్రహ్మణ్య అయ్యరు గారిని ఫ్రెంచి అధికారు లాస్థలమున కాపుంచిరి.

ఫ్రెంచి ప్రభుత్వ వైఖరిని ఖండించుటకై వేరొకచోట సమావేశకర్తలు బహిరంగ సభ జరిపిరి.

గిరిగారిప్రకటన

గిరిగారి సంఘటనమును గూర్చి యీక్రింది ప్రకటన చేయుచున్నారు:—

అంతర్జాతీయ సమితి కార్మిక సమావేశము సిఫార్సు చేసిన కార్మిక సహాయక శాసనములను బ్రిటిషిండియాలో అమలు జరుపుచుండగా అట్టి పరిస్థితులే గల్గియున్న ఫ్రెంచి ఇండియాలోపల అమలు జరుపరాదు-అని అంతర్జాతీయ కార్మిక కార్యాలయము ప్రశ్నింపగా, అమలు జరుపు విషయము విచారించుచున్నా మని ఫ్రెంచి ప్రభుత్వము తరపున పిక్వినార్డు గారు 1936 ఫిబ్రవరి 21 తేదిని బదులు చెప్పియుండిరి.

అంతర్జాతీయ కార్మిక సమావేశము కార్మిక యూనియనుల గూర్చియు, పనిచేయు గంటలు, ప్రతివార విశ్రాంతి దినము, ఆ పాయములకు పరిహారము ఇత్యాది విషయముల గూర్చియు కార్మికుల అభివృద్ధికొరకు కొన్ని శాసనములు ప్రతిదేశములోను అమలుపరచు టవసరమని సిఫార్సుచేసెను. వాటిని ఫ్రెంచిండియాలో అమలు జరుపకపోవుటవలన అసంతృప్తులై తమ అసంతృప్తి వెలిపుచ్చుటకు ఫ్రెంచిఇండియా కార్మికులు పాండిచ్చేరిలో 10 వ తేదిని సమావేశము జరుపనోరిన్నను గురుస్వామిగారిని ఆహ్వానించిరి. అచ్చటికి పోవుట కవసరమను అనుమతులనుపొంది మే మచ్చటకు పోతిమి.

10 వ తేది ఉదయము చేరితిమి. ఆనాడు మధ్యాహ్నము పోలీసు కమిషనరు మావద్దకువచ్చి ఇట్లు చెప్పెను:—

1 ఫ్రెంచిండియా గవర్నరు నేను గురుస్వామి ఫ్రెంచిండియాలో ఏ కార్మిక సభలో గాని ఉపన్యసింపరాదని నిషేధించెను.

2 ఈ ఉత్తరువు వ్రాతిపూర్వకముగా జరగలేదు. ఉత్తరువుకు కారణములు తెలుప వీలు లేదు.

(3) గవర్నరుతో సంభాషించుట కనుమతి యొసగబడదు.

(4) పైనైదులలో వెంటనే ఫ్రెంచిసరిహద్దులు దాటిపోవలెను. లేదా ఫ్రెంచిచట్టము ప్రకారం శిక్షింపబడుటకును, ఫ్రెంచి ఇండియాలో ఇకన్నడు కాలు పెట్టరాదను ఉత్తరువుకును అర్హులగుదురు.

మాకీసంఘటన మాశ్చర్యముకలిగించెను. పెట్టుబడిదారులు మిల్లుయజమానులు గొప్పవర్తకులు, వర్తకమండలులు ఏర్పరచి ఏకమగుటకు సభలు జరుపుకొనుట కభ్యంతరము లేక కార్మికసమావేశము:కు మాత్ర మేల అడ్డుకల్పింపవలసివచ్చెనో అంటెలి న్యాయము మాకు బోధపడలేదు.

ఫ్రాన్సుకువ్రాయుట

మేము ఫ్రెంచి ఇండియా గవర్నరుకసమ్మతి లేఖ వ్రాసి, ఉత్తరువుకు కారణములు తెలుపవలెనని అందు కోరితిమి.

ఫ్రాన్సుప్రభుత్వమునకు, ఫ్రాన్సులోని అంతర్జాతీయ కార్మిక యూనియను ఫెడరేషనుకు ఈ విషయము విన్నవింపదలచితిమి.

ఫ్రెంచి ఇండియాపైన ఇతరరోట్ల ఫ్రెంచి ప్రదేశములపైన అధికారముగల ఫ్రాన్సు కాలనీల మంత్రికి, ఫ్రెంచిఇండియాగవర్నరు గైకొన్న చర్యపరిణామేనా అని వ్రాసి కనుగొనదలచితిమి. అంతర్జాతీయ కార్మికసమావేశము సిఫార్సుచేసినకార్మిక శాసనముల నంగీకరించి అమలుజరుపుట అవసరమని అతనికి వ్రాసెదము.

కార్మికసమావేశము జరగనీయకుండ గైకొనిన చర్య ఫ్రాన్సుదేశమున ప్రాణసమానముగా భావించు స్వాతంత్ర్యమునకు సోదరత్వమునకు సమత్వమునకు ప్రత్యక్షవిరుద్ధము.

(అ. ప్రె)

ఇందువలన ఇతరవిధముల మంచి పేరుగల తిరువాంకూరు, ఈ విధమునను కీర్తిప్రతిష్ఠల సంపాదించుకొన్న దగును."

అధ్యక్షోపన్యాసమునకు ముందు సనాతన సంఘాధ్యక్షులగు కుంజక్పిల్లెగారు రుపన్యసించిరి.

(అ. ప్రె.)

సవతుల ప్రేమ

భార్యాభర్తల ఆత్మహత్యలు

బొంబాయి, మే 11:—

మంగేకరు అను పోలీసు సబు ఇనస్పెక్టరు భార్య ఇందిర యను నామె తుపాకితో కాల్చుకొని చచ్చెను. "సృష్టికర్తను చేరదలంచి మరణించుచున్నా"నని ఆమె లేఖ వ్రాసిపెట్టెను. కాని మంగేకరుగారు రెండవ భార్యను అంతకు ముందు రోజునవే వివాహమాడిన కారణమున ఆమె చనిపోయెనని తెలియవచ్చెను. నేడదయము మంగేకరుగారును, వారిక్రొత్తభార్యయు తుపాకిగుండ్లచే చచ్చి పడియుండిరి. శవపరీక్ష వద్ద మంగేకరుగారు వ్రాసిన లేఖ చదువగా యిట్లుగలదు: "నేను నా ప్రథమభార్య ఇందిర వద్దకు బోవుచున్నాను. ఎవ్వరును దీనికి బాధ్యులుకారు. మా యిరువురి శవములను ఒకే చితిపై కాల్చవలెనని కోరుచున్నాను. రెండవ భార్య తాను తన భర్తతో కలసి ఇందిరదగ్గరకు పోవుచున్నాననియు, ఆమెను తన సోదరిగా నెంచుచున్నానని వ్రాసెను. (అ. ప్రె.)

పత్రికా రచయితల సభ

రూజ్‌వెల్టుగారు ప్రకటన గావించుట

వాషింగ్టన్, మే 9:—

కొన్ని పరిశ్రమలు అభివృద్ధిచెందుటకు అవలంబింపదగిన విషయములను గూర్చియు, తగిన సలహాలొకరకున్ను, తాను పారిశ్రామికులతో సంప్రదించుచున్నా నని రూజ్‌వెల్టుగారు పత్రికారచయితల సభలో ప్రకటన గావించిరి. రైల్వేపరికరములు తయారు చేయబడుటను గూర్చియు, గృహనిర్మాణమునుగూర్చియు మొదలైన ఇతర విషయములను గూర్చియు తాను పారిశ్రామికుల సలహాలనడుగుచున్నాననిరూజ్‌వెల్టుగారు తెలియబరచిరి. (రూ. ప్ర. కం)

1933 ఏప్రిల్ లగాయతు రు 20475 లను 3331 మంది గెలుపొందిరి.

ఇంకను వేనకువేలు మీకు బహుమతులకై ప్రత్యేకింపబడియున్నవి.

1936 ఏప్రిల్‌లగాయతు 1936 మే 5-వ తేదీవరకు గెలుపొందినవారి 43 వ జాబితా.

వరుససంఖ్య.	గెలుపొందినవారి పేరు, ఎడ్రసు.	గెలుపొందిన విలువ.
	గతజాబితా దాఖలా—	20005-0-0
3251	వి. ఏ. శ్రీనివాసన్ అండ్ కో, సోడాఫ్యాక్టరీ, అర్కోణము	5-0-0
3252	ఖాదర్ షెరీఫ్‌సాహెబ్ తమలపాకుదుకాణము, 74, టి. పి. హైరోడ్, చేపాక్, మద్రాసు	5-0-0
3253	దొరస్వామినాయుడు తమలపాకులదుకాణము, 56, మణ్ణుగరాయనవీథి, బారక్సు, మద్రాసు	5-0-0
3254	కె. కుమారస్వామిపిల్లై, రైల్వేదుకాణము, షియాలి	5-0-0
3255	ఎం. సీతారామచంద్రభూర్తి, పసుకులూరిపోస్టు, రామచంద్రపురంతాలూకా, తూర్పుగోదావరిజిల్లా	10-0-0
3256	ఆర్. వెంకటాచలకోన్ తమలపాకులదుకాణము, భీమవిలాస్ ప్రక్కన, టౌనుహాల్ రోడ్డు, మధుర	5-0-0
3267	నాచియంబలమ్, టీదుకాణము, పసుమలైపోస్టు, మధుర	5-0-0
3258	పి. టి. గురుస్వామి కేర్ ఆఫ్ లార్డు కంపెనీ, తమలపాకుల దుకాణము, బజారువీథి, వాలాజాబాద్	5-0-0
3259	మాగ్‌బల్ హుస్సేనుసాహెబ్, 7, పి. వెంకటాచల అయ్యర్ సందు, జార్జిటవును, మద్రాసు	5-0-0
3260	పూచల రామన్న-దుకాణదారుడు, పోలీసులైను ప్రక్కన, శ్రీకాకుళం	5-0-0
3261	కె. వెంకటసుబ్బయ్య, బీడీవర్తకుడు, తాడిపత్రి	5-0-0
3262	మహమ్మదు కాసింసాహెబు, బండ్లు నిర్మించువాడు, 155, దివానుసాహెబుగార్డెను, రాయపేట, మద్రాసు	5-0-0
3263	వేణుగోపాలచెట్టి తమలపాకులబజారు, ఏకాంబరేశ్వర కోవెల, సాహుకార్పేట, మద్రాసు	5-0-0
3264	ఆకిరాజు బంగార్రాజు, గూడల, అమలాపురంతాలూకా తూర్పు గోదావరిజిల్లా	5-0-0
3265	యస్. వి. పెరుమాళ్ రెడ్డియార్, మళిగై, శ్రీఆండాల్ పురం-మీనాక్షిమిల్సుదగ్గర, పసుమలైపోస్టు, మధుర	5-0-0
3266	ఎస్. ఎ. ఎ. పెరియఅనంత్యినాదరు, నాదరుదుకాణము ప్రొప్రయిటర్, తూర్పుమాసివీథి, మధుర	5-0-0
3267	పి. కె. టి. కాల్కేగనాదరు, మళిగై, నాట్టుమురోడ్డు, తిరుమలపురం, మధుర	5-0-0
3268	నై. ఎస్. నారాయణస్వామిమొదలియారు, చిల్లర దుకాణము, కామాక్షి అమెన్ పేట, గుడియాత్తం	5-0-0
3269	ఎస్. ఎ. ఎస్. మహమ్మదు హనీఫ్‌సాహెబు, జనరల్ మర్చంటు, తూర్పు మాసివీథి, మధుర.	10-0-0
3270	ఎల్. సత్యనారాయణ కిరాణాదుకాణము విలేజిపోస్టు, కళింగపట్నము మీదుగా గారా గంజాంజిల్లా	5-0-0
3271	అంబారి చినసాహెబు తాటిపాక - రాజోలు తా॥ తూ॥ గోదావరిజిల్లా.	5-0-0
3272	ఎస్. కందస్వామి మొదలియారు - మళిగై - నట్టమేడు, పేల్పట్టంబాక్స్, నెల్లికుప్పం.	5-0-0
3273	ఎ. అయ్యన్ పెరుమాళ్ గౌండరు కోటురోడ్డు, కోయిల్మూరు పోస్టు, వలవనూరుమీదుగా	5-0-0
3274	కె. దొరస్వామినాయుడు అండ్ సన్స్, పొడుము అంగడి తిరుప్పపులియూరు.	5-0-0
3275	గన్నవరపు విశ్వనాథము అమలాపురం, తూర్పు గోదావరిజిల్లా.	5-0-0
3276	జవ్వాది వెంకటస్వామి జనరలు మర్చంటు, కురుమిల్లి అగ్రహారం, దువ్విపోస్టు, తాడేపల్లిగూడెం తా॥	5-0-0
3277	ఎ. వి. రామచంద్రఅయ్యరు తమలపాకులబజారు, దర్శంపేట గుడియాటం.	10-0-0
3278	పి. కన్నయ్యనాయుడు, జనరలుమర్చంటు, వరదాముత్తియప్పక్, వీథి, టి. టి. మద్రాసు.	5-0-0
3279	ఎస్. రాఘవరావు, జనరలుమర్చంటు, బాపట్ల.	5-0-0
3280	పి. కె. సుబ్బన్ చెట్టి కేరుఆఫ్ ఎస్. ఆర్కుగమ్ పిళ్లై, కరియకుడి పోస్టు, రామనాథజిల్లా	5-0-0
3281	సుబ్రమణ్యం, 28 శివచెట్టి గార్డెను (తోట) బెంగుళూరు దండు.	10-0-0
3282	కె. ఎస్. నాయుడు, కేరుఆఫ్ మెస్సర్సు, నాయుడు అండ్ సన్సు, 20 (*) పీలరురోడ్డు, కాక్సటౌను, బెంగుళూరు.	5-0-0
3283	పూసర్ల వెంకటరమణయ్య, పార్వతీపురం.	5-0-0
3284	డిటో డిటో	10-0-0
3285	పుష్పల సత్యనారాయణ, నూనెవర్తకుడును, వర్తక ఏజెంటు, తుని, తూ॥ గోదావరి	5-0-0
3286	ఎ. పి. అంజనప్ప, తమలపాకుల వర్తకుడు, బ్రూసుపేట, బళ్లారి.	5-0-0
3287	ఇంజరపు అప్పలస్వామి, దుకాణదారుడు, మోడర్న్ ఇన్సూటు ఆఫ్ కామర్సుదగ్గర, పాలకొల్లు, పశ్చిమ గోదావరి.	5-0-0
3289	ఎక్కల వెంకయ్య, ఐతరపూడి పెనుగొండపోస్టు, పశ్చిమగోదావరి.	5-0-0
3290	ఎల్. గోవిందయ్యచెట్టి, 292, ఓల్డుపూరీ హౌసు రోడ్డు, బెంగుళూరు దండు.	5-0-0
3291	దంగేటి నాగరత్నం, చల్లపల్లి, (అమలాపురం మీదుగా) తూ॥ గోదావరి.	5-0-0
3292	ఎస్ గోవిందన్, తమలపాకులబజారు, ఏకాంబరేశ్వర దేవాలయమువద్ద, సాహుకార్పేట, మద్రాసు.	5-0-0
3293	వి. దేవయ్య, మిమను కాంపౌండు నాయుడుపేట.	5-0-0
3294	పి. నారాయణస్వామి మొదలియారు, బంకు దుకాణము, మండివీథి, చెరువు, నెల్లూరు.	5-0-0
3295	వి. నాగసుందరమ్, ఫోట్ ఎన్‌లార్జిమెంటు వర్క్సు, తిరుపత్తూరు, రామనాథజిల్లా.	5-0-0
3296	తూము తాతయ్య, హోటలు యజమాని, పెరూరుపేట, అమలాపురం, తూ॥ గోదావరిజిల్లా	5-0-0
3297	టి. ఎస్. షేకుఅమీరుసాహెబు, బీడి సిగిరెట్లు వర్తకుడు, తియాగ (రుగం (తిరుకోయిలూరు మీదుగా) దక్షిణ ఆర్కాడు జిల్లా	5-0-0
3298	ఎమ్. వి. కె. అబ్దులు అజీజుసాహెబు, తూర్పువీథి, మదుకలతూరు పోస్టు రామనాథజిల్లా	5-0-0
3299	పూచర్ల వెంకటరమణయ్య పార్వతీపురం. విశాఖపట్నం జిల్లా	5-0-0
3300	అర్జి పాపారావు, జనరలు మర్చంటు, గంట స్తంభము దగ్గర, విజయనగరము	5-0-0
3301	మహమ్మదు హుస్సేనుసాహెబు, లాంచసుపీజంటు, కేర్ ఆఫ్ ఆర్. వెంకట్రామయ్య, సోడాదుకాణము, నర్సాపూర్, పడమటి గోదావరిజిల్లా	5-0-0
3302	భీష్మంతనేతు, రైల్వేదుకాణదారుడు. ద్రోణాచలం	5-0-0
3303	కె. అబ్దులరహీంసాహెబు, అహమ్మద్‌హౌసు, కంతారి, పల్లికొండపోస్టు	5-0-0
3304	అంగడి హనుమంతప్ప, తిల్లిపోస్టు, హర్షణహల్లి తా॥ బళ్లారిజిల్లా	10-0-0
3305	రహీమతుల్లా ఇస్మాయిలుసేట్, పి. డబ్లియు. డి. కంట్రాక్టరు, బిస్సంకటకు, విశాఖపట్నంజిల్లా	10-0-0
3306	అమీర్జానుసాహెబు, 15, న్యూమార్కెటురోడ్డు, బెంగుళూరు దండు	10-0-0
3307	వంకాయల సత్యనారాయణ, పాతబజారు, అరటిపండ్ల వర్తకుడు, నర్సాపూర్, పశ్చిమ గోదావరిజిల్లా	5-0-0
3308	పి. నుహమ్మదు అబ్దులుఖాదరు రౌతరు, మళిగై, నీలాలివాడకై, తిరుపత్తూర్ పోస్టు, రామనాథజిల్లా	5-0-0
3309	ఎమ్. మహమ్మద్ కాసింసాహెబు, బీడిదుకాణదారుడు, అలంగాయంరోడ్డు, తిరుపత్తూరు, ఉత్తరఆర్కాడుజిల్లా	5-0-0
3310	యు. మహమ్మదు కాశింసాహెబు, చిన్నబజారు, రైల్వే స్టేషను, విరింజిపురం	5-0-0
3311	గూడెల చిన్నసత్యనారాయణ, జనరలు మర్చంటు, గుణుపురం, విశాఖపట్టణంజిల్లా	5-0-0
3312	షేకుబిజబాబుసాహెబు, బీడివర్తకుడు జమదర్వాలయం, బాపట్ల శివాలు	5-0-0
3313	సరంగ పళయాచి, మారిపడయాచి కుమారుడు, పల్లికుప్పం కడబూరు ఎన్. టి.	5-0-0
3314	ఎస్. కె. చిదంబరంచెట్టి, తమలపాకులబజారు, కల్లంచవాడిపోస్టు, కడబూరుమీదుగా ఒ. టి.	5-0-0
3315	మందవలి గోపాలం బాకితివీథి గుణుపురం పోస్టు విశాఖపట్టణంజిల్లా	10-0-0
3316	సిద్దమ్‌శెట్టి, రామప్ప అండ్ సన్సు జనరలుమర్చంటు - హాస్టేటు.	5-0-0
3317	నటేశఅయ్యరు, డ్రైవరు, పొన్నుపుడుప్పాలియం, దూపిపోస్టు (కాంజివరం మీదుగా)	5-0-0
3318	బిళ్లా వెంకయ్య, వల్లూరు (ఆదంటమీదుగా) ప॥ గోదావరి.	5-0-0
3319	పోతనూరు నారాయణమూర్తి అండ్ బ్రదర్సు జనరలు మర్చంటు, శ్రీకాకుళం మార్కెట్టు, గంజాం	5-0-0
3320	మహ్మదు మహబూబుఖాను సాహెబు, ఉరుదు స్కూలు పండరక్క, బందరుతాలుకా కృష్ణాజిల్లా	10-0-0
3321	ఎం. జి. వికల్ రావు, వర్తకుడు బజారు, అంబూరు	10-0-0
3322	ఎస్. బూలుగమ్, చెట్టి, (సోమసుందరంచెట్టి కుమారుడు,) వేదసుందరిపోస్టు డిండిగల్	5-0-0
3323	మెర్రీయరు అండు కంపెనీ సెయిలుకోట స్పోర్సుడిపో, తెప్పాకులం పోస్టు, తిరుచునాపల్లి.	5-0-0
3324	చోప్పరాల నారాయణమూర్తి, జనరలుమర్చంటు, పాలకొండపోస్టు, విశాఖపట్టణం జిల్లా.	10-0-0
3325	వి. సి. మాణిక్కమొదలియారు, వెంగలి, మెయిల్బట్టి	5-0-0
3326	పోతునూరు నారాయణమూర్తి, వర్తకుడు, శ్రీకాకుళం	5-0-0
3327	పైడిశెట్టి సాయరాజు అండు బ్రదర్సు, జనరల్ మర్చంట్సు, పర్లాకిమిడి	5-0-0
3328	ఎస్. బి. సుబ్బరాయప్ప అండు బ్రదర్సు, టోకువర్తకులు, 220-24 పాతమార్కెటు, బెంగుళూరు దండు	5-0-0
3329	భారం సత్యనారాయణ వైద్యశాల అండ్ స్టోర్సు, రాజోలు	10-0-0
3330	పి. లక్ష్మణపిళ్లై, గోపాలస్వామి, వడకరథవీథి, పాలంకోట	10-0-0
3331	ఎస్. సుబ్బయ్యపిళ్లై, దుకాణవర్తకుడు, రైల్వేగేటుకు పడమట, తిరునల్వేలి జంక్షన్	5-0-0
	మొత్తము	20475-0-0

25 బీడీలున్న కట్టలు వేనకువేలు సగమునోట్లు కలిగియుండును. అవి వచ్చినవారు నెంబరు, పేరు, మొత్తము తెలియపరచుచు, మద్రాసు కరింబీడి ఫ్యాక్టరీకి వ్రాసికొనవచ్చును.

44-వ జాబితాకై నిరీక్షింపుడు.

డా॥ అన్సారీగారి ఆకస్మికమరణము

హృదయచలన మాగిపోవుటచే రైలులో విగతజీవులగుట

యావద్భారతదేశముయొక్క సంతాపసానుభూతులు

దేశభక్తుడు-మహాత్యాగి-సాంఘికపక్షపాతము లేరుంగని మహమ్మదీయ నాయకుడు-స్వాతంత్ర్యమహాయోధుడు

న్యూఢిల్లీ, మే 10:—

సుప్రసిద్ధ భిషగ్వరుడును, కాంగ్రెస్ మహానాయకుడునగు డా॥ ఎమ్. ఏ. అన్సారీగారు మగూరీనుండి ఢిల్లీకితిరిగి వచ్చుచుండగా నేటిఉదయము రైలుబండిలో మరణించిరి. రైల్వేఅధికారులు మరణవార్తను టెలిఫోనుద్వారా అన్సారీగారి కుటుంబమునకు తెలిపి కళేబరము ఖననమునకై ఢిల్లీకి గొంపోబడెను.

డా॥ అన్సారీగారు టెయిర్‌పూరు సాన్స్టేషనువద్ద రాత్రి 12-30 గంటలైన తరువాత కొంచెము సేపటికి మరణించెను. ఉదయము దాదాపు 8 గంటలకు రైల్వేఅధికారు లీదుఃఖవార్తను టెలిఫోనుద్వారా అన్సారీగారి కుటుంబమునకు తెలిపిరి.

తనసేవకునితో గత శుక్రవారము డా॥ అన్సారీగారు డేరాఘూను వెళ్లుటకు బయలుదేరెను. రాంపూరు నవాబుగారిని చూచుటకు ఆనయిమసూరీకు నివారము చేరెను. మసూరీలో తీరిక లేకుండ పనిచేసి నిన్న తిరిగి ఢిల్లీకి బయలుదేరెను. అర్ధరాత్రి సమయము న ఆయన తన సేవకుని తన బండిలోనికి పిలిచిగుండెలో నొప్పిగా నున్నదని చెప్పి, మందివ్వమనికోరెను. సేవకుడు మందిచ్చి ప్రీపురాచెను. మందు పుచ్చుకొనినతరువాత హృదయస్వరయుతో తాను బ్రదుకదలచినను మరణించుచుండెనని డా. అన్సారీగారనిరి. ఒక గంటయైనతరువాత ఆయన మరణించెను. ఇటీవల డా. అన్సారీగారికి ఆరోగ్యము సరిగా లేకుండెను. లక్నో కాంగ్రెసుసంఘటీపచ్చిన తరువాత తనకు దాదాపుగా నుండెనని ఆయనచెప్పుచుండెను. ఎండవేడిమి దుర్భరముగా నున్నదని కూడ ఆయన చెప్పుచుండెను. ఆయన రక్తపుపోటుగూడ చాల హెచ్చుగానుండెను. నిన్న ఆయనకు మహాత్ముని వద్దనుండి తంతి వచ్చెను. వార్తానుండి మహాత్ము డొకరోగినిగూడ చికిత్సకై పంపెను. డా॥ అన్సారీగారికై సర్వత్రి సంతాపము ప్రబలియున్నది.

(అ. ప్రె)

ఢిల్లీలో భవనము

న్యూఢిల్లీ, మే 10:—

ఉదయము 6-10 గంటలకు అన్సారీగారి కళేబరము ఆరైలులోనే ఢిల్లీకి తీసికొని రాబడెను. సర్ అబ్దుల్ రహమాన్, డా॥ జకీర్ హుస్సేన్, దేశబంధుగుప్త, దేవదాస్‌గాంధి, అసఫాలీ మున్నగువారు పలువురు స్టేషనుకువచ్చి డార్యాగంజులో నున్న డా॥ అన్సారీగారి బంగళాకు కళేబరమును గొంపోయిరి. ఇంటివద్ద వివిధ మతములకు చెందిన వారశేషులు సమావేశమై మరణించిన మహానాయకునికి తమ నమస్కారములర్పించిరి. 10-30 కు శవమును బయలు దేరదీసి జిమ్మామసీదుకు తీసికొనిపోయిరి. శవముతో వేయికిపైగా ప్రజలుండిరి. మసీదువద్ద ప్రార్థనలు జరిపిరి. కాంగ్రెసు నాయకులును, యితర పౌరులును శవమును భీష్ములలో నూరేగింపవలెనని కోరినను, ఎండ వేడిమి అపరిమితముగా నుండుటచేత ఊరేగింపు మాని వేయబడెను. శవమును మసీదు నుండి జేమియా మిల్లియా (మహమ్మదీయ జాతీయ విశ్వవిద్యాలయము)కు మోటారు లారీలో తీసికొని పోయిరి. శవము కాంగ్రెసు పతాకలతోడను, నల్లపతాకల తోడను కప్పబడి యుండెను. శవము జంటనలబది మోటారు కారులు బస్సులునుండెను. ఈ మహమ్మదీయ జాతీయ విశ్వవిద్యాలయము డా॥ అన్సారీగారి శ్రద్ధచే నభివృద్ధియైనది. ఈ విద్యా సంస్థను డా॥ అన్సారీగారు చాల ప్రేమించుచుండెను. మధ్యాహ్నము 2-45 గంటలకు యిచ్చటి అన్సారీగారు ఖననము చేయబడెను.

డా॥ అన్సారీగారు 'నేషనల్ కాల్' పత్రికను స్థాపించి, దాని డైరెక్టర్ల బోర్డుకు అధ్యక్షుడుగా నుండెను.

డా॥ అన్సారీగారి జీవిత సంగ్రహము

డా॥ ముఖ్తార్ అహమ్మద్ అన్సారీగారు 1[illegible] సంవత్సరమున సంయుక్త రాష్ట్రములయందలి గాజీపూరులో జననమందెను. అలహాబాదు నందలి మూర్ సెంట్రల్ కళాశాలయందును, హైదరాబాదు (దక్కన్) నందలి నైజాము కాలేజియందును ఆయనవిద్యాభ్యాసము గావించెను 1900 సం॥లో ఆయన పట్ట భద్రుడై 1901 సం॥లో ఎడింబరో విశ్వవిద్యాలయములో చేరి ఎమ్, బి. సి. యమ్. ఆర్ సి. పి. (ఆంగ్ల దేశము) పట్టము బడసెను లండనులో విశ్వవిద్యాలయము నందలి ఎల్. ఆర్. సి. పి. పట్టమును గూడ బడసెను 1905 సం॥లో ఆయన లండను నందలి థికింగ్ క్రాస్ ఆసుపత్రికి హౌస్ సర్జనుగాను లండను నందలి లాక్ మెడికల్ హాస్పిటల్ యొక్క రెసిడెంటు మెడికల్ ఆఫీసరు గాను లండను నందలి సెంటు పీటర్సు హాస్పిటలుకు క్లినికల్ అసిస్టెంటుగాను నియమింపబడెను. ఐరోపా ఖండములో 10 సంవత్సరము లుండి డాక్టర్ ఆఫ్ మెడిసన్ పట్టమును బొంద నెడింబరో విశ్వవిద్యాలయము నందు మాస్టర్ ఆఫ్ సర్జరీ పట్టము నొంది భారతదేశమునకు తిరిగి వచ్చి 1912 13 సం॥లో టర్కీకి ఆల్ ఇండియా మెడికల్ మిషనును పంపుటకు కారణభూతుడయ్యెను

అన్సారీగారి రాజకీయ వ్యాసంగము

1917 18 సం॥లో ప్రారంభింపబడిన హోంరూలు ఉద్యమములో డా॥ అన్సారీగారు నాయకత్వము వహించి పనిచేసెను. 1920 సం॥లో అన్సారీ గారు అఖిలభారతముస్లిం లీగుఅధ్యక్షుడయ్యెను 1922 సం॥లో గయాలో జరిగిన ఖిలాఫత్ సభకు గూడ ఆయన అధ్యక్షుడయ్యెను 1927 సం॥ నందు మద్రాసులో జరిగిన భారతజాతీయ మహాసభకు ఆయన అధ్యక్షుడు గానుండెను 1928 సం॥ న కలకత్తాలో జరిగిన అఖిలపక్ష మహాసభకు (ఆల్‌పార్టీస్ కన్వెన్షను) ఆయన అధ్యక్షుడుగా నుండెను 1930 1932 సం॥ లలో సహాయ నిరాకరణోద్యమము నందు అన్సారీగారు చెరసాలలో నుండబడెను 1934-35 సం॥లో ఆయన కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు అధ్యక్షుడుగా నుండెను.

డా॥ అన్సారీగారికి ఒక మహమ్మదీయ భార్య, ఒక ఐరోపీయ భార్య కలరు. ఐరోపీయ భార్యకొక కుమారుడు కలడు. ఐరోపీయ భార్యయు, కుమారుడును ఆంగ్లదేశములోనున్నారు మహమ్మదీయ భార్య ఢిల్లీలోనున్నది. ఆమెకు పిల్లలు లేరు. ఇద్దరు ఆడపిల్లల నామె పెంచుకొనుచున్నది. వీరుగాక ఆయనకు సోదరి, హకీమ్ అబ్దుల్ వహాబ్ అన్సారీయను అన్నగారు, మేనల్లుళ్లు యితర బంధువులు కలరు. (అ. ప్రె)

మహానాయకుని నిర్యాణము

మనకు సంతాపము

న్యూఢిల్లీ, మే 10:—

అన్సారీగారి భార్యకును, కుటుంబమునకును సంతాప సానుభూతులు దెలుపు సందేశములు, తంతివార్తలు డెరాసలామ్‌కు (అన్సారీగారి భార్యకు) వచ్చి చేరుచున్నవి.

పండిత జవహర్లాలుగారి సానుభూతి

డా॥ అన్సారీగారి పెంపుడు కుమార్తెయగు జోరాకు కాంగ్రెస్ మహాసభాధ్యక్షుడగు పండిత జవహర్లాల్ నెహ్రూగారి క్రింది తంతివార్త నిచ్చినారు.

"పరకాలమునుండియు నాకు ప్రియమిత్రుడుగా నుండిన, అన్సారీగారు అకస్మాత్తుగా దుర్మరణమువాత బడుట నాకు చాల సంతాపము కలుగజేసినది. చేరమ్ అన్సారీగారి యొక్కయు, మీ యొక్కయు దుఃఖములో మేముగూడ భాగస్థులముగా నున్నాము. ప్రేమపూర్వకమగు సానుభూతి నంగీకరింపవలసినది."

బాబు రాజేంద్ర ప్రసాదుగారి సానుభూతి

డా॥ అన్సారీగారి మరణము విషయమై బాబు రాజేంద్ర ప్రసాదుగారి క్రింది ప్రకటన గావించుచున్నారు:—

డా॥ అన్సారీగారి మరణవార్త విని నప్పుడు నాకు అపరిమితమైన దుఃఖము కలిగినది. కొంత కాలమునుండియు ఆయన హృద్రోగముచే బాధపడుచుండెను, గత సంవత్సరము వర్కింగ్ కమిటీ రాజీనామానిచ్చుట కిదియే కారణము. లక్నోలో మేము కలసికొనినప్పుడిదే కడసారిచూపని మే మెవ్వరము తలంచియుండలేదు. అన్సారీ గారు స్థిరమగు జాతీయవాది. సంఘపక్షపాతములు ఆయన జాతీయతకు కళంకమేమియు కలుగజేయలేదు. భారత స్వాతంత్ర్య పోరాటమును ఆయన ఆచంచలదీక్షతో కొనసాగించెను. ఆయన సుప్రసిద్ధ దేశారాధకుడు, తోడి స్వాతంత్ర్య యోధులకు ప్రేమ పాత్రుడు. ఆయన స్థానములో నంతటివాడు కలుగబోడు. ఆయన కుటుంబమునకును ఆయన నగరమగు డిల్లీకిని, సానుభూతి తెలుపుచున్నాము.

శ్రీమతి సరోజినీదేవి

బేగమ్ అన్సారీకి శ్రీమతి సరోజినీదేవి క్రింది తంతివార్త నంపుచున్నది:—

నాప్రియ సోదరుడు మరణించి నందులకు నా హృదయము దుఃఖభారముచే క్రుంగిపోవుచున్నది. ఈదుఃఖసాగరమును తరించుటకు భగవంతుడు మీకు ధైర్య మొసంగునాగాక!

హైదరాబాదు దక్కన్ మే 10:—

డా॥ అన్సారీ గారి మరణవార్త వినినప్పుడు శ్రీమతి సరోజినీ దేవి తన దుఃఖమును ఈక్రింది మాటలలో తెలిపెను:—

చిన్నప్పుడు మేము హైదరాబాదులో బాల్యస్నేహితులముగా నుండినమి కావున స్వజనము పోయిన దెంతదుఃఖముగా నుండునో అంత దుఃఖము నాకు అన్సారీ గారి మరణము కలుగచేసినది అన్సారీ గారివలె ప్రజలకు ప్రేమపాత్రుడగు వాడు మరి యొకడు ఈతరములో లేడనుట నిస్సంశయము అన్సారీ గారి వంటి పెద్ద మనిషిని మరి యొకని నేను చూచియుండ లేదు.

నారిమన్ గారి తంతి

ఆర్. కె. నారిమెన్ గారు బేగమ్ అన్సారీగారికి ఈక్రింది విధముగా తంతివార్త నొసంగుచున్నారు:—

అన్సారీ గారి అకాల ఆకస్మాన్మరణము అందరికిని మతిలేని దుఃఖము కలిగించినది. బొంబాయి వారు అన్సారీగారి మరణమునకు దుఃఖించుచున్నారు హృదయ పూర్వకమగు సానుభూతి దెలుపుచున్నారు.

రాఫీ అహమ్మదు కిద్వాయీగారి సంతాపము

సంయుక్త రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాధ్యక్షుడగు రాఫీ అహమ్మద్ కిద్వాయీగారు బేగమ్ అన్సారీగారికి ఈక్రింది తంతివార్త నంపుచున్నారు:—

జాతీయోద్యమమునందు పనిచేసి అందరికిని ప్రేమపాత్రుడైన మహానాయకుని అకాలమరణమునకు సంయుక్తరాష్ట్రీయ కాంగ్రెసుసంఘ కార్యవర్గమువారు సంతాపము దెలుపుచున్నారు."

హైదరాబాదు దక్కనునుండి అర్థర్ యార్ జంగు నవాబుగుండియు, రాంపూరునుండి ఫక్రూరునూదుగారును సంతాపము దెలుపును తంతివార్తల నిచ్చిరి.

బొంబాయి ప్రముఖుల సానుభూతి

బొంబాయి, మే 11:—

డా॥ అన్సారీగారి మరణము బొంబాయినగరమును దుఃఖసాగరమున ముంచినది.

ఎమ్. ఆర్. జయకర్‌గారు యిట్లు చెప్పిరి:—

"హిందువులను మహమ్మదీయులను బంధించు బంధనము విధిచేత్రుంచి వేయబడినది."

సర్. యచ్. పి. మోడీ

అన్సారీగారి ప్రతిస్పర్ధులుగూడ ఆయనను అత్యంతము గౌరవించుచుండిరి. ఆయన మరణము వలన దేశమునకు తీరని నష్టము కలిగినది,

మౌలానా షౌకతాలీ గారు

మౌలానా షౌకతాలీగారిట్లు చెప్పిరి:—

నాకు నచ్చిన మిత్రుడు, సోదరుడు మరణించెను. భారతమాత సంతానములో నుత్తమోత్తముడు గతించెను. ఆయన ఆత్మకు శాంతికలుగుగాక! ఆయనను మన మెప్పుడును మరువజాలము."

హుస్సేన్ భాయ్‌లాల్‌జీగారు

హిందువులును మహమ్మదీయులును సోదరులుగా బ్రదుకుటకు అన్సారీగారెల్లప్పుడు తీవ్రముగా కృషిచేయుచుండిరి. ఆయన మరణము వలన దేశమునకు కలిగిన నష్టము తీరనదిగాదు.

ఇతరుల సానుభూతి

అన్సారీగారి దేశభక్తిని, జాతీయ దృఢత్వమును, త్యాగమును కొనియాడుచు జమ్నాదాస్ మెహతా, బొంబాయి మేయరు) జి. దేశ్‌ముఖ్, ఎమ్. ఎల్. ఏ. సర్ చిమన్‌లాల్ సిల్‌వారు, తమింతుల్లా చినాయ్ (ఇండియన్ మర్చెంట్సు ఛేంబరు అధ్యక్షుడు) గారలు ఆయన దుఃఖమునకు సంతాపము దెలుపుచున్నారు.

సత్యమూర్తిగారి తంతి

మదరాసు, మే 10:—

బేగమ్ అన్సారీగారికి శ్రీయుత సత్యమూర్తి గారిక్రింది తంతివార్త నంపియున్నారు:—

మీ మహదుఃఖములో నా యొక్కయు, తెమిళనాడు కాంగ్రెసువారియొక్కయు సానుభూతిని గైకొన వలసినది.

ఈనెల 17 తేదీఖున అన్సారీ గారి ప్రకటించవలెనని సత్యమూర్తిగారు కాంగ్రెసు మహాసభాధ్యక్షునికిగూడ ఒకతంతివార్త నంపినారు.

అన్సారీగారి మరణవార్త తెలియగానే మద్రాసుజిల్లా కాంగ్రెసుకమిటీ కార్యాలయములు మూసివేయబడెను. పతాకసగము వరకు దింపబడెను.

నెల్లూరిపౌరుల సంతాపము

నెల్లూరు, మే 11:—

డా॥ అన్సారీగారి మరణమునకు యిచ్చటి ప్రజలు చాలదుఃఖించుచున్నారు. రాష్ట్రీయ కాంగ్రెసు సంఘకార్యదర్శియగు బెజవాడ గోపాలరెడ్డిగారు మహానాయకుని సుగుణములుగడించుచు యిట్లు చెప్పెను. ఆయన శాంతస్వభావము ఆయన సుస్వభావము, అకలంక దేశభక్తి ఆయనను దేశారాధకులలో నుత్తమాత్తమునిగా చేసినవి. కాంగ్రెస్ సిద్ధాంతములను ఆయన నిరాడంబరముగాను, హృదయ పూర్వకముగాను సమర్థించుచుండెను. ఇట్లు చేయుటవలన ప్రస్తుత కాంగ్రెసువారు ఆయనయందు చాలభక్తి విశ్వాసములుంచి, ఆయన చెప్పినట్లు చేయు నవకాశమేర్పడెను. డా॥ అన్సారీగారు సుశీలుడు, దేశభక్తుడు నమట నిస్సందేహము. (స్వ. వి.)

దేశములో సంతాపము

సిమ్లా, మే 10:—

డా॥ అన్సారీగారి మరణము యిక్కడి వారికి అపరిమితమైన దుఃఖము కలుగజేసినది. డా॥ అన్సారీగారికంటె మహమ్మదీయులలో మరి యెవ్వరును కాంగ్రెసు యెక్కువపక్షపాతో సన్నిహిత సంబంధము కలిగియుండలేదని అధికారులు తలచుచున్నారు. ఎంగువలననగా, ఢిల్లీలో జరిగిన కాంగ్రెసు సభలును, గాంధి-ఇర్విన్ సంభాషణలును డా॥ అన్సారీగారి భవనమునందు జరిగెను, గాంధిగారికి అన్సారీగారి యెడల, చాల గౌరవము, ప్రేమయుండెను. రాండు టేబిలు సభకు అన్సారీని పంపినచో సాంఘిక విద్వేషములు పోగొట్టునని తలచి గాంధిగారు ఆయనను రెండు టేబిలు సభకు పంప ప్రయత్నించిరి. కాని ఆమహాత్ముని పైయత్నములు సఫలముకాలేదు. డా॥ అన్సారీగారు తీవ్రవాదియైనను అధికారులు మాత్రము ఆయన మితవాదియనియే తలచుచుండిరి. అన్సారీగారు కలకత్తాలో జరిగిన ఆల్‌పార్టీస్ కన్వెన్షనుకును, కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డుకును అధ్యక్షుడుగానుండెను. సక్రమమార్గములో దేశస్వాతంత్ర్యము సాధించుట మేలని ఆయన తలచినట్లు పెద్దలకు ఆయన అధ్యక్షత వహించుటయే సాక్షి. సంవత్సరముపైగా ఆయన రాజకీయములలో పాల్గొనక పోయినను మంత్రిత్వ స్వీకరణ వాదులకు తోడ్పడుటకు ఆయన లక్నో వెళ్లెను. ఆయన అధ్యక్షత క్రింద మద్రాసు కాంగ్రెసు వారు పైనను కమిషనును బహిరంచుటకు తీర్మానించినను నూతనరాజ్యాంగ యంత్రమును స్వాధీన పరచుకొని దానిని ప్రజలకు పయోగ పడునట్లు చేయుటేలను నని ఆయన నమ్ముచుండెను ఆయన మద్రాసు మెడికల్ కాలేజిలో వైద్య విద్య నభ్యసించెను. 1912 సం॥లో రెడ్‌కాస్ పనిమీద ఆయన బాల్కనులకు వెళ్లియుండెను. అన్సారీగారు వైద్యుడుగా చాల ఖ్యాతి గాంచెను. ఉత్తర హిందూస్థానములో చాలమంది సంస్థానాధిపతుల కాయన వైద్యుడుగా నుండెను.

సిమ్లాలో సానుభూతి సభ

సిమ్లా, మే 10:—

అన్సారీగారి మరణమునకు సానుభూతి దెలుపుటకు యిచ్చట ఒక సభ జరిగెను. పి. డి. శర్మగారధ్యక్షత వహించిరి. అధ్యక్షుడు, నందలాల్ వర్మ, ఇమామ్‌జామామస్జిద్‌గారలు అన్సారీగారి సుగుణములను కీర్తించిరి. అందరును లేచి నిలుచుండి సంతాప తీర్మానమును ఆమోదించిరి.

(యు. ప్రె.)

ఢిల్లీలో సంతాప తీర్మానము

ఢిల్లీ, మే 10:—

అన్సారీగారి అకాల, ఆకస్మిక మరణమునకు సంతాపము దెలుపుటకు ఇంద్రాగారి అధ్యక్షతను మహాసభ జరిగెను. డా॥అన్సారీగారు ఉదారస్వభావము కలవాడనియు, అన్ని సంఘముల వారును ఆయనను విశ్వసించుచుండిరనియు ఇంద్రాగారికి చెప్పిరి. దేశబంధు గుప్తాగారు ముచ్చటించుచు గత ఎన్నికల సమయమున పార్లమెంటరీ బోర్డువారికి గలిగిన విజయమునకు కారణము అన్సారీగారేనని చెప్పిరి. శ్రీమతి సత్యవతి, మరి యితరులు ఉపన్యసించిరి 'సుభాష్ డోరాబోవు శనివారము వరకు ఆపుచేయబడెను.

(అ. ప్రె.)

డా॥ బి. సి. రాయ్‌గారి సంతాపము

'అన్సారీగారి మరణమునుగూర్చి డా॥ బి సి. రాయ్‌గారు ఈక్రింది విధముగా చెప్పిరి:—

డా॥ అన్సారీగారు దేశమునకై మహాత్యాగము చేసెను. ఆయన జీవితమును ఇప్పుడు దేశమునకై గొంపోయెను. చనిపోవువరకును ఆయన పనిచేయ గలిగెను."

శరచ్చంద్ర బోసుగారు

తన సంఘముకంటె దేశమే హెచ్చని అన్సారీగారు తలంచుచుండెను. ఆయన స్థానము నాక్రమింప గలవారెవ్వరును లేరని నా యభిప్రాయం.

అఖిలచంద్ర దత్తుగారుగూడ డా॥ అన్సారీగారి సుగుణములను పొగడును, ఆ మరణమునకు సానుభూతి దెలుపుచు ప్రకటనము గావించుచున్నారు.

పండిత గోవింద వల్లభ పంతుగారు

భారత శాసన సభలో కాంగ్రెస్‌పార్టీడిప్యూటీ లీడరగు పండిత గోవింద వల్లభపంతు గారు ఈక్రింది విధముగా చెప్పుచున్నారు:—

డా॥ అన్సారీ గారి అకస్మాన్మరణము నాకు అపరిమితమైన దుఃఖము కలుగ జేసినది ఈమహామహుని మరణము నాకును దేశమునకును తీరని నష్టము కలుగ జేసినది. దుఃఖభారము వలన నేను నాభారములను సరిగా తెలుపజాలకున్నాను.

చిన్నప్పటి నుండియు జీవితమును దేశమునకర్పించిన వారిలో డా॥ అన్సారీ గారగ్రగణ్యులు తన ఆరోగ్యము చెడినను స్వరాజ్యమునకును స్వాతంత్ర్యమునకును ఆయన రాత్రింబవళ్లు పనిచేసెను. ఆయన ప్రతిభావంతుడును, విజ్ఞానవంతుడును, దేశభక్తుడును, గను మహాశయుడు అతనికి తోడివారి యందు ప్రేమచాలహెచ్చు. కీర్తనసిద్ధాంతములకై ఆయన తీవ్రముగా పోరాడెను. ఆయన మనఆదర్శప్రాయముగా నిలువగలను భారతస్వాతంత్ర్య చరిత్రలో అతని నామము ఆచంద్రతారార్కముగా నుండగలదు. (యు. ప్రె.)

సుభాషుబోసు నిర్బంధము

దేశమంతటను అసమ్మతి

డాక్టరు అన్సారీగారి మరణముచే సభలాగుట

నారిమెనుగారు సుభాషు చంద్రబోసుగారిని దర్శించిరి

క్రొత్తఢిల్లీ, మే 10:—

డా॥ అన్సారీగారు మరణించినందున, సుభాష్ చంద్రబోసుగారిని నిర్బంధమునం దుంచినందులకై అసమ్మతిని తెలుపుటకు పై శనివారమునాటికి వాయిదా వేయబడెను. (యు ప్రె.)

కలకత్తా సుభాషుదినమును జరుపుట

కలకత్తా, మే 10:—

వివిధ రాజకీయ పక్షములును, కార్మిక సంస్థలును, ఆక్టర్లోనీ స్తూపమువద్ద ఒక బహిరంగసభను జరిపి "సుభాష్ చంద్రబోసుగారి దినమును" జరిపిరి. భారతజాతీయ సభాసభ్యులగు ఏ. సి. దత్తుగారు అధ్యక్షత వహించియుండిరి. సుభాష్ చంద్రుని అరెస్టునుగూర్చియు, పౌర హక్కులు అణగద్రొక్కబడుటను గూర్చియు, లక్నో కాంగ్రెసు చేసిన తీర్మానములు మరల ధ్రువపరచబడెను. వివిధ రాజకీయపక్షములకు చెందినవారు సభలో ఉపన్యసించిరి. జమషెడ్ మెహతాగారు, జయరాందాస్ దౌలత్‌రాంగారు, షేక్ అబ్దుల్ మజిక్సుగారు ప్రసంగించుచు, క్రొత్త సంస్కరణములేరితిగ నుండగలవో దృష్టాంతముగ జూపుటకు సుభాష్‌చంద్రుని అరెస్టు సంభవించెననియు తాము స్వదేశమునకు మరలినచో నిర్బంధింపబడుట తథ్యమని ఎరిగియు మాతృదేశమునకు మరలివచ్చిన సుభాష్ చంద్రబోసుగారి ధైర్యమును ఎంత పొగడినను తనివితీరదనియు పలికిరి. తమలో ఎన్ని విభేదము లున్నను అన్నిటిని మరచి ఐకమత్యము గలిగి ప్రవర్తింపుడని ఉపన్యాసకులు సభవారికి ప్రబోధించిరి.

సభా కార్యక్రమము ప్రారంభింపక ముందుగ, అన్సారీగారు మరణించి రను వార్త వచ్చుట చేత జాతీయ పతాకము ధ్వజస్తంభము యొక్క సగభాగము వరకే ఎగుర వేయ బడెను. కీర్తిశేషుని గౌరవార్థమై సభ ఐదు నిమిషములు నిలిపి యుంచబడెను. డా॥ అన్సారీ గారి మరణమునకు సంతాపము తెలుపుచు ఒక తీర్మానము చేయబడెను.

డా॥ అన్సారీగారి మరణమునుగూర్చి కరాచీనాయకుల ప్రకటనలు

జయరాం దాస్ దౌలతిరాము గారు పత్రికా ప్రకటన మొనర్చుచు ఇట్లు తెలిపిరి:—

సాంఘిక వైషమ్యములు ప్రబలియున్న యీ రోజులలో జాతీయవాదు లగు ముసల్మానులను హిందూదేశము కోల్పోవ దగని స్థితియందున్నది జాతీయవాదు లగు ముసల్మానులలో గూడ, పరిపూర్ణ దేశభక్తుడగు డా॥ యం. ఏ. అన్సారీబోటి నాయక శిఖామణిని బోగొట్టుకొన దగిన స్థితిలో లేదు. భారతదేశ రాజకీయములలో డా॥ అన్సారీ గారి స్థానమును అలంకరింపగల సమర్థుడు లభించుట సులభసాధ్యము కాదు.

జమషెడ్ మెహతా గారు గావించిన ప్రకటనలో డా॥ అన్సారీగారు హిందూ మహమ్మదీయ సంఘములకు మధ్య దృఢమైన లంకెగనుండినవనియు, అనేకులకు శరణ్యమై యుండిన కోటవలె నుండిరనియు, తెలుపబడెను.

హిందూముస్లిం సఖ్యత డా॥ అన్సారీగారి యందు మూర్తీభవించియుండెననియు, అన్సారీ గారు ప్రథమమున భారతీయుడుగను, తరువాత మహమ్మదీయుడుగను భావించుకొనుచుండెడి వారని ఆర్. కె. సిధ్వాగారు ప్రకటించిరి.

బోసు నారిమెనుల కలియక

రాజకీయ విషయములనుగూర్చి మాట్లాడజాలక పోయినందులకు నారిమెనుగారి చింత

బొంబాయి, మే 9:—

బొంబాయి రాష్ట్రీయ కాంగ్రెసు సంఘముయొక్క అధ్యక్షులగు కే. యఫ్. నారిమెనుగారు, బొంబాయి గవర్నమెంటుయొక్క అనుమతినిబొంది, నేటి మధ్యాహ్నము, ఎల్ఫిన్‌స్టన్ సెంట్రల్ జెయిలులోనున్న సుభాష్‌చంద్రబోసుగారిని సందర్శించి, అర్ధగంటసేపు మాట్లాడిరి. వాదుకచొప్పున యీసందర్శనము పోలీసు అధికారుల సమ్ముఖమునందే జరిగెను. రాజకీయ విషయము లేవియు చర్చింపబడలేదు.

తాము కొన్నిసౌకర్యముల నొసగుచున్నచోల అంగీకరింతురా యని నారిమెన్‌గారు బోసుగారిని అడిగినయెడల, విఠల్‌భాయి పటేలుగారి నిధికి బోసుగారు ధర్మకర్తగ నుండుటచేత అనిధికి సంబంధించిన విషయములనుగూర్చి చర్చించిరనియు, తెలియుచున్నది. ఆసందర్భన సమయమున రాజకీయ సంగతులనుగూర్చి మాట్లాడవివ్వబడక పోయినందుచేత నారిమెనుగారికి సంతృప్తి లేకపోయెను. బోసుగారికి ఒకబట్ట నిండుగనుండిన పండ్లనుఇచ్చి నారిమెనుగారు నారివద్ద సెలవు గైకొనివచ్చిరి. (అ. ప్రె)

నారిమెనుగారు సుభాషు చంద్రబోసుగారిని దర్శించిరి

క్రొత్తఢిల్లీ, మే 10:—

డా॥ అన్సారీగారు మరణించినందున, సుభాష్ చంద్రబోసుగారిని నిర్బంధమునం దుంచినందులకై అసమ్మతిని తెలుపుటకు పై శనివారమునాటికి వాయిదా వేయబడెను. (యు ప్రె.)

కలకత్తా సుభాషుదినమును జరుపుట

కలకత్తా, మే 10:—

వివిధ రాజకీయ పక్షములును, కార్మిక సంస్థలును, ఆక్టర్లోనీ స్తూపమువద్ద ఒక బహిరంగసభను జరిపి "సుభాష్ చంద్రబోసుగారి దినమును" జరిపిరి. భారతజాతీయ సభాసభ్యులగు ఏ. సి. దత్తుగారు అధ్యక్షత వహించియుండిరి. సుభాష్‌చంద్రబోసుగారి అరెస్టునుగూర్చియు, సివిల్ హక్కులు అణగద్రొక్కబడుటను గూర్చియు, లక్నో కాంగ్రెసు చేసిన తీర్మానములు మరల ధ్రువపరచబడెను. వివిధ రాజకీయపక్షములకు చెందినవారు సభలో ఉపన్యసించిరి. జమషెడ్ మెహతాగారు, జయరాందాస్ దౌలత్‌రాంగారు, షేక్ అబ్దుల్ మజిక్సుగారు ప్రసంగించుచు, క్రొత్త సంస్కరణములేరితిగ నుండగలవో దృష్టాంతముగ జూపుటకు సుభాష్‌చంద్రుని అరెస్టు సంభవించెననియు తాము స్వదేశమునకు మరలినచో నిర్బంధింపబడుట తథ్యమని ఎరిగియు మాతృదేశమునకు మరలివచ్చిన సుభాష్ చంద్రబోసుగారి ధైర్యమును ఎంత పొగడినను తనివితీరదనియు పలికిరి. తమలో ఎన్ని విభేదము లున్నను అన్నిటిని మరచి ఐకమత్యము గలిగి ప్రవర్తింపుడని ఉపన్యాసకులు సభవారికి ప్రబోధించిరి.

సభా కార్యక్రమము ప్రారంభింపక ముందుగ, అన్సారీగారు మరణించి రను వార్త వచ్చుట చేత జాతీయ పతాకము ధ్వజస్తంభము యొక్క సగభాగము వరకే ఎగుర వేయ బడెను. కీర్తిశేషుని గౌరవార్థమై సభ ఐదు నిమిషములు నిలిపి యుంచబడెను. డా॥ అన్సారీ గారి మరణమునకు సంతాపము తెలుపుచు ఒక తీర్మానము చేయబడెను.

డా॥ అన్సారీగారి మరణమునుగూర్చి కరాచీనాయకుల ప్రకటనలు

జయరాం దాస్ దౌలతిరాము గారు పత్రికా ప్రకటన మొనర్చుచు ఇట్లు తెలిపిరి:—

సాంఘిక వైషమ్యములు ప్రబలియున్న యీ రోజులలో జాతీయవాదు లగు ముసల్మానులను హిందూదేశము కోల్పోవ దగని స్థితియందున్నది జాతీయవాదు లగు ముసల్మానులలో గూడ, పరిపూర్ణ దేశభక్తుడగు డా॥ యం. ఏ. అన్సారీబోటి నాయక శిఖామణిని బోగొట్టుకొన దగిన స్థితిలో లేదు. భారతదేశ రాజకీయములలో డా॥ అన్సారీ గారి స్థానమును అలంకరింపగల సమర్థుడు లభించుట సులభసాధ్యము కాదు.

జమషెడ్ మెహతా గారు గావించిన ప్రకటనలో డా॥ అన్సారీగారు హిందూ మహమ్మదీయ సంఘములకు మధ్య దృఢమైన లంకెగనుండినవనియు, అనేకులకు శరణ్యమై యుండిన కోటవలె నుండిరనియు, తెలుపబడెను.

హిందూముస్లిం సఖ్యత డా॥ అన్సారీగారి యందు మూర్తీభవించియుండెననియు, అన్సారీ గారు ప్రథమమున భారతీయుడుగను, తరువాత మహమ్మదీయుడుగను భావించుకొనుచుండెడి వారని ఆర్. కె. సిధ్వాగారు ప్రకటించిరి.

ఆధునిక భారతీయ ప్రముఖులలో నొకరు అస్తమించి రనుట

బొంబాయి, మే 10:—

సుభాష్ చంద్రబోసుగారి దినమును జరుపుటకై, బొంబాయి రాష్ట్రీయ కాంగ్రెసు కమిటీ, కాంగ్రెసు సోషలిస్టు పార్టీ, కార్మిక సంఘములు, వాణిజ్య సంస్థలు, హిందూమహాసభ, మొదలగువాని యాజమాన్యమునను, కే. యఫ్. నారిమెనుగారి అధ్యక్షత క్రిందను, నేటి సాయంకాలమున బహిరంగసభ జరుపబడెను. సభకు అనేకులు ఏలెంచియుండిరి.

అన్సారీగారిఅపారసేవను నారిమెనుగారు నుతించుట

సభా కార్యప్రారంభమున నారిమెనుగారు అన్సారీగారి మరణమునుగూర్చి తెలిపిరి. డా॥ అన్సారీగారి మరణము మనజాతిని దుఃఖసాగరమున ముంచెననిరి. హిందూ ముస్లిం ఐకమత్యము సుస్థిరపరచి, సర్వసంఘములు సన్నిహితసంబంధములుగలిగి వర్ధిల్లునట్లు చేయుటకు డా॥ అన్సారీగారు బహు ప్రయాసపడిరని తెలిపిరి. కాంగ్రెసు ప్రెసిడెంటుగ నుండియు, కాంగ్రెసు స్థాయి సంఘ సభ్యులుగ అనేకసంవత్సరములు పనిచేసియు, కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డుయొక్క అధ్యక్షుడుగ నుండియు, మనదేశమునకు అమూల్య సేవను చేసిరనియు, భారతదేశ స్వాతంత్ర్యార్జనకొరకై ఘనత్యాగములను జేసిరనియు తెలుపుచు, నారిమెనుగారు ఒక తీర్మానమును సభలో ఉపపాదించిరి. ఆ సభ ఆ తీర్మానమును ఆమోదించెను. బీగం అన్సారీగారికిని, కీర్తిశేషుని బంధువర్గమునకును తమ హృదయపూర్వకమగు సానుభూతిని తెలియజేయ నిశ్చయించబడెను.

పై తీర్మానమును యస్. ఎ. బ్రెల్వీగారు బలపరచిరి. డా॥ అన్సారీగారి మరణమువల్ల భారతదేశమునకు అపారనష్టము కలిగినదని బ్రెల్వీ

వార్తావళి

దేశీయవార్తలు

డా॥ అన్సారీగారు అకస్మాత్తుగా రైలులో ప్రయాణము చేయుచు చనిపోయిరి 5

మురదాబాదుచేరువ ఒక గ్రామము కాలిపోయి నల్లురు మరణించిరి 9

కరాచీ మేయరు, ఉపాధ్యక్షులుగ పీపిల్సు పార్టీ అభ్యర్థులు ఎన్నుకొనబడిరి 9

విదేశవార్తలు

ఇటలీరాజు అబిసీనియా చక్రవర్తిగాను, బాడోగ్లియోగారు వైస్రాయిగాను ముసాలోని ప్రకటించెను 7

ఈజిప్టులో సహాసుపాషాగారు క్రొత్త మంత్రివర్గము నేర్పరచిరి 7

స్పెయిను అధ్యక్షుడు మాన్యూలు అజానాగారు ఎన్నుకొనబడిరి 7

స్థానికవార్తలు 8

వ్యాయామక్రీడలు 8

న్యాయస్థానవార్తలు 8

ఆంధ్రపత్రిక

1936-వ సం॥ మేనెల 11-వ తేది

సోమవారము

డాక్టరు అన్సారీ మరణము

"జాతస్యమరణంధ్రువం" అనేమాట నిజమేకాని డాక్టరు అన్సారీవంటి మహామహుడు చనిపోయి నపుడు ఊరట గాంచజాలము. భారత రాజకీయములందు పెద్దకొరత యేర్పడనది. ఇతరులెందరోలేరా యనవచ్చును. ఉన్నారు. కాని, ఒకరు మరియొకరి స్థానము నాక్రమింపజాలరు. అట్టి యపూర్వమగు గొప్పతనము డాక్టరు అన్సారీగారియందు గలదు. ఆయనమరణముచే భారత మాత నిక్షేపమును గోల్పోయినది.

అనాయాసమరణము. మసోరీనుండి ఢిల్లీ వచ్చుచుండిరి. రైలులో హఠాత్తుగా ప్రాణవాయువు బంధనమయ్యెను. ఊపిరాడలేదు. నౌకరును దగ్గరకు పిలచిరి. మందీయమని యడిగెను. ఆతడు మందిచ్చెను. వీపుపై రాచెను. డాక్టరు అన్సారీగారు మందుపుచ్చుకొని మాటాడలేక దీనస్వరముతో 'నాకు జీవింపవలెనని యున్నది. కాని ప్రాణముపోవుచున్నది' అని ఒకగంట యావల ప్రాణముల విడిచిరట. చాల విచారకరము.

మిత్రులు నాయకులు హిందూ మహమ్మదీయ రాజకీయపక్షభేదములు లేకుండ ఆయన మరణమునకై దెల్పిన విచారభావముల జూచినవుడు సుకృతుడు గావునే యిట్టి యనాయాసమరణమును గాంచెననుతలంపు రాకపోదు. నిజముగా నాయనమాయ మర్మములు దెలియనివాడు. జాతిమతభేదము లెరుంగనివాడు. హిందువులకును మహమ్మదీయులకును సన్నిహితత్వము గుదురునటుల జేయవలెనను స్థిరసంకల్పముగలవాడు. గొప్పవైద్యుడు. ఎడింబరో విశ్వవిద్యాలయమున వైద్యచికిత్సయందును, శస్త్రచికిత్సయందును ఉన్నత బిరుదముల గాంచిన మహాశయుడు. రాజాధిరాజులకు వైద్యము జేసి కీర్తిగాంచిన భిషగ్వరుడు. గాంధిమహాత్ముని ఆరోగ్యపరీక్ష నెన్నిసారులో జేసెను. వైద్యవిషయమున నిశితత్వ మున్నట్లే భారతదేశ భవిష్యత్తునుగూర్చియు సుస్థిరమగు నభిప్రాయములు గలవాడు. మహాత్ముని శాసనోల్లంఘనోద్యమమున పాల్గొని 1930, 1932 సంవత్సరములందు కారాగారప్రాప్తిని గాంచినను సక్రమాందోళన పద్ధతుల వలన భారతదేశము స్వాతంత్ర్యమును గాంచగల్గునను సంపూర్ణవిశ్వాసము గలవాడు. అందుచేతనే పార్లమెంటరీబోర్డు స్థాపింపబడెను. ఆయనయే దాని కధ్యక్షుడుగ నుండెను. ఆ పక్షముయొక్కయునికి యేవిధముగనున్నదియు మనకు అసెంబ్లీ కార్యక్రమము వ్యక్తముజేయుచుండెను. ఇంతమాత్రముచేత మంత్రిపదవు లంగీకరించి తద్వారా పెద్దపదవులను పొందవలెనను నాశ ఆయనకే కోశమునందును లేదు. జన్మచే మహమ్మదీయు డైనను స్వీయమతముకన్న భారతదేశమే యెక్కువ యను భావమే యుద్బోధముగా వించినను ప్రతిఫలించుచుండెను. అట్టి మహదాశయములు గల మహనీయుడు పోయినాడు.

మద్రాసులో 1927 డిసెంబరులో కాంగ్రెసు జరిగినపుడు ఆయన అధ్యక్షత వహించినందువలన మన కాయన త్వరగా మరుపుజాలదు. మద్రాసు మెడికలుకాలేజిలోగూడ ఆయనచదువుకొనెనట. ప్రజాహితజీవితమునకు దమ జీవితము నర్పించి యాయన ధన్యుడయ్యెను. ఈ జాతీయ మహమ్మదీయ దేశభక్తుని యాదర్శమునే పరమమైనదిగ దలంచి యాచరించుటకన్న మహమ్మదీయ సోదరులుగాని హిందూసోదరులుగాని జేయగల్గిన దింకొకటి లేదు. ఆయనపేరు భారత రాజకీయములందు భారతస్వాంత్ర్య చరిత్రయందు స్వర్ణాక్షరములతో లిఖింప దగినది. ఆయన భౌతికశరీరము ప్రపంచమును వీడిపోయినను ఆత్మ సర్వవ్యాప్తమైయుండి హిందువులకును మహమ్మదీయులకును సఖ్యమును గలుగజేయు గలదే మావిశ్వాసము. అట్టి విశుద్ధాత్ములు సంకుచిత మనస్కులజేరినగాని హిందూమహమ్మదీయ సమస్యయు భారత స్వాతంత్ర్యసమస్యయు పరిష్కారము గావనియు నమ్మెదము. 'సేవనలుకాల్' పరిపాలనావర్గమునను నుండియు వారు దేశసేవయే చేయుచుండిరి. ఏపని జేసినను దేశసేవనే యాధారముగ గొని చేయుచు శాంతముగ తెలివితో ప్రాణములబాసిన డాక్టరు అన్సారీ మహాశయుని ఆత్మకు శాంతి కేమితరుగు! అయినను భగవంతుడాయనకు ఆత్మశాంతిని సమగూర్వ ప్రార్థించెదము. భారతదేశము స్వాతంత్ర్యమును బొందినగాని, హిందూమహమ్మదీయ మైత్రి చేకూరినగాని విగత జీవుడైనను ఆయనకు ఆత్మశాంతి గలుగజాలదు. అందులకే భగవంతుని ప్రార్థించెదము.

అబిసీనియాపట్లసానుభూతి

భారతకాంగ్రెసు సంఘాధ్యక్షులగు పండిత జవహరులాల్ నెహ్రూగారికోరికననుసరించి 9 వ తేదీని దేశము నందంతటను ప్రజలు సభలను జరిపి అబిసీనియా దేశీయులపట్ల మనఃపూర్వకమగు సానుభూతిని వెల్లడించి తమ కర్తవ్యమును నెరవేర్చిరి.

అబిసీనియనులపట్ల భారతీయులు సానుభూతిని వెల్లడింపవలసిన ఆవశ్యకత యేమి? భారతీయులు ఆసియాఖండవాసులు, అబిసీనియనులు ఆఫ్రికాఖండమువారు మనకును వారికిని జాతిమతవిషయకమగు సంబంధ మెంతమాత్రమును లేదు. కాని ప్రపంచమునందంతటను సామ్రాజ్య దురభిమానపూరితులపక్ష మొకటియును సామ్రాజ్య దురభిమాన నిర్మూలన పక్ష మొకటియును ప్రధానమైన పక్షములుగా నున్నవి. భారతదేశము అబిసీనియా ఈజిప్టు, ఫిలిప్పైనుదీవులు, మున్నగు దేశములవారును ఇంగ్లాండు మున్నగు దేశములలో ప్రజాపరిపాలనముకోరు వర్గములవారును సామ్రాజ్య దురభిమాన నిర్మూలనపక్షమునకు చేరినవారు. విదేశీయులైననవసరముగా దాడిపెడలి దారుణ మారణసాధనములను ప్రయోగించి వారి స్వాతంత్ర్యమును ధ్వంసము చేసి ఆ దేశములను వశపరుచుకొని అచటిసంపదను తా మనుభవించుచు తమవలన రాజ్యముల సంఖ్యను వృద్ధి నొందింపగోరు దేశము లన్నియును సామ్రాజ్య దురభిమానపూరితపక్షమునకు చేరినవే. ఇటలీ, జర్మనీ, ఫ్రాన్సు, అమెరికా మున్నగు దేశములన్నియును యీపక్షమునకు చేరినవేగాన నిన్నటి వరకును స్వాతంత్ర్యము ననుభవించుచుండిన అబిసీనియా ఇపుడు ఇటలీవారి సామ్రాజ్య దురభిమానమునకు ఆహుతియై భారతీయులవలెనే పరాధీనస్థితికి పాలగుటచే వారిపట్ల భారతీయులు సానుభూతిని వెల్లడించుట అవశ్యకర్తవ్యమే యగును.

భారతీయులు కొన్నిశతాబ్దములకు పూర్వమే పరాధీనతకు పాల్పడినవి. అబిసీనియావారికి దుర్దశ యిపుడు క్రొత్తగా కలిగినది. భారతీయులు పరాధీనులుగా నుండుటచే అబిసీనియావారికి మరేవిధమునను సహాయముచేయజాలరు గాన వారు కష్టదశలో నున్నపుడు వారికి తమ సానుభూతిని తెలుపుట మూలమున వారు తమ విధిని నెరవేర్పవలసి యున్నది. కష్టదశలో నున్నపుడు మనఃపూర్వకముగ నాశ్వాసించుటవలన కలిగెడు శాంతియే యితర విధములగు సహాయమువలన కలిగెడు శాంతికంటె చాల అధికము. దురదృష్టవశమున ప్రపంచమునం దంతటను సామ్రాజ్యదురభిమాన మిపుడు నెలకొనియున్నది. ఈ పక్షమునందు సైనికబలము అధికారబలమును ధనాధిక్యమును కలవారే మిక్కిలి హెచ్చుగానున్నారు. వీరిని ప్రతిఘటించి ప్రజల అధికారమును నెలకొల్పి పరాధీనతను తొలగింపగోరువా రందరును యీపక్షమునకు ప్రతికూలురుగా నున్నారు. ఈ ప్రతికూలపక్షముయొక్క సంఖ్యాబలము క్రమక్రమముగా చాల అధికమగుచున్నదని ప్రపంచచరిత్రను చదువుచున్నవారి కందరికిని బాగుగా విదితము కాగలదు. అబిసీనియాలో ఇటలీవారు ధర్మయుద్ధమువలన విజయమును బడయలేదు. విషవాయువులు బాంబులు మున్నగు దారుణ మారణ సాధనములను ప్రయోగించిరి. పోరాటమున గాయపడినవారికి సహాయము చేయుటకు బ్రిటను మున్నగు దేశములవలన పంపబడిన రెడ్‌క్రాసుసంఘములు మున్నగు సంఘములపైనగూడ బాంబులనువేసిరి. అబిసీనియాలో యుద్ధముతో సంబంధములేని నిరపరాధులగు ప్రజలపైని గూడ బాంబులను వేసి చాలనష్టమును కలిగించిరి. ప్రపంచమున నూతన మారణసామగ్రులను హెచ్చుగా కలిగియున్న నాగరక దేశములలో ఇటలీ యొకటియై యున్నది. అబిసీనియా కట్టి ఆయుధబలమును నాగరకతయుగూడ లేవు ఇట్టి స్థితిలో ఇటలీవారికి గల విజయమును ధర్మనిరతు లెవ్వరును ప్రశంసింపజాలరు గాని సామ్రాజ్య దురభిమానపక్షమునకు చేరిన ఇతర స్వతంత్ర దేశములవారిట్టి అక్రమములనుగూడ లెక్కచేయరనియు తమపక్షమునకు చేరిన దేశములలో నేదేశమువారైనను అక్రమములు చేసినను ఆ దేశముపట్ల అభిమానము కలిగియుండురుగాని న్యాయముగా ప్రవర్తించినను ప్రతికూలపక్షమునకు చేరిన దేశముపట్ల నభిమానము చూపరనియును ఇటలీ-అబిసీనియా యుద్ధమువలన ప్రపంచమున కిపుడు బాగుగా విదితమైనది. కాన సామ్రాజ్య దురభిమానమును రూపుమాపుటకు ప్రజల పరిపాలనమును కోరువర్గము లన్నియును యేకీభవించి గట్టిప్రయత్నమును చేయుట ముఖ్యకర్తవ్యమగును.

మదరాసు నగరవాసులగు పౌరులుగూడ తమ విధిని సరిగ నెరవేర్చుటముదావహము. హైకోర్టు సముద్రతీరమున జరిగిన జహిరంగసభలో వేమవరపు రామదాసుపంతులు, ఎస్. సత్యమూర్తి యాకూబుహుస్సేనుసేట్, చక్కరయచెట్టిగార్లు మున్నగు నాయకులు సామ్రాజ్య దురభిమానపక్షమును నిష్కర్షగా నిరసించియున్నారు. సర్ పి.ఎస్. శివస్వామయ్యరుగారివంటి మితవాదనాయకులుగూడ గమనార్హమగు విషయము. అబిసీనియాలో ఇటలీవారి దౌర్జన్యమునుగూర్చి పండిత జవహరలాలుగారు చేసిన ప్రకటనకు ఇండియాలోని ఇటలీ రాయబారి ప్రత్యుత్తర మొసగగా, జవహరలాలుగారు అతిసమర్థతతో నందులకు జవాబును ప్రకటించిరి. ఇటలీ దొరతనమువారి ఉప్పు తినుచున్న ఇటలీ రాయబారి అక్రమములను కప్పిపుచ్చబూనుటలో అసహజమగునదేదియును లేదుగాని ప్రజాపరిపాలనమును కోరుపక్షములవారు యిట్టి దురభిమానమును సమర్థింపగోరువారిని ఉపేక్షింపజాలరనుటకు మొన్నటిసభలో జరిగిన ప్రసంగములవలన బాగుగా విదితమైనది. కాలక్రమమున దురభిమానపక్షమునకు దౌర్బల్యమును ప్రజాపరిపాలనపక్షమునకు బలాధిక్యమును కలుగుట నిశ్చయమని ప్రపంచపరిస్థితులే తెలుపగలవు.

"నాగరకత పేరిట ఇటలీవారి అమానుషములు"

అబిసీనియా పట్ల భారతీయుల సానుభూతి

చెన్నపట్టణమున బహిరంగ సభ

ఇటలీదేశస్థుల ఘోరమారణ యంత్రముల కెరయైన అబిసీనియాదేశస్థులపట్ల సానుభూతిని ప్రకటించుటకై గత శనివారము సాయంత్రము చెన్నపట్టణమున హైకోర్టుసముద్రతీరమున బహిరంగ సభకావించిరి. శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు సభ కధ్యక్షత వహించిరి. శ్రీయుతులు. వి. రామదాసు పంతులు, యస్. సత్యమూర్తి, వి. చక్రయ్య గార్లు ఉపన్యాసములను కావించిరి.

అధ్యక్షులు

శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు ప్రథమమున మాట్లాడుచు ప్రపంచమందభర్మము,అన్యాయము పెచ్చరిల్లి యున్నదనియు ఇరువదియవ శతాబ్దమునందే నాగరక ప్రపంచములో అబిసీనియాదేశము పట్ల ఘోరమగు అన్యాయము సభ్యజాతులచే సంభవించెననియు, ఇటలీ దేశము పశుబలముచే ఆధారపడుచుకొని, నిరాయుధులును, నిరపరాధులునైన అబిసీనియాదేశస్థుల హతమార్చిన విషయము ప్రపంచచరిత్రయందెందుగాని ఇదివరలో కని విని ఎరుంగమనియు, నిర్వ్యాజముగనే, కేవల సామ్రాజ్య తృష్ణను జేసి, ఇటలీ దేశస్థు లబిసీనియానుకబళించిరనియు, ఇటలీ అబిసీనియా దేశములు రెండును నానాజాతి సమితియందు సభ్యత్వము కలిగియుండినప్పటికిని, ఇటలీ అబిసీనియాను మింగివేయుచుండగా, జాతిసమితి గుటకలు మింగుచూర్చుండెననియు, ఇట్టి నిరుపయోగమైన జాతిసమితి నామ మాత్రమున యుండుటవలని ఫలమింతైన లేదనియు ప్రపంచమున శాంతి స్థైర్యములనుస్థాపించి పోషింపవలసిన భారము సమితిపైనుండగా, అందులకు సమర్థముకానపుడా సమితియుండనేల యనియు ప్రశ్నించిరి.

అబిసీనియా దేశము నానాజాతి సమితి తన్నేమో యుద్ధరించునని కొండంత యాశ పెట్టుకొనియుండుటచే ఈనాటికీగతి పట్టినదనియు తక్కిన ఐరోపియనుదేశములవారు ఇటలీకి నూనె సరఫరాను నిషేధించినచో అబిసీనియా కీగతి పట్టెడికాదనియు, స్వార్థపరత్వమే ఈ మహాఘోరమునకు వీరందరను ప్రేరేపించెననియు, స్వయం సహాయమును అహింసామార్గములు రెండే శరణ్యములని ఇందువలన ప్రపంచమునకంతకును ముఖ్యముగా భారతీయులకును బోధింపబడుచున్నదనియు పల్కిరి.

శ్రీ. హెయిల్సుగారి సందేశము

మద్రాసు మెయిలు పత్రికా సంపాదకులు ఏ. ఏ, హెయిల్సుగారు అబిసీనియా ప్రజలపట్ల సానుభూతి ప్రకటించుటకై సమావేశమైన సభోద్దేశముతో తమ సానుభూతిని ప్రకటించుచు సందేశమంపిరి. అబిసీనియాపట్ల సానుభూతి ప్రకటించుట భారత ప్రజల ధర్మమేనని తామంగీకరించుచున్నామనియు, నానా జాతిసమితివారు అబిసీనియనుల స్థితి నుద్ధరించుట కింకను ప్రయత్నములు చేయవలసినదిగ భారతీయు లానింపదగుననియు హెయిల్సుగారు నుడివిరి.

డాక్టరు పి. సుబ్బరాయనుగారు తమ సందేశమందు జాతిసమితి ఇటలీపట్ల నూనె సరఫరా నిషేధమును ప్రయోగింపనందున తన విధిని నిర్వర్తింపక పోయెననియు, ఇటలీ విషవాయువులను, బాంబుల వర్షములను నిరాయుధులైన ప్రజలపై కురియజేసి అమానుష కార్యములు నరించెననియు భారతప్రజలు అబిసీనియా దేశజులయెడలను, కడవరకు యుద్ధమొనరించి పలాయితులైన అబిసీనియా చక్రవర్తి పట్లను సానుభూతి ప్రకటించుట యుక్తమనిరి. ఇప్పటికైనను జాతిసమితి తలపెట్టినచో తప్పుదారిని త్రొక్కిన దేశములకు బుద్ధిచెప్పవచ్చును కాని, జాతిసమితి అట్టిపనిని తలపెట్టిననుట సందేహమనిరి. ధర్మమునకే జయమగుటపోయి, బలము కలవానిదే రాజ్యమనెడి సిద్ధాంతము ప్రపంచమున స్థిరము కానున్నటులతోచుచున్నదనియు, జాతిసమితి విచ్ఛిన్నమగు సూచనలు పొడగట్టుచున్నవనియు, అట్టి విపత్సంభవించకూడదని మనసార ఆశించుచున్నామనియు పల్కిరి.

శ్రీ సర్. పి. యస్. శివస్వామి అయ్యరుగారు

సానుభూతిని ప్రకటించుచు సందేశమంపిరి.

శ్రీ వి. రామదాసుపంతులుగారు

శ్రీ రామదాసుపంతులుగారు మాట్లాడుచు అబిసీనియా దేశమునకు సంఘటిల్లిన విషాదోదంతము నుడువుటకు నోరురాకున్నదనిరి. ఇటలీ దేశము నిష్కారణముగ అబిసీనియాపై కయ్యమునకు కాలుదువ్వెనని ప్రపంచమంతయు అంగీకరించిన విషయమైనప్పటికిని, నానాజాతి సమితివారు యుద్ధమును నివారింప సెంచకపోవుటచే నీవిపద్దశ సంభవించెననియు, అబిసీనియాపై దాడివడలినది ఇటలీదేశయగుటచే యూరపు నందున్న శ్వేతజాతులవా రందరును కానిమ్మనును, యూరపుకుండినయు, తెల్లజాతులకు నల్లజాతివారిపట్ల గల ఔదాసీన్యమిందువలన విదితమాయెననియు, జర్మనీ బెల్జియమును నాక్రమింపయత్నించుటచే ఇంగ్లండు ఐరోపాసంగ్రామమందు పాల్గొనెననియు, అబిసీనియాదేశము జాతిసమితికిని, సర్వప్రపంచమునకును ఇటలీవారి అమానుష చర్యలనుగూర్చి మొఱపెట్టుకొనినను, ఎచటనో పదుగురు గుసగుసలాడుటతో కథ ముగిసెననియు పల్కిరి.

యూరపు దేశస్థులందరును కలసి అబిసీనియా దేశమును తమలో తాము పంచుకొను నుద్దేశము రహస్యముగా నుండియుండవలెననియు ఆరహస్యమంతయు మున్ముందు వెల్లడి కాగలదనియు నుడివిరి.

జాతిసమితి నిరుపయోగమైన, నిర్వీర్యమైన సంస్థగా నేర్పడినప్పటికి సమితి యుండకక్కరలేదనియు, జాతిసమితి యందు సభ్యత్వము కలిగియున్నందులకు భారత దేశ మేటేట ఆ సమితికి విశేషధనమును విరాళముగ సమర్పించుకొనుచున్నదనియు, జాతిసమితి ప్రతినిధిగా పెడలు నాతడు ప్రజా ప్రతినిధియై యుండవలె ననెడి యుపపాదన మిదివరలో నొకమారు భారత శాసనసభయం దోడింపబడెననియు, అబిసీనియా పట్ల ఇటలీవారు కావించిన దౌర్జన్యమునకు అసమ్మతిని ప్రకటించుచు భారతదేశము జాతిసమితినుండి తన సభ్యత్వము నుపసంహరించుకొనవలెను తీర్మానము భారత శాసనసభలో ఆమోదింపబడుగాక యని ఆశించిరి. భారతదేశమందు ఇటలీ దేశస్థులు తమ పక్షమును సమర్థించుకొనుచు వాదించిన ప్రచారమునకు ప్రభుత్వమువారు చేయూత యొసంగుట ఉచితము కాదనిరి. శ్వేతజాతులకును, శ్వేతేతరులకును సంఘర్షణము ప్రాప్తించుచో యూరోపియనుజాతులు తాటస్థ్యము వహించునని తెల్లమైనదనియు, కావున భారతీయులైనను పరదేశములపై నాసపెట్టుకొనక, స్వయం సహాయముపై నాసే ఆధారపడియుండవలసిన ఆవశ్యకత కలదనియు పల్కిరి.

"నిష్కారణముగ ఇటలీ దేశస్థులు కావించిన దౌర్జన్యమునందు తనుధైర్యసాహసములతో సహించిన అబిసీనియాదేశస్థులను మెచ్చుకొనుచు, వారిపట్ల సానుభూతిని ప్రకటించుచు నొక తీర్మానమును, నిరాయుధులైన అబిసీనియా ప్రజలపై ఇటలీవారు కావించిన అమానుషకృత్యముల నీ సభవారు ఖండించుచున్నారనియు, నానాజాతి సమితివారు ఇటలీ, అబిసీనియాల తగాదాల విషయములో తన ధర్మమునకు వైతొలగుటను ఖండించుచున్నారనియు, ఇటుపైనైను కొంత పట్టుదల వహించి, అబిసీనియాయొక్క పూర్వస్థితిని సమర్థించి, ప్రపంచశాంతిని, జాతిసమితి ప్రతిష్ఠను కాపాడుకొనతగుననియు, భారతప్రభుత్వమువారు నానాజాతి సమితినుండి విరమించుకొనవలెననియు తీర్మానమును శ్రీ రామదాసు పంతులుగా రుపపాదించిరి.

శ్రీ యాకూబ్‌హుస్సేనుగారు తీర్మానమును బలపరచుచు నాగరకతపేరిట ఇటలీ అబిసీనియాను అన్యాయముగ ఆక్రమించెననిరి.

శ్రీ. వి. చక్రయ్యచెట్టిగారు తీర్మానములను బలపరచుచు అబిసీనియాదేశమందు బంగరు గనులున్నవను భ్రమచే ఇటలీ అబిసీనియాదేశమును జయించెననియు, యూరోపియనుజాతులన్నియు చేరి అబిసీనియాను తమలో తాము పంచుకొనుటకు రహస్యాలోచనను కావించెననియు, దొంగలందరును చోరీధనమును పంచుకొనుటలో తనులో తాము కలహించుకొనుసమయమునకు దొంగతనము బయల్పడగలదనియు, "జాతిసమితి, దొంగలముఠా"యని టాగోరుగారన్నమాట యదార్థమని పల్కిరి.

శ్రీ సత్యమూర్తిగారు

మాట్లాడుచు రోము సామ్రాజ్య విప్పటి మసోలినీ రాజ్యముకంటె అతివిపులమైనప్పటికిని, సీజరులవంటి సామ్రాజ్య నిర్మాతలు, అంతటి బలశాలు లింతవరకు పుట్టియప్పటికిని, రోమన్ సామ్రాజ్య మంతరించెననియు, ప్రజల లేఖలను తపాలాఫీసులోనుంచి సంగ్రహించి, శాసనసభలలో వాని నుపయోగించుటకు వెనుకాడని ఈప్రభుత్వము, భారత ప్రజల ద్రవ్యముతో ఇటలీవారు కావించు కల్లబొల్లి ప్రచారపు కరపత్రములను పంచిపెట్టుటకు తోడ్పడెననియు, ఈ దేశములో ఇటలీ దేశపుకాన్సులుగారు కావించు ప్రకటనలన్నియు, అబిసీనియాకు ప్రతికూలములను, న్యాయవిరుద్ధములును, అసత్యాలారితములు నని యు, నిరాయుధులపై విషవాయువులను, బాంబులను ప్రయోగించిన ఇటాలీలు నాగరకులమని చెప్పుకొన తగరనియు, బ్రిటను, ఫ్రాన్సు మొదలైన దేశములు అబిసీనియనులకు తాము తోడ్పడెదమనెడి అడియాసలు కల్పించి, తుదకు వారినిట్టి విపద్దశయందు వదలివేసిరనియు, నూనె ఆంక్ష అనులు జరిపినన, సూయజు కాలువ ఇటలీవారికి కట్టివేసినను ఉత్తరక్షణమే యుద్ధమగిపోయియుండెడిదనియు పల్కిరి. భారతీయులు తాము యుద్ధములో పాల్గొని అబిసీనియాకు తోడ్పడజాలకున్నను, తమ హృదయ పూర్వకమగు సానుభూతిని ప్రకటించుటకు వెనుదీయరనియు, ఈ యుద్ధమువలన్యయూరోపియను నాగరకత విచ్ఛిన్నారంభమైన దైందుకొనవలెననియు, జాతిసమితి ఉండి ప్రయోజన మిసుమంతయు లేనందున అంతరించినను మేలేయనియు అహింసయే మన విముక్తికి మార్గమనుచు ప్రపంచమీ యుద్ధమువల్ల నేని తెల్లమైనవనియు, అబిసీనియనులు కొంతకాలమునకైనను తమ స్వాతంత్ర్యమును తాము బహుజాలుదురనియు, అబిసీనియబడిన [illegible] నొకసమితిసేర్పడి అబిరకాలములోనే తమ వికమల్యముచేత స్వాతంత్ర్యమును బడసి, పశుబలముయొక్క నిరుపయోగమును ప్రపంచమునకు చాటగలరనియు పల్కిరి.

అధ్యక్షులు సందేశములతో సభ ముగింపబడెను.

అబిసినియా ఇటలీ సామ్రాజ్యమునందు చేర్చబడుట

ఇటలీరాజు "అబిసీనియాచక్రవర్తి" బిరుదమును గైకొనుట

మార్షలు బడోగ్లియోగారు అబిసీనియా రాజప్రతినిధిగ నియమింపబడిరి

ఫాసిస్టు సామ్రాజ్యస్థాపనము గురించి మసులోని ప్రకటన

సమితిరాజ్యముల ఆందోళన-ఫ్రాన్సు బ్రిటను దేశముల వైఖరి ఏవిధముగ నుండునో తెలిసికొన చిన్నరాజ్యములు ఆతురపడుచుండుట

సమితిప్రతిష్ఠకు ఎట్టిభంగముకలుగకూడదు - ఫ్రాన్సు సోషియలిస్టునాయకుని ప్రకటన

అమెరికావైఖరి - ఇటలీ ఆధిపత్యమును అంగీకరించుట అసంభవము

అబిసీనియాచక్రవర్తికి సమితిపట్ల విశ్వాస మింకను క్షీణింపకుండుట

అబిసీనియా నూతన చక్రవర్తి

రోము, మే 9:—

నేటిదినము ఉదయము 10 గంటలకు ఫాసిస్టు పక్షపు కార్యసంఘ సమావేశము జరిగినది. 10 నిమిషములు మాత్రమే ఈసమావేశము జరిగినది. పిమ్మట మూడు నిమిషముల కాలము మంత్రివర్గము సమావేశమయ్యెను.

పిమ్మట తన భవనము నెదుట సమావేశమైన 2 లక్షలమంది ప్రజలు హర్షధ్వనులు గావించుచుండ, ఇటలీ ప్రభుత్వమువారి తీర్మానము మసులోనిగారు ఈక్రింది ప్రకటన గావించిరి:—

ఎతియోపియా రాజ్యము ఇటలీ సామ్రాజ్యమునందు ఒక రాష్ట్రముగ చేర్చబడినది. మనరాజగు విక్టరు ఎమాన్యుయలుగారు ఇకమీద "అబిసీనియా చక్రవర్తి"అను బిరుదమును గైకొని వ్యవహరించెదరు. అబిసీనియా పరిపాలనమును నిర్వహింప ఒకరాజప్రతినిధి నియమింపబడును. ఎలిట్రియా,సోమలీలాండు రాష్ట్రములకు ఇరువురు గవర్నరులు నియమింపబడెదరు. వీరిరువురు రాజప్రతినిధియొత్తరువులకు లోబడిన అధికారులై యుండెదరు. మార్షలు బడోగ్లియోగారు అబిసీనియా ప్రథమ రాజప్రతినిధిగ నియమింపబడిరి.

శాంతిసామ్రాజ్యము

రోమను జాతికి సహజమగు పట్టుదలకును శక్తికిని నిదర్శనమగు ఫాసిస్టు సామ్రాజ్యము ఈ విధమున స్థాపింపబడుట మిగుల సంతోషకరమగు విషయము. ఇటలీ ప్రభుత్వమువారు ఎల్లప్పుడును శాంతిని కోరువారగుటచే ఇది శాంతిసామ్రాజ్యమని చెప్పవచ్చును. కాని ఆయుధబలముతో ఎవరైనను ఈ సామ్రాజ్యమును ఎదిరించినచో, సామ్రాజ్య సంరక్షణకు ఇటలీవారు తగు ప్రతిక్రియలు సలుపు సిద్ధముగ నున్నారు. 14 సంవత్సరముల కాలము ఇటలీ పౌరులు దృష్టియందుంచుకొనిన సామ్రాజ్యలక్ష్యమును నేడు సాధింపగలిగితిమి. ఒక రాజ్యమును జయించిన పిమ్మట ఆ రాజ్యమునందలి ప్రజలను తమతో కలుపుకొని ఎట్టి భేదము లేకుండ పరిపాలనము కొనసాగించుట ఇటలీ ప్రభుత్వమువారి సంప్రదాయమై యున్నది. నేటితో అబిసీనియాచరిత్రయం దొక అధ్యాయముముగిసినది. రెండవ అధ్యాయము ప్రారంభమైన ది. ఇటలీ సామ్రాజ్యము ఇటలీ యువకుల అభివృద్ధికి చక్కని అవకాశములనొసగగలదు. మీరిట్టి సామ్రాజ్యమును పరిపాలింప అర్హత సంపాదించుకొనవలయునని కోరుచున్నాను. (ప్రజలలో హర్షధ్వనులు.)

మసులోనిగారు రుపన్యసించుచున్నంత కాలము ప్రతివాక్యమునను ప్రజలు హర్షధ్వనులు గావించిరి.

ఇతరరాజ్యముల వైఖరి

లండను, మే 10:—

మసులోనిగారు గావించినప్రకటనవిషయమై అధికారులెవ్వరును ఎట్టి అభిప్రాయము తెలుపుట లేదు.

పారిస్, మే 10:—

మసులోనిగారి ప్రకటన ఫ్రాన్సు, బ్రిటను దేశముల ఇబ్బందులను అధికముచేయగలదని తలవబడుచున్నది. ఈ ప్రకటనను చదివి "మేము తలచినట్లే జరిగినది." అని ఈడెనుతో కూడ జెనీవాకు వెళ్లుచున్న అధికారులు అభిప్రాయమును తెలిపిరి.

బర్లిను మే 10:—

జర్మని ప్రభుత్వపు అధికారులు మసులోని ప్రకటనమనుగురించి ఎట్టి అభిప్రాయము తెలుపుట లేదు. ఇంతవరకు జర్మనిప్రభుత్వమువారీవిషయమున తటస్థముగ నుండుటచే ఇప్పుడుకూడ తటస్థముగనే యుండవలయునని జర్మని ప్రభుత్వమువారి అభిప్రాయముగ నున్నట్లు తోచుచున్నది. కాని మసోలినీ విజయముల్ల కొత్తగ కొన్ని ఇబ్బందులేర్పడివని జర్మని అధికారులు అభిప్రాయపడుచున్నారు.

అమెరికా వైఖరి

వాషింగటను, మే 10:—

బలప్రయోగమువల్ల అబిసీనియాలో కలిగిన మార్పులను అమెరికా ప్రభుత్వమువారు అంగీకరింపరని రూఢిగ తెలియుచున్నది.

చిన్నరాజ్యముల ఆందోళన

జెనీవా, మే 10:—

చిన్నరాజ్యముల ప్రతినిధులయందు ఆందోళనము అధికమగుచున్నది. ఫ్రాన్సు ఇంగ్లండు దేశము లెట్టివైఖరి వహించునో తెలిసికొనుటకు వీరు ఆతురపడుచున్నారు. ఇంతవరకు ఇటలీ దౌర్జన్యమును ఖండించు విషయమున ఫ్రాన్సు ప్రభుత్వమువారు పట్టుదల చూపలేదు కాని రాయు అవలంబించిన వైఖరివల్ల ఇట్టి ప్రమాదకరమగు ఫలితములు ఏర్పడునని వారు తలపలేదు. కావున ఇప్పుడు ఫ్రాన్సు వైఖరియందు మార్పు కలుగవచ్చునని కొందరు తలచుచున్నారు.

సమితిసంఘమువారేమిచేయుదురు

జెనీవ, మే 10:—

రేపటిదినము జెనీవాలో సమితిసంఘ సమావేశము జరుగును. ఎతియోపియా రాజ్యము ఇటలీ సామ్రాజ్యమున చేర్చబడినదనియు, ఇటలీ రాజు అబిసీనియా చక్రవర్తి బిరుదమును వహించెనని ఇటలీ ప్రభుత్వమువారు ప్రకటించినను ఈ విషయమై భాయమున నిర్ణయము గావించు అధికారము సమితి సంఘమునకే యున్నదని బ్రిటను ప్రతినిధిగ అభిప్రాయముగ నున్నట్లు తెలియుచున్నది. అన్ని రాజ్యముల ప్రతినిధులు స్వతంత్రించి అభిప్రాయము తెలుపుటకు వెనుదీయుచున్నారు. మసులోని గారి ప్రకటనయందు సమితిని గురించి గాని ఇతర రాజ్యముల హక్కుల గురించిగాని ఎట్టి ప్రస్తావన లేకుండుట గమనింపతగిన విషయము. కావున సోమవారమునాడు జెనీవాలో అబిసీనియా ప్రతినిధి యగు వాల్డు మేరియను గారు సభలో కూర్చొనకూడదనియు, ఇటలీ ప్రతినిధియే అబిసీనియా ప్రతినిధియనియు బారను అలాయిసిగారు పట్టుబట్టెదరని తెలియుచున్నది.

ప్రస్తుత పరిస్థితులలో సమితిసంఘమువారు ఎట్టిచర్యను తీసికొనక ఊరకుండుట ఉచితమని లండను టైమ్సుపత్రిక అభిప్రాయము తెలుపుచున్నది.

ఈ పరిస్థితులలో సోమవారమునాడు సమితి సంఘమువారెట్టి నిర్ణయమునుగావింపరనియు ఈవిషయమై చర్చ జూనులెవరకు వాయిదా వేయబడుననియు ఊహింపబడుచున్నది. సమితిసంఘమువారు ఇటలీప్రభుత్వమువారి ప్రకటనను, అంగీకరింపరనియు, ఆంక్షలు యింకను అమలు నందుండుననియు ఆ నిర్ణయము యొక్క భావమై యుండును.

తటస్థరాజ్యముల ప్రతినిధుల సమావేశము

జెనీవా, మే 9:—

నేటిదినము జెనీవాలో తటస్థరాజ్యముల ప్రతినిధులు ప్రత్యేకముగ సమావేశమైరి ఈ సమావేశమునకు నార్వే, స్వీడను, హాలండు, స్పెయిను, స్విట్జరులాండు రాజ్యముల ప్రతినిధులు హాజరైరి. ఇటలీ అబిసీనియా యుద్ధమువల్లను, యుద్ధమును ఆపుటకు ఆంక్షల విధానము నిష్ప్రయోజనమగుటను గురించియు ఈ సమావేశమున చర్చ జరిగెను. ఎతియోపియాను సంరక్షించు విషయమున సమితి సంఘమువారు అశక్తులైనను ఇక మీదనైనను సమితి నిర్మాణమును బలపరచి సమితి ప్రతిష్ఠను కాపాడుట అవసరమని ప్రతినిధులు అభిప్రాయము తెలిపినట్లు తెలియుచున్నది. ఈ సమావేశమున ఎట్టి నిర్ణయము గావింపబడలేదు గాని బ్రిటను ఫ్రాన్సు దేశముల ప్రతినిధులు అవలంబింప గల వైఖరిన గుర్తెరిగిన పిమ్మట కార్యవిధానము గురించి నిర్ణయము గావించుకొనవలయునని ప్రతినిధులు అభిప్రాయపడిరి. త్వరలోనే మరల వీరు సమావేశమై సంభాషణలు జరిపెదరు.

అబిసీనియా చక్రవర్తిగ ప్రకటింపబడిన ఇటలీ రాజు.

విక్టరు ఇమాన్యుయలుగారు

అబిసీనియా వైస్రాయిగా నియమింపబడిన జనరలు బాడోగ్లియోగారు

బాల్టికురాజ్యముల ప్రతినిధుల సమావేశము

టాలిను, మే 10:—

నిన్నటిదినము బాల్టికురాజ్యముల ప్రతినిధులు ప్రత్యేక సమావేశము జరిపిరి. ఎస్టోనియా లిథువేనియా, లటేవియారాజ్యముల ప్రతినిధులు ఈ సమావేశమునకు వచ్చిరి. ప్రపంచమున శాంతిని స్థాపించుటకు సమితియే బలమగుసాధనమని తమకు విశ్వాసమున్నదనియు సమితియందలి లోపములను తొలగించుటకై తీసికొను చర్యకు తోడ్పడ తాము సిద్ధముగనున్నట్లు తీర్మానింపబడెను. ఐరోపాఖండమునందలి కొన్ని కొన్ని రాజ్యములను కలిపి ఆయాప్రాంతముల శాంతికి ఈరాజ్యములకు సమష్టిబాధ్యతను కలుగజేయవలయునని సూచింపబడెను.

లండను, మే 9:—

ఈడెనుగారు నేటిదినము సాయంకాలము 7 గంటలకు విమానమున జెనీవాకు ప్రయాణమైరి. అనారోగ్యము చే ఫ్రాండిసుగారు జెనీవాకు రారనియు. పాల్ బాన్‌కోరుగారు ఫ్రాన్సు ప్రతినిధి వర్గమునకు నాయకుడుగ నుండుననియు తెలియుచున్నది.

జెనీవా, మే

ఎతియోపియా రాజ్యము ఇటలీ సామ్రాజ్యమునందు చేర్చినట్లు ఇటలీ ప్రభుత్వమువారు గావించిన ప్రకటనయొక్క ప్రతినిధి బారనుఅలాయిసిగారు రహస్యముగ నేటి దినము సమితి కార్యదర్శి అవెనలుగారి కందజేసిరని తెలియుచున్నది.

చక్రవర్తి ప్రకటన

జెరూసలం మే 10:—

చక్రవర్తిగారు నేటి దినము ఈ క్రింది ప్రకటన గావించిరి:—

అబిసీనియా యుద్ధమున ఇటాలియనులకు విషవాయువులవల్ల విజయము కలిగినది. అబిసీనియనులు విషవాయువుల నెదుర్కొన జాలకపోయిరి. అబిసీనియనులు సమితి సంఘముపై సంపూర్ణమగు విశ్వాసమునుంచి ప్రవర్తించిరి. ఇప్పుడు కూడ ఎతియోపియా సమితి సంఘమున సభ్యురాలుగ నున్నది. ఇటలీని నేరస్థురాలని సమితిసంఘమువారు నిర్ణయించియున్నారు. ఇట్టి పరిస్థితులలో సమితిసంఘమువారు ఎతియోపియాకు న్యాయము కలుగజేయరనే నెన్నటికి నమ్మజాలను. బలవంతుల దౌర్జన్యమునకు అల్పబలముగల రాజ్యములు లొంగిపోకుండునట్లు సమితివారు రక్షించవలయుననియు న్యాయము కలుగజేయవలయుననియు కోరుచున్నాను."

చక్రవర్తి లండను ప్రయాణము

జెరూసలం, మే 10:—

మూడు నాలుగు దినములలో చక్రవర్తిగారు లండనుకు ప్రయాణమయ్యెదరు. కాని చక్రవర్తిని జెరూసలంనందే యుండెదరు. నేటిదినము ఉదయము చక్రవర్తి జెరూసలంనందలి ప్రాచీన ప్రార్థనాలయమునకు వెళ్లి ప్రార్థించిరి. పిమ్మట తన బసకు వచ్చి అచ్చటనుమకూడి యున్న 200 మంది అబిసీనియనుల నుద్బోధించుచు మాట్లాడిరి. "ధైర్యమును వదలకుడని చక్రవర్తిగారు అబిసీనియనులకు చెప్పిరి. చక్రవర్తి ఉద్బోధన అబిసీనియనులను ఆవేశపరుల నొనర్చెను. పలువురు కన్నీరుగార్చిరి.

చక్రవర్తిగారు ప్రస్తుతము లండనుకువచ్చుటవల్ల బ్రిటిష్ ప్రభుత్వమువారి ఇబ్బందులు అధికమగుననియు, సమితిసంఘ సమావేశము ముగియువరకు జెరూసలంనందేయుండుట ఉచితమనియు బ్రిటిష్ ప్రభుత్వమువారు చక్రవర్తికి తెలిపిరనియు అందుచే ప్రస్తుతము వారు లండను ప్రయాణము మానుకొనిరనియు తెలియుచున్నది.

అబిసీనియా వార్తలు

డిరెడార పతనము

జిబౌటి, మే 10:—

జిబౌటి అడిస్ అబాబ రైల్వే మార్గమునందున్న డిరెడావ నగరము ఇటలీ సేనల స్వాధీనమైనదని వార్త వచ్చినది. ఉత్తరమున నుండి వచ్చుచున్న బడోగ్లియో సేనలు దక్షిణమున నుండి వచ్చుచున్న గ్రాజియాని సేనలు డిరెడావలో కలసి కొనిరి. ఈ నగరము ఇటలీ సేనల స్వాధీనమగుటచే రైలు మార్గము ఇటలీ వశమైనదని చెప్పవచ్చును. ఇక మీద అడిస్ అబాబకు సరకులన్నియు రైలు మీద సంపబడును.

అడిస్ అబాబ పరిపాలనపు లేర్పాటులు

అడిస్ అబాబ, మే 9: —

అడిస్ అబాబ నగరమున క్రమముగ పరిపాలనమును స్థాపించుటకు ఇటలీ అధికారులు గట్టి ఏర్పాటులు చేయుచున్నారు. నగరము నాలుగు భాగములుగ విభజింప బడినది. ఒక్కొక్క భాగము నందును 100 మంది సైనికు లుంచబడిరి. వీరు అన్ని ఇండ్లను సోదాచేయుచు బాటికొట్ట బడిన ఆస్తిని స్వాధీన పర్చుకొను చున్నారు, కావున దుండగీండ్రు నగరమున వదలిపోవుచున్నారు. జిల్లాలలో దుండగీండు భయము అధికమగుచున్నది. అడిస్‌అబాబకు కొన్ని మైళ్లదూరమున ఒక ఇటలీ అంబులెన్సుబండి వచ్చుచుండ దుండగీండ్రు ఆబండిని ఎదిరించి డ్రైవరును చంపి బండిని ధ్వంసము చేసిరి. జర్మనీపౌరుని హోటలును ధ్వంసమొనర్చిరి.

అడిస్‌అబాబ నగరమునందలి మహమ్మదాలి స్టోరుకు దుండగీండ్రు ఎదిరించి కొల్లగొట్ట ప్రయత్నించిరిగాని స్టోర్సుయజమాని తమభవనమును పరకులను భద్రముగ కాపాడిరి. నగరమున శాంతిపరిస్థితు లేర్పడుటచే ఆస్టోరునందు వర్తకము అధికముగ జరుగుచున్నది.

ఇటలీగవర్నరు విదేశరాయబారుల కొసగిన సందేశము

అడిస్ అబాబ, మే 9:—

అడిస్ అబాబ వైస్ గవర్నరు కాప్తను అమెల్యా అల్సా మెర్నిగారు విదేశాంగ రాయిబారులకు ఈ క్రింది సందేశ మొసగిరి.

"ఇకమీద విదేశముల రాయబారులు గౌరవనీయులగ విదేశపు పౌరులుగ మాత్రమే ఆదరింపబడెదరు. రాజ్యాంగ వ్యవహారములందు వారికి స్థానముండదు."

ఎతియోపియ సైనికదళములు

అడిస్ అబాబ, మే 9:—

ఎతియోపియనుల సైనికదళముల నేర్పరుచు ఇటలీ అధికారులు తీర్మానించుకొని సైనికులను చేర్చుకొనుచున్నారు.

ఇటలీరాజు అబిసీనియా ప్రయాణము

రోము, మే 10:—

కొన్ని వారములలో అబిసీనియాలో శాంతి పరిస్థితు లేర్పడిన పిమ్మట ఎమాన్యుయలు రాజుగారు అబిసీనియాకు వెళ్లెదరని తెలియుచున్నది. అబిసీనియాకు వెళ్లవలయుననిన ఈఋతువుదగ పోవలయును గాన మసులోనిగారు అబిసీనియా వెళ్లరనియే చెప్పవచ్చును. విదేశములకు పోకుండని మసులోనిగారు శపథము గావించుకొని యున్నారు.

అబిసీనియా రాజ్యమునకు కొత్తవార్సు

జెరూసలం, మే 9:—

క్రీ॥శే॥ మహా నిలిపు చక్రవర్తి సోదరుని కుమారుడును హెయిలిసెలాసిగారి విరోధియు డాగటాబేగారు 120 వేలమంది సైన్యపు కులతో అడిస్‌అబాబనగరముపై దాడిపెడలిరని ఇచ్చటికి వార్తవచ్చినది. వీరు ఇటలీసేనల నోడించి రాజ్యమును స్వాధీనపరచుకొన నుద్దేశించుచున్నారు.

లండనులో భారతరాజకీయసభ

జులయిమాసమున జరుగును

లండను, మే 10:—

ఇండియాను స్వరాజ్యలీగు సభయందు, ఐదవ భారత రాజకీయసభ జులయిమాసమునందు ఇంగ్లాండులో జరుపుటకు నిశ్చయించబడెను. ఇటలీదేశ యూనియను కాంగ్రెసు, కార్మికపక్షోద్యమముల సహకారముతో ఇది జరుగును. బూలాబాయిదేశాయిగారు సభకు హాజరుగుదురు.

(రూటరు)

డార్డనస్ అనువిమానమునకు ప్రమాదము కలుగుట

కలోన్, మే 9:—

పెట్రోలుపైపులు పగిలిపోవుటచే నాలుగు ఇంజనులు కలిగిన "డార్డనస్" అనువిమానము యెర్కిలిలెండ్ వద్ద క్రిందకు దిగవలసివచ్చెను. విమానము లండను, కలోనులకు పయనమై పోవుచున్నది. యిద్దరు వైమానికులు, పదకొండుమంది ప్రయాణీకులు క్రిందకుదిగిరి. ప్రయాణీకులకు యెట్టిఅపాయము కలుగలేదు.

(రూ. ప్ర. తం)

లెఫ్ టినెంట్ కర్నల్ టాబ్యూరో యైజైవాగారికి మరణశిక్ష విధింపబడుట

టోకియో, మే 9:—

యుద్ధ కార్యాలయమునందు ఉద్యోగము చేయుచున్న మేజర్ జనరల్ నాగటాగారిని హత్య గావించిన నేరమునకు లెఫ్టినెంట్ కర్నల్ టాబ్యూరో యైజైవాగారికి మరణశిక్ష విధింపబడెను. (రూ. ప్ర. తం)

ఈజిప్టులో నాహాసుగారి మంత్రివర్గం

అందరు మంత్రులు క్రొత్తవారే

కైరో, మే 10:—

క్రొత్త పరిపాలకవర్గము నియమింపబడుటచే ఆచారము ప్రకారము ప్రధాని అలీపాషాగారు తమ మంత్రివర్గము అంతట రాజీనామాలను దాఖలు చేసిరి.

వాఫ్‌దుపక్షనాయకులగు నాహాసుపాషాగారు పూర్తిగ తమ పార్టీవారేగల మంత్రివర్గము నేర్పరచిరి.

నాహాసుపాషాగారు:—ప్రధానమంత్రి దేశీయయాంగమంత్రి.

మెక్రాంబీడుగారు:—ఆర్థికమంత్రి.

వసీఫ్‌గలీపాషాగారు: —విదేశాంగమంత్రి.

అబ్దుల్‌గోమాగారు:—వాణిజ్యశాఖా మంత్రి.

జనరలు అలీఫమీపాషాగారు:— యుద్ధశాఖా మంత్రి, నౌకాశాఖా మంత్రి.

మహమ్మదు నూక్రాషిగారు:—రహదారిమార్గములశాఖ మంత్రి.

పాలస్తయినులో ఈజిప్టుసేనలు

నేడు విమానములపై ప్రథమజట్టు పాలస్తయినునకు బోయినవి. ఇంకను బోవుటకు మరికొన్ని సేనలు సిద్ధముగ నున్నవి.

జెరూసలెం, మే 10:—

ఈజిప్టునుండి రాయలు స్కాట్సు ఫసిలీయర్సు బటాలియను సేన లిడా చేరెను. (రూటరు)

స్పెయిను క్రొత్త అధ్యక్షుడు

మాన్యులు అజీనాగారు ఎన్నుకొనబడిరి

మాడ్రిడు, మే 10:—

మాన్యులు అజీనాగారు, స్పెయిను రిపబ్లికు అధ్యక్షుడుగ అతివాదపక్షము లన్నిటిసహాయమున ఎన్నుకొనబడిరి. కార్టిసు సభయందు మొత్తము 911 వోట్లలో 753 వోట్లు వీరికి వచ్చెను. (రూటరు స్పెషలు)

క్యూబానౌకాదళాధికారికి అపాయము

హవానా, మే 10:—

మేజరు గోంజలాసుగారు, క్యూబా నౌకాదళము ప్రధానాధికారి, రాజకీయశత్రుల కుట్రకు వశమయి చాల అపాయము చెందెను. నా రొక పార్సెలు విస్ఫుటంచెడగ అదిప్రేలి అతినిలట కొంతభాగమును నాశనముచేసెను. రెండుకండ్లు చేతులు కాలిపోయినవి. ఇంకను బ్రతికియున్నాడు.

(రూటరు)

జర్మనుపత్రికల విమర్శ

బెర్లిను, మే 8:—

బ్రిటిషు ప్రశ్నావళి ఆకస్మికముగ వెలువడి జర్మనికి ఆశ్చర్యము కలుగజేసినదనియు, ప్రశ్నల ధోరణి బాగులేదనియు జర్మను పత్రికలు తీవ్రముగ విమర్శించుచున్నవి.

జర్మను ప్రభుత్వము ఈలీగ సహాయముగ స్వయముగ గొయ్యిత్రవ్వుకొని అందు పడజాలదని ఫ్రాంసఫర్టను టిలంసపత్రిక వ్రాయుచున్నది. ప్రశ్నలు జర్మనీని చీకటిగోతిలోనికి దింపుచున్న వనెను. ప్రశ్నలు చాల చిక్కులుగ నున్నవి. వ్యాఖ్యానము లేది జర్మనుదేశీయులకర్థముకావని నేరోకపత్రిక వ్రాసెను. (రూటరు(

క్రీ॥ శే॥ పి. వి. దాస్‌గారు

వేలు పిక్చర్సు లిమిటెడ్ డైరెక్టరు

మద్రాసు, మే 11:—

మద్రాసు వేలుపిక్చర్సు లిమిటెడు డైరెక్టరును మచిలీపట్టణ వాస్తవ్యులును నగు శ్రీ పి. వి. దాస్‌గారు నిన్న 10-వ తేదీ ఆదివారము ఉదయము 4-30 గంటలకు తేనాంపేటయందు వేలు పిక్చర్సు కంపెనీ స్టూడియో కెదురుగా నుండు తన స్వగృహమున స్వర్గస్థులైరని తెలియజేయుటకు చింతిల్లు చున్నారము చనిపోయినపుడు వారికి 46 యేండ్ల వయస్సు ఉండును. క్రీ॥ శే॥ దాసుగారు కృష్ణజిల్లా మచిలీపట్టణమున బర్మా షెల్ కంపెనీ ఏజెంటుగను, గొప్పవర్తకుడుగ, భూస్వామిగ నుండి, మునిసిపలు కౌన్సిలరు, జిల్లాబోర్డు సభ్యత్వపదవులను నలంకరించియుండిరి. మచిలీపట్టణములో వీరు మినైర్వా టాకీయును, రేపల్లె యందు శ్రీకృష్ణ టాకీ భవనమును స్థాపించి వాటిని నిర్వహించిరి.

1933 సం. శ్రీదాసుగారు శ్రీ యం. టి. రాజన్‌గారితో కలిసి, మద్రాసులో వేలుపిక్చర్సు కంపెనీని స్థాపించి దాని డైరెక్టరుగ కంపెనీని కొలదికాలములోనే అభివృద్ధిలోనికి తెచ్చిరి. "సీతాకల్యాణము" "కృష్ణలీలల" వంటి ఉత్తమ టాకీచిత్రములు కంపెనివారిచే తయారుచేయబడెను. శవము అంత్యక్రియలు నిన్న సాయం 6 Koll జరిగెను. పి. వి. దాసుగారు తన భార్యను 7గురు బిడ్డలను అనేకమంది బంధుమిత్రులను దుఃఖమున ముంచి దివంగతులైరి.

ఒరిస్సా ఎన్నికలు

1937 జనవరి!

ఒరిస్సా కాన్సిలు సమావేశము

పూరీ, మే 10:—

ఒరిస్సా శాసనసభ లేక ఎన్నికలసువరకు గవర్నరు తాను నియమించిన సలహాసంఘముతోనే పరిపాలన జరుపును. ఆసలహాసంఘ సమావేశము మరల నిన్న జరిగెను. 1936-37 ఆదాయవ్యయ అంచనాలప్రైచర్చ అనుకొన్నంతత్వరలో పూర్తియయ్యెను. అందువలన మంగళవారమునాడు చర్చకు వచ్చునట్లు కౌన్సిలధ్యక్షులగు గవర్నరుగారిచే నిర్ణయింపబడినతీర్మానములు సోమవారము నాడే చర్చకు రాగలవు. అవి ఏవన:—

1. ఒటోనియమియర్ నివేదికను గురించిన తీర్మానము.

2. కటక్ మ్యునిసిపాలిటీని మరల ఏర్పాటు చేయు తీర్మానము.

3. రోడ్ల అభివృద్ధికై ఇండియాప్రభుత్వము పెట్రోల్‌పన్ను ఆదాయములోని ఒకసుపాలును, రోడ్ల అభివృద్ధి మొదలగు విషయముల సలహాయిచ్చు రాష్ట్రీయ బోర్డు నియమిత మగువరకు వెచ్చింపరాదను తీర్మానము.

పైతీర్మానము లైనతరువాత,ఒరిస్సాలో క్రొత్త రాజ్యాంగ విధానము పూర్తిగా వర్తింపని ప్రదేశముల పరిపాలనము గురించిన తీర్మానము చర్చకు వచ్చును.

ఎన్నికల తేది

ఒరిస్సా శాసనసభలకు ఎన్నికలు 1937 జనవరిలో జరుగునని కౌన్సిలు సభ్యులగు గోదావరిమిశ్రగారిప్రశ్నకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బదులు చెప్పెను. వోటర్ల పట్టిక పూర్తిగా 1936 నవంబరునకు తయారగును.

రాష్ట్రకేంద్రమునకు స్థలము నిర్ణయించుకమిటీ ఈ జూనులెలలో నివేదిక సమర్పించునని గోదావరి మిశ్రగారి మరియొక్క ప్రశ్నకు ప్రభుత్వ కార్యదర్శి బదులు చెప్పెను. (అ. ప్రె.)

వడగాలివలన మరణము

ఇద్దరు చిదవాండ్రు చనిపోవుట

క్రొత్త ఢిల్లీ, మే 9:—

వైజాం ఉద్దీన్ స్టేషన్ దగ్గర ఇద్దరు యువకులు చీదవాండ్రు చనిపోయిరి. వీరి ఎవరో ఇంకా గుర్తించ లేదు. వైద్యపరీక్ష వలన వీరు వడదెబ్బ తగిలి చనిపోయి నట్లు తెలియుచున్నది.

పంజాబు రిపైర్డుమేజస్ట్రేటు రాయిబాహెదూర్ సంతోషగారు వడదెబ్బ తగిలి చనిపోయిరి. వీరి అంత్యక్రియలు నిన్న జరిగినవి. (అ. ప్రె.)

ప్రజాశక్తిని విజృంభింపజేయుడు

నిర్బంధవిధాన నిరోధమున కొకటే మార్గము

నాయకులహెచ్చరిక

సుభాషచంద్రబోసుగారి నిర్బంధమును ఖండింపుట

కీ. శే. డా॥ అన్సారీగారి మరణమునకు విచారము

మదరాసు, మే 11:—

సుభాష చంద్రబోసుగారిని నిష్కారణముగ నిర్బంధించి, విచారణయైనను లేపండ కారాగార మందు నుంచినందుటకుగాను ప్రభుత్వ చర్యను నిరసించుటకు నిన్న సాయంకాలము తిరువల్లిక్కేణి సముద్రతీరమున గొప్ప బహిరంగసభ యేర్పరుపబడెను. శ్రీయుత ఎస్. సత్యమూర్తిగారు అధ్యక్షత వహించిరి. శ్రీయుత వి. రామదాసుపంతులు, ప్రకాశంపంతులుగార్లు మొదలగు కాంగ్రెసు ప్రముఖులు పల్వురాదభయం దుపన్యసించుచు, ప్రభుత్వ చర్యను తీవ్రముగ ఖండించి, అట్టి అకృత్యములు జరుగకుండ జేయుటకు ప్రజాశక్తిని అభివృద్ధిపరుపవలె నని హెచ్చరించిరి.

శ్రీయుత సుభాషబోసుగారి నిర్బంధమును నిరసించుచును, డాక్టరు యం. ఎ. అన్సారీగారి ఆకస్మిక మరణమునకు సంతాపమును వెలిబుచ్చుచు తీర్మానములు గావింపబడెను.

అధ్యక్షులు

సత్యమూర్తిగారధ్యక్షత వహించుచు, భారతదేశభక్తాగ్రగణ్యులలో నొకరును వంగరాష్ట్ర కాంగ్రెసు నాయకులును అగు శ్రీయుత సుభాష చంద్రబోసుగారి నిర్బంధమును నిరసించుటకు నేను దిశయం దంతటను ప్రజలు బహిరంగ సభల జరిపి ప్రభుత్వచర్యను ఖండింపవలె నని భారత జాతీయ మహాసభాధ్యక్షులు గావించిన యుత్తరువు ననుసరించి ఈ సభ ఏర్పరుపబడెనని దెలిపిరి. కాని ఆ విషయమును గురించి ప్రసంగింపక పూర్వము, మరియొక విచారకరమగు విషయమును నిజేదింపవలసి యున్నదని నుడిరిరి.

41 వ భారత జాతీయ మహాసభాధ్యక్షులును భారత జాతీయ నాయకులను అగు డాక్టరు ఎం. ఎ. అన్సారీగారు, రైలులో ప్రయాణ మొనర్చుచు ఆకస్మికముగ నుండె ఆగిపోయి, పరమపదించిరని తెలియవచ్చెను. అన్సారీగారు, గొప్పజాతీయవాది. హిందువులును, మహమ్మదీయులునుగూడ వీరిని చాల గౌరవభావముతో సన్మానించుచున్నారు. అన్సారీగారు, లేమవృత్తిని దేహారోగ్యమునుగూడ వదలి కాంగ్రెసు ఆదేశానుసారము, శాసనోల్లంఘనోద్యమమున షిల్లాంగి కారాగారవాసమునను భవించిన వీరుడు. అట్టి భారతదేశభక్తుని అకాల ఆకస్మిక మరణముచే గలిగిన గాఢసంతాపమును వెల్లడించుట ఈ సభవారి ప్రథమ కర్తవ్యము. అని సత్యమూర్తి గారు నుడిరిరి.

పిమ్మట సభ్యు లెల్లరును భక్తిపూర్వముగ లేచి నిలిచి, అన్సారీగారి మరణమునకు విచారమును ప్రకటించుతీర్మానము నామోదించిరి.

సుభాషచంద్రబోసుగారి నిర్బంధమును గురించి అగ్రాసనుడు ప్రసంగించుచు, అధికారవర్గమువారు సుభాషచంద్రబోసును వెంటాడి కారాగారవాసమునకు గురిచేయబడిరని పల్కిరి. అధికారవర్గమువారి నెక్కడ పర్యాయములు వీనలు కోరుక్రింద కేసులు పెట్టి కారాగారశిక్షలకు గురిచేసిరి. తుదకు వారిపై రుజువుచేయగల నేరములు లేకపోవుటచే, 1818 సంవత్సరపు క్రింద, నేరారోపణగాని విచారణగాని లేకయే నిర్బంధమునందుంచిరి. పలుసంవత్సరము లతడట్టి కారాగారవాసముచే శరీరారోగ్యమును గోల్పోయి, ప్రాణాపాయస్థితిలోనున్నవు, వైద్యసహాయార్థము దేశాంతరము చనుటకు వదలి పెట్టెడి మనిరి. సుభాషచంద్రబోసుగారి ప్రకారము, విడుదల నందు పాశాత్యదేశములు కరిగి, తన యారోగ్య మించుక అభివృద్ధి పొందిన దని భావించి, స్వదేశమునకు వచ్చుచుండగా గతి మాసమున, అతడు బొంబాయి రేవు నందు దిగకపూర్వమే స్టీమరులోనికి రిగి, అచటనే అరెస్టుచేసి తెచ్చి కారాగారమునం దుంచిరి. సుభాషచంద్రబోసుగారు నేరస్థులనిగాని, ఉపద్రవకరుడు గానిసాత్యమున్నచో, ప్రభుత్వమువారు, ఇండియన్ పీనలు కోడుక్రింద నాలినిపై కేసు పెట్టవలను. అంతియగాని, వ్యాయస్థానమున విచారణయైనను లేకుండ ప్రజానాయకుల నీ విధముగ కారాగారశిక్షలకు గురిచేయుటకంటె అన్యాయకమగు కార్యమింకొకటిలేదు.-అని అగ్రాసనుడు నుడివెను.

సుభాషచంద్రబోసుగారిని నిర్బంధించి, విచారణలేకుండ కారాగారవాసమునం దుంచినందులకు ప్రభుత్వ చర్యను నిరసించుచు, బోసుగారికి తమ ఆనురాగమును వెల్లడించుచు, కె. భాష్యం గారొక తీర్మానము నుపపాదించిరి. విచారణ లేకుండగనే ఇంకను వేలకొలది భారతీయులను కారాగారమునం దుంచి యు వారిపై త్రికలకుట్రదారవు శిక్షలు విధించి వాస్తవంగ నేరములు నోనర్చియు, పాశాత్య భారత స్వాతంత్ర్యకుల నిర్మూలించుచు ప్రభుత్వము వారొనర్చుచున్న చర్యలనుగూడ నీతీర్మానమున ఖండింపబడెను.

శ్రీయుత భీమవరపు రామజాసు పంతులుగారు తీర్మానమును బలపరచుచు సుభాషచంద్రబోసువారి అక్రమ నిర్బంధమునకు, భారతదేశ మంతయు నాక్రోశించుచున్న దినమున, భారత జాతీయనాయకులలో సుప్రసిద్ధులగు అన్సారీగారు అకాల ఆకస్మిక మరణమునకు గురియగుట, భారతదేశీయుల దురదృష్ట మని పల్కిరి.

భారతజాతీయ స్వాతంత్ర్యముకొరకు పోరాడుచున్న వీరవరులలో కొందరీవిధముగ, కాలగతికి సరియగునుండ, మరికొందరిని ప్రభుత్వమువారు కారాగారములయందు బంధించి వైచుచున్నారు. సుభాషచంద్ర బోసుగారు ధైర్యసాహస సంపన్నుడను నాయకుడు. కార్యనిర్వహణ దక్షుడు. అతనిజీవితమంతయు, భారతస్వాతంత్ర్య పీఠమునకర్పింపబడెను. వంగరాష్ట్రమునందు, గొప్ప సంపన్నకుటుంబమునం దుద్భవించి సుభాషచంద్రబోసుగా రాంగ్ల దేశమున విద్యనభ్యసించి ఐ. సి. యస్. పరీక్షయందు, ప్రశంసా పాత్రముగ నుత్తీర్ణులై, భారతదేశమున కరుదెంచి, ప్రభుత్వోద్యోగమునందు చేరి సమర్థుడని పేరు గాంచెను. మహాత్ముడు సహాయ నిరాకరణోద్యమ శంఖమును పూరించినతోడనే, భారత స్వాతంత్ర్య సేవయే తన కర్తవ్యమని భావించి, ప్రభుత్వోద్యోగమునకు రాజీనామాయొసగి కాంగ్రెసుల్లోచేరి చిత్తరంజనదాసుగారికి కుడిభుజముగ పనికేయుచు, వంగరాష్ట్రమున స్వాతంత్ర్యోద్యమమునకు నాయకు డయ్యెను.

కలకత్తా కార్పొరేషను ప్రధాన కార్యనిర్వహణాధికారిగనుండి వీరు గావించిన పని సుప్రసిద్ధము. తరువాత కలకత్తా మేయరుపదవికి ఎన్నుకొనబడెను. ప్రభుత్వమువారంతట నాతనిని నిర్బంధించి, విచారణగాని న్యాయస్థానములలో శిక్షగాని లేకుండగనే కారాగారము నిందుంచిరి,

బోసుగారి సందర్భమున ప్రభుత్వము వారొనర్చినదేమనగ కేవల మక్రమము. బోసుగారికి విప్లవకారులతో సంబంధము గలదని ప్రభుత్వమువారు గావించు ఆరోపణ కేవలము ముమ్మక్కమైనది, బోసుగా రెవిధమున నేరము గావింపలేదు. ప్రభుత్వమువారిచే, విచారణలేకుండ కారాగార వాసములకు గురిచేయబడి, కొంతకాలమునకు వదలిపెట్టబడిన స్వాతంత్ర్యప్రియులగు యువకులలో కొందరు జీవనాధారము లేక అల్లాడుచుండగా, వారికి కలకత్తా కార్పొరేషనునందు ఉద్యోగములనొసగుటా కక్కటే బోసుగారు గావించిన ఘోరనేరము! అట్టివారిలో మరికొందరకు మునిసిపలు కంట్రాక్టుల నొసగెను. దీనినిబట్టి, బోసుగారికిని; విప్లవకారులకును సంబంధము గలదని ప్రభుత్వమువారను మానించిరి. బోసుగారికి విప్లవకారులతో సంబంధము గలదనుట కేవలమసత్యము, సంబంధమే యున్నచో, వేలకొలది గూఢచారులుగల భారత ప్రభుత్వమువారికి, సాక్ష్యము సంపాదించుట కష్టముగాదు.

సుభాషచంద్ర బోసుగారి నిర్బంధము యందరిచ్చకముగ జరిగినదిగాదు. భారత ప్రభుత్వమువారు, పట్టుదలతో బుద్ధిపూర్వకముగ సాగించుచున్న భయంకర నిర్బంధవిధాన జనితమగువిపర్యయములలో నిదియొకటి. భారత స్వాతంత్ర్యోద్యమము నణగనుటకు, భారత ప్రభుత్వమువారు తమ శస్త్రాగారమున నెన్నియో నిర్బంధచట్టముల నేకరించి యుంచిన ఈ నిర్బంధచట్టముల నన్నిటిని రద్దుచేయించి నిర్మూలనమొనర్చినగాని, అధికారవర్గమువారి నిర్బంధ విధానాపేక్ష తొలగదు. అంతవరకును, దేశభక్తులకు కారాగార హింసలు దప్పవు.

దేశభక్తితోబాటు కారాగారవాసమూ అధికమగుచుండును. శాంతిధర్మముల కాపాడుటకుగాను తాము, నిర్బంధవిధానము నవలంబించుచున్నామని ప్రభుత్వమువారు ప్రకటించుచున్నారు. నేను అబిసీనియాప్రజలను విషవాయువులచే మారణహోమ మొనర్చి వారి స్వాతంత్ర్యమును చూరగొనిన మస్సులోని గూడ ఈవిధముగనే ప్రకటించుచున్నాడు. ఉభయులకును ఏవిధమగు భేదమునులేదు. బ్రిటిష్ ప్రభుత్వమువారు భారతదేశమున నవలంబించుచున్న పద్ధతులనే, మసులోనీ అబిసీనియాయం దవలంబించుచుండెను.

ఉపన్యాసకులింకను ప్రసంగించుచు, ఐ. సి. ఎస్. ఉక్కుచట్టము" వారి అవాహాలకి విధముగ బలియయ్యెనని పల్కిరి. నూతన రాజ్యప్రతినిధి యగు లిన్‌లిత్గో ప్రభువుగారు ఈదేశమునందలి పరువులపై గన్పరచు యభిమానమును ప్రజలపై గనుపరుప గలిగిన చాసందుదనిరి. ప్రజాక్షేమమును గోరుచో ఇచ్చివుగాని, నిర్బంధ విధానమును వెంటనే రద్దు చేయించవలెను. ఆవిధముగ కార్యరూపమున ప్రకటితము గావంతవరకు, క్రొత్తరాజప్రతినిధిగారి అభిమానమునందు ప్రజలకు విశ్వాసము గలుగజాలదు.

రామదాసు పంతులుగారు ముగించుచు, అధికారవర్గమువారిని సరి మనుమార్గమునకు తిప్పకొను సాధనము ప్రజల చేతులయందే యున్నదనిరి. ప్రజలు తమశక్తిని దెలిసికొని, దానిని సరిగ నియోగించుచో, అధికారవర్గము లొంగక తప్పదు. భారత జాతీయ మహాసభవారు ప్రజాస్వాతంత్ర్యము కొరకు పోరాడుచున్నారు. ప్రజలలో ప్రతివారును, కాంగ్రెసు నందుచేరి రాబోవు ఎన్నికలలో కాంగ్రెసును బలపరుపవలెను. అని రామదాసు పంతులుగారు నుడివిరి.

కె. సతానం, వి. చక్కరై, ఎం. ఎస్. సుబ్రహ్మణ్యయ్యరు, పి. ఎం. ఆదికేశవులు నాయకరుగార్లు తీర్మానమును బలపరచిరి.

ప్రకాశం పంతులుగారు

ఆంధ్రరాష్ట్రీయ సంఘాధ్యక్షులను శ్రీయుత టి. ప్రకాశంపంతులుగారు ప్రసంగించును, ఏ వ్యక్తినిగాని, అతడొనర్చిన నేరమేమిటో దెలుపకుండ, కోర్టులో విచారణలేకుండ శిక్షలేకుండ కాలపరిమితి లేకుండ తీసుకొనివెళ్లి కారాగారమున నుంచుటకంటె విపరీతమగుచర్య మరియొకటి యుండదనిరి. సుభాషబోసుగారు, లక్నోయందు జరగు జాతీయమహాసభకు హాజరగుటకు వచ్చునుండెను. అతడింకను స్టీమరుదిగనే లేదు. దేశమున కాలుపెట్టలేదు. అప్పుడే నిర్బంధించి తీసుకొని వెళ్లిరి. జాతీయమహాసభకు హాజరగుటకుద్దేశించుటతప్ప, బోసుగారొనర్చిన నేరమెద్దియు గన్పింపదు.

ప్రజలు కొంచెము మందముగనున్నపుడు అధికారవర్గమువారేవో యిట్టి తెలివితక్కువ చర్యలు గావించి, ప్రజలలో యుత్రేకమును గలిగించి, రోషమెత్తించి మాంచ్యమును పారద్రోలుచుందురు. దేశమున శాసనోల్లంఘనోద్యమము విరమింపబడి కాంగ్రెసు, రాజ్యాంగసభల ప్రవేశించి "చట్టసమ్మతమగు ఆందోళనపద్ధతులకు దిగుచున్నసమయమున, కాంగ్రెసు ప్రముఖుల నిరిధముగ అక్రమముగ నిర్బంధించుటకంటె తెలివితక్కువ పని యుండదు. నాయకుడైనవాని నొకనిని ఖయిదులో నుంచినచో ప్రజలందరనుగూడ కారాగారమందుంచిరనియే అర్థము. సుభాషచంద్రబోసుగారిని కారాగారమునందుంచి మిమ్మందరనుగూడ నిర్బంధమునందుంచితిమని ప్రజలకు ప్రకటించుచున్నారు. ఇట్టిస్థితిలో మనకేమాత్రమైన వివేకము, ఆత్మగౌరవము వున్నచో, ప్రజలలో ధైర్యసాహసములను పెంపొందించుకొని, కారాగార కవాటముల భేదించుకొని బోసుగారిని విడిపించుకొని రావలెను. అట్టి స్థితి అచిరకాలములోనే రానున్నది. బ్రిటిషు ప్రభుత్వమువారును వారికి బాసటలయైనిలచియున్నవారును, పశ్చాత్తాపపడవలసిన సమయము చాల సమీపముననే యున్నది.

ప్రకాశం పంతులుగారింకను ప్రసంగించుచు బ్రిటిషు ప్రభుత్వమువారికి ధైర్యమున్నచో, ప్రపంచశాంతిని భంగపరచుచున్నందులకు ముసులోని, హిట్లరులను నిర్బంధమునందుంచుటకుప్రయత్నింపవలెనుగాని, శాంతిపరులను బోసుగారిని గాచవిరి. ముసులోనీ, బ్రిటిషు ప్రభుత్వమును బహిరంగముగ సవాలు చేసెను. కాని అతని నెదుర్కొనుటకు బ్రిటిషు ప్రభుత్వము వారికి ధైర్యము చాలకయూరకొనవలసివచ్చెను. ముసులోనీ గావించిన సరాభవము దుర్భరమైనదని అంగీకరించి బాల్డ్విను గారు సహించి యూరకొనిరేగాని దుర్నిరాత్యమును ఇంతశక్తిని ఎదుర్కొనజాలకపోయిరి, భారతీయులుగూడ అట్టి అమోఘమగు ప్రజాశక్తిని పెంపొందించుకొనవలెను. సుభాషచంద్ర బోసుగారి కారాగారవాసమునకు తాను విచారించుట లేదనిరి. వారు జాతీయ మహాసభకువచ్చి చర్చలలో పాల్గొనుటవలన చేయుదానికంటె, నిర్బంధములకు గురియై అంతకంటె నెన్నిమడుగు లధికముగ ప్రజల హృదయముల చలింపజేయుచున్నది, ప్రభుత్వమువారి అక్రమచర్యలకు ప్రజలలోగలిగిన రోషమును, కార్యరూపమున గన్పరుపవలెను. అప్పటికిగాని అధికారవర్గమువారు కండ్లు తెరువరు. అని ప్రకాశం పంతులుగారు పల్కిరి.

పిమ్మట తీర్మాన మేకగ్రీవముగ నామోదింపబడెను.

కీ. శే. డాక్టరు అన్సారీగారు

న్యాయస్థానవార్తలు

సమ్మెకేసు

నిందితులకు శిక్షలు

మద్రాసు, మే 11:—

తంబుచెట్టిక్షిధిలో ఆంధ్రపత్రికా కార్యాలయములోనికి పనివారినిబోకుండ అడ్డగించి అల్లరి చేసిరను నేరమునకై మద్రాసు సిటీపోలీసు ఆక్టు 75-వ శెక్షనుప్రకారము నేరముమోపబడినకేసులో ఆనరీ ప్రసిడెన్సీ మేజిస్ట్రేటును పరుసరామ మొదల్యారుగారు కె. సత్యనారాయణగారికితప్ప మిగత తొమ్మిదినుండి నిందితుల కొక్కొక్కరికి 25 రూపాయల జరిమానా విధించి, చెల్లించనిపక్షమున ఒకవారము ఖైదనుభవింపవలెనని నిర్ణయించిరి. నిందితులు జరిమానా చెల్లించుటకు నిరాకరించిరి.

బుచ్చిబాబు, హరిసింగు డి. వి. నాథన్, మాణిక్యమొదల్యారు, టి. జి. శడగోపాల్‌గార్లు (వీరు అచ్చుపనివారి యూనియనులో సభ్యులు) అంతరము 3 నెలల పాటు సద్వర్తనమునకు పూచీ యొసగవలెనని నిర్ణయించిరి.

నిందితులపేర్లు

బుచ్చిబాబు, హరిసింగు, డి. వి. నాథన్, మాణిక్యమొదల్యారు, ఎస్. సోమేశ్వరరావు, వెంకటప్ప, టి. జి. శడగోపాల్, మోహనరంగనాయుడు, చిట్టిబాబు, కె. సత్యనారాయణగార్లు.

కె. సత్యనారాయణగారిపై మరియొక కేసు గలదు. ఆకేసు విచారణకు తరువాత జరుగును.

మోహనరంగనాయుడు, చిట్టిబాబునాయుడు గార్లుచేరి రు 25 జరిమానా చెల్లించి విడుదల అయిరి.

* * * *

సద్వర్తనకు పూచీ

హిందీ ప్రచారక సంఘము తరపు ఏజంటు నని బొంకుచు చందాలు వసూలు చేయుచున్న ఎన్. వి. గోపాలయ్యంగారిని ఏడాదివరకు సద్వర్తనకు 100 రూపాయల పూచీకత్తు మరియొక 100 రూపాయల పూచీకత్తు ఒసగవలెనని ట్రిప్లికేన్ మేజిస్ట్రేటు తీర్పు చెప్పిరి.

దేవార్సు కాలేజి

ఆఫ్ కామర్సు

DAVAR'S COLLEGE OF COMMERCE

(Established 36 Years)

INDIA'S FUTURE DEPENDS ON EXPERT SALES-MANAGEMENT, BANKING, INSURANCE, COMMERCE AND JOINT STOCK COMPANY EXPANSION.

ASPIRING STUDENTS OF COMMERCE SHOULD therefore give all attention to the study of SPECIALISED COURSES such as SALES MANAGERSHIP (A.I.S.M.A.) BANK OFFICERS (C.A.I.B.); INSURANCE MANAGERS (A.C.I.I.); COMPANY SECRETARIES (F.I.S.A.); & GENERAL COMMERCE COURSE (L.C.C. D.COM. (I.M.C.) for which there is an unlimited FIELD and SPECIALISED ACCOUNTANCY (R.A., A.A.I.A.) may wherever desirable be tacked in as additional Course, as that profession is overcrowded.

TUITION THROUGH POST A SPECIAL FEATURE.

Consult PRINCIPAL DAVAR or apply for Prospectus giving details.

80, Esplanade Road, BOMBAY.

వ్యాయామక్రీడలు

భారతీయులకును సామర్సెట్టుజట్టుకును పోటీ

—(:)—

సామర్సెట్టుజట్టు 496 పరుగులు చేయుట

లండను, మే 9:—

భారతీయ క్రికెటుజట్టుకును సామర్సెట్టుజట్టుకును నేడు ప్రారంభమైన పోటీలో సామర్సెట్టు జట్టు మొదట ఆడి 1 వ ఇన్నింగులో 496 పరువుల గావించిరి. గిండ్లెకర్‌గారు అద్భుతముగ ఆడి 103 పరువుల జేసిరి.

భారతీయులు తమ 1 వ ఇన్నింగును ప్రారంభించి ఆట ముగిసినపుడు ఎవరూ అవుటుగాక 24 పరుగుల జేసి యుండిరి. హిండ్లేకరు 8, ముస్టాక్ ఆలీ 16 పరుగులతో ఆడుచున్నారు.

(యూఐరు)

* * * *

విల్లింగ్డన్ కప్ హాకీ పందెములు

సెమిఫైనల్సు డ్రా యగుట

మదరాసు, మే 11:—

యస్. ఐ. ఏ. ఏ. వారి యాజమాన్యమున జరుగుచున్న పై పందెములలో రెండవ సెమిఫైనల్సు పోటీ మొన్న సాయంకాలము మెడికలు జట్టుకును ఆంగ్లో-హైందవుల జట్టుకును జరిగెను. పోటీ డ్రాతో ముగిసెను. మొదటి 20 నిమిషములలో మెడికలు జట్టువారు 2 గోలులు వేసి పైచేయిగా నుండినను, ఆంగ్లో-హైందవుల ఫార్వర్డులు మిక్కిలి పట్టుదలతో తమ సామర్థ్యము కొలదిని ఆడి 2 గోలులువేసి సమానులైరి. ఆట అంతగా ఆకర్షణీయముగ నుండలేదు.

* * * *

ఉదకమండలములో టెన్నిసు పందెములు

ప్రారంభపోటీ

ఉదకమండలము, మే 11:—

లాలీ ఇన్‌స్టిట్యూటు టెన్నిసు పందెములు పెక్కండ్రు ప్రేక్షకులెదుట గత శుక్రవారము ప్రారంభమాయెను ఉత్తరదేశపు టెన్నిసు యోధులెవరునూ పోటీచేయక పోయినను, యస్. కృష్ణస్వామి, రామ్మాడుగాజా, పిఠాపురంయువరాజు, వై. ఆర్. సర్దార్ మొదలగు ప్రఖ్యాత యోధులే పందెములందు పోటీ జేసియున్నారు. మొదటిరోజున మూడుపోటీలు మరుసటి రోజు రెండుపోటీలు ఫలితములు నిర్ణయింపబడెను.

ఫలితములు

పురుషుల సింగిల్సు:- యస్. శివస్వామిగారు కే. గోవిందనుగారిని ఓడించిరి. 6-4; 6-4. డి. పూర్ణచంద్రరావుగారు, డి. వి. వి. కృష్ణమూర్తి గారిని ఓడించిరి. 6-2; 6-2. రామచంద్రన్ గారు సంబంధం గారిని ఓడించిరి. 6-4; 6-2 పురుషుల డబుల్సు సంబంధం, స్వామినాథన్‌గార్లు (డబ్ల్యూ. ఓ) సి. కె. విజయరాఘవన్, భాస్కోజిరావు గార్లు.

రఘునాథన్ జట్టు లారీ జట్టును ఓడించిరి. 7-5; 6-3. (స్వ. వి.)

కట్టెల మార్కెటులో అగ్నిప్రమాదము

ముగ్గురు మంటలో కాలిపోవుట

క్రొత్తఢిల్లీ, మే 11:—

7 తేదిని హోలీ పేటలో అగ్నిప్రమాదము సంభవించినది. ఇంచుమించుగా పేట అంతా కాలిపోయెను. అప్పుడు గాయపడిన కూలీల గాయములు ఇంకా నయముకాలేదు. నేను వేకువజామున 3-30 గంటలకు క్రొత్తఢిల్లీ సమీపమునందున్న మోతీయకందులోని కట్టెలమార్కెటులో మరల అగ్నిప్రమాదము సంప్రాప్తమైనది. ముగ్గురు మనుష్యులు మంటలో నిలువున కాలిపోయిరి. నుంబనార్పు యంత్రములను పనిచేయించిన వారిలో కొందరికి గాయములు తగిలినవి మంట స్వాధీనము కాలేదు. పాత, క్రొత్తఢిల్లీలలోని ఫైరింజన్ బ్రిగేడు ఉద్యోగులు తమ శక్తివంచనలేకుండా అంటాలు పడుచున్నారు. ఒక కట్టెల అంగడినుండి వేరొక అంగడికి మంట గంతులు వైచినట్లుండెను. ప్రమాదమునకు కారణము తెలియలేదు.

అజ్మీర్ గేటుదగ్గర కట్టెల మార్కెటు ఉండగా, 15 సంవత్సరాల క్రితము అగ్నిప్రమాదము సంభవించి మూడుదినములవరకు మంట చల్లారలేదు. రెండు సంవత్సరాల క్రితము ఈ కట్టెల మార్కెటును మోతీఝున్నుకు మార్చిరి. (అ. ప్రె.)

అనుమతి లేకుండ ఇంటినుండి బైటికి వెళ్లినందున శిక్ష

కలకత్తా, మే 9:—

నిషేధపు టుత్తరువు ఉల్లంఘించి అనుమతి లేకుండా సమీప గ్రామములోని జాతరను చూచుటకై ఒకరాత్రి వెళ్లిన నేరమునకు శిశిరకుమారఘోష్, నిత చంద్రదాసు గుప్తులకు చెరి ఒక 1 సంవత్సరకాలము శిక్షవిధించిరి.

(అ. ప్రె. స్వ.)

స్థానికవార్తలు

చెన్నపురియందు దీపములు వెలిగించువేళ

తేదీ 12 వ తేదీ సాయం. 6-57 గం.
13 వ తేది సాయం. 6-57 గం.

మద్రాసు కార్పొరేషను రేడియోసంగీతము

తేదీ 12 వ తేదీ సాయంకాలము 5-30 గంటలకు శ్రీ వి. సుబ్రహ్మణ్యఅయ్యంగారు దక్షిణదేశపు సంగీతము (గాత్రము.)

13 వ తేదీ సాయంకాలము 5-30 గంటలకు ప్రొఫెసరు అహ్మద్ బక్షుగారు హిందూస్థానీ సంగీతము (గాత్రము.)

రాకపోకలు

మద్రాసు, మే 11:—

శ్రీ శే. శ్రీనాగేశ్వరరావు పంతులుగారు నిన్నరాత్రి హనూరుకు వెళ్లిరి.

డి. బి. యస్. గోపాలస్వామి అయ్యంగారు రివిన్యూబోర్డు సభ్యుడు నిన్నరాత్రి ఉదకమండలమునకు వెళ్లిరి.

అంతర్జాతీయ కార్మిక సమావేశమునకు పని వాండ్ర సలహాదారుడుగ నియమింపబడిన శ్రీ జి. శెల్వపతి చెట్టిగారు నిన్న ఉదయము బొంబాయి మీదుగా జినీవాకు వెళ్లిరి.

అనేకమంది కార్మికులు స్టేషనునందు వారికి వీడ్కోలొసంగి సాగనంపిరి.

కె॥ఆర్. హెచ్. ప్లాల్డ్రాగారు యం. యస్. యం. రైల్వే డిప్యుటీ ఏజెంటు మరియు జి. ఇ. వాకరుగారు గత శనివారమురాత్రి ఉదకమండలమునకు వెళ్లిరి.

యునైటెడు ప్రెస్ మేనేజింగు డైరెక్టరు కలకత్తానుండి నేడుదయమున చెన్నపురికి వచ్చిరి.

మద్రాసు అయ్యంగార సమాజము:—

పై సమాజము వారు జరుపుచున్న రామాయణ కాలక్షేపముల సీరీసుకు సహాయార్థముగ కీ॥ శే॥ దివి॥ బి॥ కలవల రామానుజంచెట్టిగారి భార్య, శ్రీమతి యతిరాజమ్మగారు 15 రూ విరాళ మొసగినట్లు పైసంఘకార్యదర్శి దెలుపుచున్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయము

గత మార్చి ఏప్రిలు నెలలలో జరిగిన యీ క్రిందిపరీక్షలందు దిగువ పేర్కొనబడిన రిజిస్టరు సంఖ్యలవారు ఉత్తీర్ణులైరి.

ప్రాచ్యవిరుదములపరీక్ష

విద్యాప్రవీణ

ప్రిలిమినరి

30 31 32 70 71 72 85 86 87 88 152 153 154 and 153.

ప్రిలిమినరీ మరియు కడపటిపరీక్ష

2 వ తరగతి.

101 మరియు 159.

కడపటిపరీక్ష

1 వ తరగతి.

80 మాత్రము.

2 వ తరగతి.

8 38 81 మరియు 160.

3 వ తరగతి.

37 39 40 41 103 162 163 and 164.

భాషాప్రవీణ-ప్రిలిమినరీ

14 15 43 47 48 82 89 91 92 93 110 166 168 and 169.

ఉభయభాషా ప్రవీణ

భాగము (ఏ) ప్రిలిమినరీ

113 114 115 176 179 180 and 181.

భాగము (ఏ) ప్రిలిమినరీ మరియు కడపటిపరీక్ష

3 వ తరగతి.

19 183 మరియు 184.

భాగము (ఏ) ఫైనలు

1 వ తరగతి.

95 మాత్రము.

2 వ తరగతి.

94 121 మరియు 126.

3 వ తరగతి.

20 23 55 59 60 120 123 125 186 187 188 190 192 195 196 197 198 201 and 202.

భాగము (బి) ప్రిలిమినరీ

119 మాత్రము.

భాగము (బి) ఫైనలు

1 వ తరగతి.

100 మాత్రము.

2 వ తరగతి.

26 మాత్రము.

3 వ తరగతి.

27 67 84 98 128 129 130 133 134 135 and 203.

ప్రాచ్య విజ్ఞాన ప్రావీణ్య బిరుదము

2 వ తరగతి.

69 మరియు 204.

3 వ తరగతి.

29 146 147 148 మరియు 150.

ఉభయభాషా ప్రవీణ పదేశపరీక్ష, భాగము (బి)

139 142 143 మరియు 145.

గ్రంథాలయనిర్వహణ బిరుదము

2 3 4 5 7 8 11 మరియు 12.

నెం 4 వరి 21 గలవారు గుర్తింపతో ఉత్తీర్ణులైరి.

హైకోర్టు తీర్పులు

(కామరాజు కృష్ణమూర్తిగారు, అడ్వొకేటు)

(1) పంపిణీకాకమునుపు:— అప్పులువాటాలు మీదట:—అప్పులయిచ్చినవారి హక్కులు:—

వాదుల తండ్రి ప్రతివాదులకు పంపిణదావా జరుగుచున్న కాలములో శాశ్వతపు పట్టాయిచ్చెను. వాదులే పంపిణీదావా 1920 సంవత్సరములో వేశెను. దావాకారణములు ఏవనగా తండ్రి ఆస్తి సంతయు వృథావ్యయము చేయుచున్నాడనియు, ఆనవరత అన్యాక్రాంతములు చేయుచున్నాడనియు, సమస్తికుటుంబ సభ్యులయిన మైనర్లకు చాలా నష్టము కలుగుచున్నది అని మొదలయిన సంగతులతో దావా వేయబడెను. ఈదావాలో ప్రిలిమినరీ డిక్రీ వానికియివ్వబడెను. తరువాత ఫైనలు డిక్రీ 7-వ జూన్ 1924 యివ్వబడెను. ఈడిక్రీలు అన్నియు, ప్రతివాది అయిన తండ్రి, వాది రాజీవరతులు పరస్పరముడిక్రీలు యియ్యబడెను. ఆరతుల ప్రకారము వానిబంధించు అప్పులుకొన్నియేర్పాటు చేయబడెను. ఈబాకీలు తీర్చుటకు ప్రతివాది ప్రతివాదులు డిక్రీలోతన నిర్వాటునుగావించిరి. యిటు ఆ వాది ఒప్పుకొన్న బాకీలలో పి. వి అను నాతనికి ప్రతివాది (తండ్రి) రూ. 40,000 మొత్తము యివ్వవలసియుండెను. అతను తండ్రి మీద మాత్రమే డిక్రీనిపొందియుండెను. ఆ రాజీ పంపిణీ డిక్రీవరతుల ప్రకారము తండ్రియే వాది ఆస్తి వ్యవహారములను చూచుచుండెను. తండ్రియే గాక్షియముగా వ్యవహరించుచుండెను. ఈమేనేజెమెంటు చేయుచుండగా పైనుపహరించిన శాశ్వతపు పట్టా కొంతభూమిమీద యిచ్చెను. ఇటుల చేయుటకుగాను రూ. 40,000 తీసుకొనెను. ఈ వచ్చిన పైకముకో రూ. 20,000 సదరు 'పి. వి'కు యిచ్చు వేసెను. తండ్రి ఏ ఆస్తిమీద శాశ్వతపు పట్టా ఏ భూమిమీద తండ్రి యిచ్చెనో ఆ ఆస్తియే కొడుకు వాటాకు పంపిణీలో వచ్చెను. ప్రస్తుతపు దావా వేసినది కొడుకు. న్యాయ్య కారణము ఏమనగా ఆ శాశ్వతపు పట్టాలను బాధించదగినదనియు, తండ్రిని అటుల పట్టాలను యిచ్చుటకు కొలుదేదనియు వాదించెను. ఆ ఆస్తి స్వాధీనము కుడ ప్రస్తుతము విచారణలోనున్న దావా వేసెను. పంపిణీదావాలో, ఈదావాలో ప్రతివాది, ఆనగా శాశ్వతపు పట్టా పుచ్చుకొన్న ఆసామి, గట్టిగా చేర్చుమనిగాని, తాను శాశ్వతపు పట్టా పుచ్చుకొనెను గావున, ఆ భూమి పంపిణీలో తండ్రి వాటాకు వచ్చునటుల ఏర్పాటు చేయవలసినది అనిగాని కోర్టువారికి కోరలేదు.

పైదావామీద అప్పీలు న్యాయమూర్తులయిన మద్రాసు న్యాయ్యులు, మూకెట్టుగార్లవద్ద విచారణకు వచ్చి ఈక్రిందనుదహరించిన రీతి డిక్రీయిచ్చిరి.

(1) భూమి స్వాధీనమునకు వాదికి డిక్రీయివ్వవలెననిరి.

(2) పంపిణీకాకపూర్వమునున్న బాకీలు కొడుకులు బధించునప్పటికిని (47 మద్రాసు 621; 51 మద్రాసు 361), పంపిణీ అయిన తరువాత అనగా కుటుంబ సమష్టిబాధ్యత నశించినపుడు, తండ్రి అయినప్పటికిని ఆ బాకీలు తీర్చుటకు కొడుకు దావాసవచ్చిన ఆస్తిని క్రయము చేయుటకు వీలుండదు. అదియునుగాక, అప్పయిచ్చిన ఆసామి తండ్రిమీదమాత్రమే డిక్రీనిపొంది, డిక్రీ అమలు జరుపుటలో కొడుకు వాటాను భంగపరచునట్లు ఆస్తిని క్రయముచేయుటకు వీలులేదు. (ఈలోగా పంపిణీ అయినయెడల).

(3) శాశ్వతపుపట్టా కొడుకును బంధించదు. పంపిణీ దావాలో పార్టీగా చేర్చుమని కోగుట వలన పంపిణీ చేయవలసినదని కోర్టువారిని కోరుటకు ఆ పట్టా తీసుకొన్న ఆసామికు హక్కు కలదనియు, అటులవున్న హక్కులను చలాయించక నిర్లక్ష్యంచేసినవారిని కోర్టు వారు సహాయముచేయజాలరనియు, ఆ పట్టాకు సంబంధించిన ఆస్తిని రాబట్టుకొనుటకు కొడుకునకు హక్కుగలదనియు, (4) ఈ పట్టాపంపిణీదావా జరుగుచున్న కాలములో యివ్వబడినదిగావున్న శాశ్వతపు పెండెన్సు దోషము కలిగినదనియు, (5) ఒక వేళ, యిటుల శాశ్వతపు పట్టాయిచ్చుట గార్డియనుమైనరు తరపున చేసిన అన్యాక్రాంతముగా ఎంచినను, అన్యాక్రాంతమునకు తగు కారణము, అవశ్యకత లేదనియు, మైనరు తరపు వాటాకు అయవజు చాలా వున్నదనియు, యింకను రొక్కము చాలా గలదనియు, ఈ సందర్భములలో అవశ్యకత కనుపించదనియు తీర్పుచెప్పి వాదిదావాను డిక్రీ యిచ్చిరి.

(ఎ. యసు 25 ఆఫ్ 1932) 19-8-36.

(2) క్రయ పత్రములు:—మరతులు.

ఒక క్రయ పత్రము ప్రకారము కొంత ఆస్తి 17—1—30 తారీకున, రు. 11,000 కు ప్రతి వాదికి క్రయము చేయబడెను. ప్రతిఫలమును గురించి వుదహరించుచూరు. 8,000 యిదివరకే ముట్టినట్లును, రు. 8,000 రిజిస్ట్రారుగారి వద్ద పుచ్చుకొన్నటులను వుండెను. పైనుదహరించిన రు. 3,000 అసలు వాది పుచ్చుకొనలేదు. కాని 20-1-30 ఒక ఎగ్రిమెంటు ప్రతివాది వద్దనుంచి వ్రాయించుకొనెను. ఈ ఎగ్రిమెంటులో రు. 8,000 ప్రతిఫలమని క్రయ దస్తావేజులో వ్రాయించినది. అప్పు క్రింద అనియు, క్రయ దస్తావేజుయొక్క ప్రతిఫలము క్రింద కాదనియు, రెండు సంవత్సరములలోపల బాకీచెల్లు యిచ్చినయెడల, తిరిగి ఆస్తిని ప్రతివాది, వాదికి వ్రాసియివ్వవలెననియు, అటుల చెల్లు యివ్వనియెడల, ఆస్తి క్రయము చేసిన్నీ, యితర ఆస్తినుంచిని, వాదివద్దనుంచి స్వయముగాను బాకీని రాబట్టుకొనుటకు ప్రతివాదికి హక్కుగలదనియు, ఆ ఎగ్రిమెంటులో చెప్పబడియుండెను. వాది ప్రతిఫలములో యింకను యివ్వవలసిన రు. 3,000 రాబట్టుకొనుటకు దావా వేసెను. ప్రతివాది ఈ ఎగ్రిమెంటు మీద ఆధారపడి దావా చెల్లదు అని వాదనచేయగా, కోర్టువారు ఆ ఎగ్రిమెంటు రిజిస్టరీకాలేదు. గనుక కోర్టువారు చూచుటకు వీలు లేదనియు, క్రయ దస్తావేజు పునుహరించిన సందర్భములు తప్పని చెప్పుటకు పుపయోగించుచుండెరి గనుక సెక్షను 92 ఎవిడెన్సు చట్టము ప్రకారము ఆ ఎగ్రిమెంటు పనికి రాదని క్రింది కోర్టువారు తీర్పుచెప్పిరి.

ఈ తీర్పు మీద అప్పీలుచేయగా, న్యాయమూర్తులయిన వరదాచార్యులు, మూకెట్టుగారవద్ద విచారణకువచ్చి, ఈ ఎగ్రిమెంటు తన భాగాభాగములకు వీలు లేదనియు, తిరిగి వాదికి క్రయముచేయవలసినది మరతు వున్నమాత్రమున తన భాగాసేరదనియు, ఆ ఎగ్రిమెంటు రిజిస్ట్రరీకానక్కరలేదని ను, పుథియ పార్టీలవారును, ఒక రిజిష్టరీ దస్తావేజులో ఎదహరించిన సందర్భములు నిజమయినవికావు, అసలు విషయము ఇది అని ఋజువుచేయుటకు వీలుండదనియు, దీనికి సెక్షను 92 ఎవిడెన్సు చట్టము వర్తించదనియు, ఈ అభిప్రాయమునకు 49 మద్రాసు లా జర్నలు 414 ఆధారమగలదనియు తీర్పుచెప్పిరి.

(ఎ. యసు 200 ఆఫ్ 1934) 20-8-36.

స్వర్ణవాహిని

రు 269 కోట్లు

బొంబాయి, మే 9:—

నేటితో అంత మగు వారమునకు బొంబాయి నుండి రు 36,20,895 విలువ గల బంగారము యూరపు అమెరికాలకు ఎగుమతి యైనది. ఇంగ్లాండు బంగారు ప్రమాణము విడవాడిపెట్టినప్పటి నుండి ఇంతవరకు భారతి దేశమునుండి రు 269,94,26,017 విలువగల బంగారము ఎగుమతి యైనది. (అ. ప్ర. స్వే.)

కరాచీమేయరు ఎన్నిక

ఖాన్ బహదూరు ఎ. హెచ్. నామగా రెన్నుకొనబడుట

కరాచీ, మే 9:—

ఖాన్ బహదూరు ఎ. హెచ్. నామగారిని నేటిసాయంకాలము జరిగిన కార్పొరేషన్ సమావేశమున కార్పొరేషన్ మేయర్గుగా ఎన్నుకొనిరి. వీరికి 33 వోట్లు, వీరిప్రత్యర్థికి 24 వోట్లువచ్చినవి. ప్రత్యర్థి ఆర్. సిద్వగారు జిల్లాకాంగ్రెసు సంఘాధ్యక్షుడు ఎ. హెచ్. నామగారు కార్పొరేషన్ సభ్యులలోకెల్ల పెద్ద. వీరుస్పెషల్ ఫస్టుక్లాసు మేజస్ట్రేటు.

హరిలాల్ గనాత్రిగారిని డిప్యూటీమేయరుగా ఎన్నుకొనిరి. మేయరు, డిప్యూటీమేయరు ఇద్దరు పీపుల్సు పార్టీకి చెందినవారు.

ఎన్నిక జరుగముందు సామ్రాజ్యతత్వమును నలాయించు ఇబలీకి స్వాధీనమైన అబిసీనియా పట్ల సానుభూతి వెల్లడించుటకుగాను సభవారు రెండునిమిషములు సభను నిలిపివేసిరి. (అ. ప్రె.)

గ్రామమంతా పరశురామప్రీతి

మగవాడొకడు ఆడువాండ్రు ముగ్గురు చనిపోవుట

మోరాదబాదు, మే 9:—

మోరాదబాదుకు ఆరుమైళ్లదూరమునందున్న గ్రామమున అగ్నిప్రమాదము తటస్థించినందున 200 ఇండ్లకుపైగా పూర్తిగా కాలిపోయినవి. మగవాడొకడు ఆడువాండ్రు ముగ్గురు మంటలో మరణించిరి. ఇంచుమించుగా గ్రామమంతా పరశురాము ప్రీతియైనది. అగ్నిదేవునకు వాయుదేవునుతోడైనందున మంట గ్రామమున నలుదిసల వ్యాపించినది. పోలీసువారు, అగ్నిశామాధికారులు అక్కడి వెంటనే వెళ్లి శవములను బైటికిత్తిరి. ఈ మధ్యనే పంటలు యిండ్లకు చేరినవి. పంటలన్నీ పశువుల తోపాటు అగ్నిదేవునికి ఆహుతియైనవి. చాలమందికి నిలువ నీడలేదు. (అ. ప్రె)

గనేరియామిక్చర్

—*—

యింజక్షనులు, పిచికారీలు లేవు

మూడేరోజులలో చురుకు, మంటపోవును, సీసా 1కి రు. 3-0-0

దీర్ఘవ్యాధి బాధపడేవారికునురును సీసా 1కి రు. 3-0-0

ప్రభావతి (రిజిష్టర్డు)

స్త్రీలశ్వేతరక్తకుసుమవ్యాధులకు, ఋతుశూలలకు, దివ్యౌషధము. సీసా 1కి రు. 1-8-0

దుర్గా మెడికల్ హౌస్, గాంధీనగరం, బెజవాడ.

ఛాటులు:—

అన్నా అండ్ కో,

కెమిస్టుడ్ అండు డ్రగ్గిస్టు, మరాజము.

లండన్ లేఖ

బ్రిటిషు రాజకీయములు

శాసనోల్లంఘనమా?

ఏప్రిలు 29:—

ఈసారి పెద్దలు వెస్టుమినిస్టరులో సమావేశమగుదురు. వార్తాలోను సభర్మతిలోను సమావేశము జరుగదు. దేవళములకు సంబంధించక పోయినను మతమునకు సంబంధించిన నాయకులు అచట చేరిరి. ఈ సమావేశము రహస్యమైనది. ఇతర రహస్యములన్నియు అందరకును తెలిసినట్లే ఇదికూడ అందరకును తెలిసిన విషయమే. ఇదు జరిగెడి పరిస్థితు లేర్పడినటుల తోచుచున్నవి. ఏలన తీవ్రమతులు ప్రత్యక్ష చర్యను గూర్చి ఆలోచించుచున్నారు. ఆ సమ్మతిని బ్రాంచు ప్రభుత్వము పట్ల శాసనోల్లంఘనమును అవలంబించవలెనా లేదా యని పూర్తిగా చర్చించిరి. ఆదాయ విషయము నెత్తుకొని ఆలోచించిరి. ఏమియు తేలలేదు.

యుద్ధము కూడదని ప్రచారము రూపముగ నిరోధమును జూపెదరు. శాసనోల్లంఘనము వలన అరాజక మేర్పడును గాన శాసనోల్లంఘనము కూడదనిరి. ఇచటి శాంతివాదులు పరుబలము మీదనే ఆధారపడవలె ననుచున్నారు. ఒడంబడికలను అభయములను తృణీకరించవలె ననుచున్నారు. ఇదియే వీరికిని మహాత్మునకును గల విభేదము. రహస్యముగ సమావేశమై ఆదాయపు పన్నును గూర్చి ఆలోచించినపుడు నిరోధము అంతరించెను. వీరికు సంబంధించిన ఉప్పు పన్నును గాంధీగారు ఎన్నుకొనిరి. తాను చేయదలచుకొన్న దానిని ఆయన ప్రభుత్వమునకు తెలియచేసెను. భయమును వివరించెను. వీరన్నదో ఇతర పద్ధతుల నాలోచించుచున్నారు.

ఈ పుగ ఏవిధానము కానించదు

అబిసీనియా పక్షపాతులిపుచు జాతిసమితిపై ఆధారపడుటలేదు. పనులకై ఎదురుజూచుచున్నారు.

సర్ శ్యామ్యులుగారిని మరల మంత్రివర్గమున చేర్చుటకు బాల్డ్విను గారు ప్రయత్నించుచున్నారు. కాని హాస్యాస్పదవారి ప్రయత్నములు భగ్నమగుచున్నవి. ఫలించలేదు.

నేను అపుడే చెప్పితిని

హోరుగారి పిరుడు ఎంతయో ఆశాకరముగా నున్నారు తాను ఎన్నడును తప్పొనర్చలేదనుచున్నాడు. దేశము తనమాటను వినదలచుకొనలేదనిరి. తన ప్రతిపక్షుల నిమిత్తము ఆతడుఎత్తియోపియా పర్వతములనుగూర్చి ఆలోచించి ఇటలీ విజయమును తెలిపి దీనింబట్టి తన ప్రతిపక్షులు తమపతోచినటుల ఆలోచించవచ్చునని. కాని ప్రభుత్వమువారు హోరుగారి విధానము నంగీకరించలేదు. కాని ముసోలినీ పురోవృద్ధి నరికట్టుటకు మాత్రము ఏమియు చేయరు. కన్సర్వేటివు పక్షమువారిపుడు హోరుగారి కనుకూలముగ నున్నారు. ఇపుడు ప్రత్యక్షముగా ఆతనిపక్షమునే వహించిరి. ఎతియోపియా నుంచి మరతులను బహిష్కరించవలెనని కన్సర్వేటివులు భూత్మమున్నవారు కోరుచున్నారు. మరల హోరుగారు మంత్రివర్గమున ప్రవేశించగలరా? దీనికి ఎన్నియో ప్రతిబంధకములున్నవి. ప్రధానామాత్యుడు తలచుకొన్నను హోరుగారికి ప్రవేశముండదు. బాల్డ్విను గారికి ప్రతిపక్షులు చాలమంది ఉన్నారు. ఎందరో ఈపదవికి కాచుకొనియున్నారు. వ్యవసాయ సంతయు నెవిల్ చేంబర్లెనుగారి చేతిలోనున్నది. ఆతని ఆతనికిట్టి యుద్యోగములేదు. టోరీపక్షమునకు మకుటములేని రాజగనున్నాడు. ఇతనికి ఈడెన్ గారియందు అభిమానము మెండు.

ఆర్థికపత్ర రహస్యములు బయటపడెనని కామన్సుసభలో ప్రభుత్వమును ఎదిరించుటకు బదులు వారికి తెలియచేయుటచే ప్రతిపక్షులు తమ గొంతుకను వారే కోసికొనిరి. ఈసంగతి తెలిసిన వెంటనే ప్రధానామాత్యుడు సమర్థనకు పూనుకొనును. ఈవిషయమై ఆతడు విచారణ సల్పును. కొంతవరకు విచారణను సల్పెను. ఇపుడు కార్మికపక్షమువారు చేయునదిలేదు. వారి చేతిలోనుండి అంతయు దాటిపోయినది. ఇపుడు వారు ఆ సంగతిని గ్రహించిరి. లోపాయికారీ విచారణను సల్పెదరట. ఇది జరుగదు.

ఏమిలేనిదానికి హడావుడి

తేయాకుపన్ను ప్రజలకు ఇష్టములేదు. ఎల్లెక్ బిల్కిత్సక్కన్న ఈవిషయమై తీవ్రముగ ఖండించుచు ప్రచారము సల్పుచున్నది. బీదలకు తేయాకు ఆహారము. వారికి ఇబ్బంది కలుగును. అటులనే బీరు సారాయి బీదలకు ముఖ్యము.

అట్టావా సుంకములు

జిన్నా తీర్మాన విజయము ఇండియాకు లాభకరము గాదు. ఇండియా కార్యాలయమువారు డిల్లీ శాసనసభపై ప్రత్యక్షచర్యను తీసికొనరు. డిశంబరులోపున ఇండియాకు మరల ఇంపీరియలు ప్రిఫరెన్సు ఏర్పడును. దానికాపేరు ఉండకపోవచ్చును. లీస్-మోడీ ఒడంబడికను అమలు జరిపెదరు. (మెయిలు)

పోలీసు పెరేడు

ఉదకమండలము, మే 11:—

రాష్ట్రములోని తదితర ప్రాంతములలో మాదిరి ఇక్కడ నేటిఉదయము పోలీసువారు ఉత్సవము జరిపిరి. నీలగిరి కలెక్టరుకు పోలీసువారు వందనమాచరించిరి. గవర్నరుజనరలు సందేశమును చదివిరి. దీనికి తమిళ తర్జుమానుగూడ చదివిరి. (స్వ. వి.)

గాంధిమహాత్ముడు హిందీప్రచార కార్యాలయమువారి స్థలమును చూచుట

అచట 60 వేల రూపాయల వ్యయపరచి భవనమును కట్టించెదరు

మద్రాసు, మే 11 —

9 వ తేదీని సాయంకాలము మహాత్ముడు మదరాసుకు వచ్చివిమ్మట మొదట మైలాపూరు వెళ్లెను. అటనుండి మాంబళము వెళ్లి అచట హిందీ ప్రచార కార్యాలయమువారి స్థలమును చూచెను. ఆ స్థలమునందు వారు అరవయివేల రూపాయలను వ్యయపరచి భవనమును నిర్మించెదను. దీనిలో కార్యాలయమును ముద్రాలయమును కట్టించుటకు 40 వేలు వ్యయమగును. ఈ పని మొదట ప్రారంభింపబడును. తరువాత తిక్కిన 20 వేలను వ్యయపరచి విద్యాలయమును పని వాండ్రకు గృహములను నిర్మించెదరు.

కోడంబాకం హరిజనపారిశ్రామిక పాఠశాలకు వెళ్లుట

గాంధి మహాత్ముడు మాంబళంనుండి కోడంబాకంవెళ్లి అచటహరిజనుల పారిశ్రామిక పాఠశాలను, ఖాదిజన శరణాలయమును చూచెను. దక్షిణ దేశమున నిట్టి పారిశ్రామిక విద్యాలయములు చాల అరుదుగానున్నవి. ఈ పాఠశాలలో హరిజనులు స్వతంత్రముగా జీవనముచేయుటకు తగినవృత్తివిద్యలను హరిజన బాలురకు నేర్పుచున్నారు. వారికి బసలను, భోజనమును ఉచితముగానే యిచ్చుచున్నారు. ప్రస్తుతము 25 మంది విద్యార్థులున్నారు. వడ్రము, పేముపని, కమ్మరము, కిరసామానులను తయారుచేయుట మున్నగువాటిని నేర్పుచున్నారు. ఈ పాఠశాలకు చెరి ఒక హాస్టలును ఒకవైద్యశాలయునుగూడ నున్నవి. మహాత్మునకు పాఠశాలను- దానికిచేరిన అన్నిభవనములను చూపించిరి.

సాయంకాలప్రార్థనలు

తరువాత మహాత్ముడు మున్నగువారు చేరువనున్న సుబేదారు గార్డెన్సుకు వెళ్లిరి. అదివరకే అచటికి సగరమునుండి చాలమంది వచ్చియుండిరి. సమీపస్థలములనుండి మిక్కిలి హెచ్చుమంది వచ్చిరి. అపుడు సాయంకాల ప్రార్థనలు జరిగినవి. భగవద్గీతలోని శ్లోకములు చదివి. వచ్చినవారందరును భక్తిభరితులై నిశ్శబ్దముగా వినిరి. సభ మిక్కిలి ప్రశాంతముగా నుండెను. 10 నిమిషములసేపు ప్రార్థనలు జరిగెను.

హరిజనపాఠశాలా విద్యార్థులు గూడ ప్రార్థనలను చేసిరి. శ్రీమతి లోచనాయకమ్మగారును గద్దె రంగయ్యనాయుడుగారును సంస్కృత శ్లోకములను చదివిరి. ప్రార్థనలు ముగియగానే వచ్చినవారందరును 'మహాత్మా గాంధికి జయ' అని కేకలువేసిరి.

తరువాత మహాత్ముడు బెంగుళూరు మెయిలులో బెంగుళూరుకు బయలుదేరెను. అటనుండి నందికొండలకు వెళ్లెను. (స్వ. వి.)

దారిలో జరిగిన విషయములు

మహాత్ముడు 9 వ తేదీ ట్రెయినులో మదరాసుకు వచ్చుచుండగా దారిలో ప్రతిస్టేషను వద్దను వందలకొలదిప్రజలు వచ్చి సందర్శించుచుండిరి. హరిజనులధికి మొదసుడు అని మహాత్ముడడుగుచుండెను. ఆసమయమున నొక స్టేషనులో మావిలేఖరి మహాత్ముడును శ్రీమతి కస్తూరిబాయిగారును కూర్చుండినబండిలో నెక్కెను. మదరాసుకు 200 మయిళ్లదూరమునందున్న స్టేషనునుండి ట్రెయిను మదరాసు వచ్చులోగా మైలుకు ఒక రూపాయివంతున మహాత్ముడు 200 రూపాయలను సంపాదించగలిగెను.

రాజకీయములనుగూర్చి మావిలేఖరి మహాత్ముడడుగా ప్రపంచరాజకీయములను భారతిరాజకీయములనుగూర్చి తప్ప తక్కిన సమస్త విషయములనుగూర్చియును నన్నడుగుము. నేను రాజకీయములను వదలివేసితిని గావ రాజకీయములలో రాజకీయనాయకులను గూర్చి మాటలాడుచుండుట భావ్యముకాదు. అబిసీనియా ప్రశ్నగూర్చి మహాత్ముడేమియు చెప్పనన్నెనుగాని ఇండియాలోనున్న ఇటలీరాయబారి జవహరిలాలుగారి ప్రకటనకు బదిన ప్రత్యుత్తరమునకు మరల జవహరలాలుగారు వ్రాసినజవాబును మహాత్ముడు చాలశ్రద్ధగా చదివెను.

ఆరోగ్యమునుగూర్చి యడుగగా నాకిపుడు చాల బలాసాగానున్నది. ఈప్రయాణము నెడ అసుఖకరముగా లేదు. సముద్రతీరము వెంటనే ట్రెయినులో ప్రయాణము చేయుచుండుటచే సముద్రపుగాలి బాగుగ తగులుచున్నది. వార్తాలోచాల వేడిగానుండును. రాత్రి 12 గంటలవరకు వేడిగాలి వీచుచునే యుండును. నేను మొదట నందికొండలలో 15 రోజు లుండును. తరువాత బెంగుళూరులో 15 రోజు లుండును. మేము బెంగుళూరు చేరుటకు అరగంట ముందుగానే నా జయిలరు (సర్దారు వల్లభాయి) అచటనుండును. ఈసారి ఆతనికి నేనే జయిలరుగా నుండును. వల్లభాయిగారికి సంపూర్ణారోగ్యము కలుగుటకు నేను నందికొండలకు వెళ్లుచున్నాను. కేవలము నా ఆరోగ్యమునిమిత్తము మాత్రమేకాదు" అని మహాత్ముడు నుడివెను. మహాత్ముని కార్యదర్శి మహాదేవదేశాయిగారు గూడ బెంగుళూరులో మహాత్ముని కలసికొందురు.

మహాత్ముడు బెంగుళూరుచేరుట

బెంగుళూరు, మే 10:—

గాంధి మహాత్ముడును శ్రీమతి కస్తూరిబాయిగారును మదరాసు మెయిలులో బెంగుళూరుచేరిరి. ట్రెయిను 20 నిమిషములు ఆలస్యముగా వచ్చినది. వందలకొలది ప్రజలు చాలకాలమునుండి బెంగుళూరు రైలుస్టేషను ప్లాటుఫారము మీదను బయటను సమిహూడి యుండిరి. మహాత్ముని ట్రెయిను వచ్చుటకు అరగంట ముందుగా సర్దారు వల్లభాయి పటేలుగారును ఆయనకుమార్తెయును నుహాదేవ దేశాయిగారును యిచటికి వచ్చిరి. మహాత్ముడు ట్రెయినులోనుండి దిగగనే 'దేవాతరం, మహాత్మ గాంధీకిజయ్' అని ప్రజలు కేకలువేసిరి. మహాత్ముడు వెంటనే మోటారుకారులో కుమార పార్కులో నున్న మహారాజవారి అతిథి గృహమునకు వెళ్లెను. మైసూరు దివాన్ మైసూరు గవర్నమెంటు ప్రధాన కార్యదర్శి వచ్చి మహాత్ముని సందర్శించిరి. దివాను 10-15 నిమిషములసేపు మహాత్ముని చెంత నుండెను.

నందికొండలకు వెళ్లుట

మహాత్ము డిచట నొకగంటసేపు విశ్రమించియిచటికి 40 మైళ్లదూరమునున్న నందికొండలకు మోటారులో బయలుదేరెను. అచట రెండు భవనములు మైసూరు గవర్నమెంటువారు మహాత్మునివసతునం దుంచిరి. మహాత్ము డిచట 15 రోజు లుండునని తెలిసినది.

మహాత్ముని ఆరోగ్యము

సంస్థానము డాక్టరు సుబ్బారావుగారు కుమారుపార్కుకు రాగానే పరీక్షించి ఆరోగ్యము చాల బాగుగా నున్నదని తెలిపిరి. (అ. ప్రె.)

న్యూయార్కు మార్కెటు

న్యూయార్కు, మే 9:—

మే 15 వ తేదీలో పుగ కంట్రోల్ కమిషన్ వారివద్ద రిజిస్టరు కాబడిన విదేశ సెక్యురిటీలలో మే 16 వ తేదిని న్యూయార్కు నాణెములమారకపు మార్కెటువారు వ్యాపారముచేయజాలరని తెలియుచున్నది. (రూ. ప్ర. తిం.)

నోటీసు

ఆంధ్రయూనివర్సిటీ, వాల్తేరు

తెలుగు, ఉరుదు, ఒరియా తాలూకు 1937 సంవత్సరపు యస్. యస్. యల్. సి. పరీక్షాపుస్తకములను విక్రయించుటకు, నేటివు స్టేట్సులో కూడిన మద్రాసు ప్రెసిడెన్సీ కంతటికిని, గుంటూరుసందలి బుక్ సెల్లర్సు అయిన మట్టుపల్లి లక్ష్మయ్య సన్సు కంపెనీవారు సోల్ ఏజంట్లుగా నియమింపబడియున్నారు. ఒకేసారి రు 50/-లకు పైగా విలువగల పుస్తకములను కొనువారికి నోటికి మూడు వంతువారు కమీషను యిచ్చెదరు.

సి. డి. యస్. చెట్టి,
రిజిస్ట్రారు.

తిరుమల తిరుపతి దేవస్థానములు

శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానములకుగాను 1346 ఫసలీకి కావలసిన స్టేషనరీసామానులు సప్లై చేయగలందులకు సీలువేయబడిన టెండర్లు పంపగలందులకు ఇందుమూలమున ప్రచురించడమైనది. ఈ టెండరు 2-6-1936 తేదీలోగా యీ ఆఫీసుకు చేరవలెను. టెండరు కవరుపైన 'స్టేషనరీ టెండరు' అని వ్రాయవలయును. ప్రతి టెండరుతోపాటు ప్రతివస్తువునకును 'మాదిరి' పంపవలయును. పై మాదుర్లు వాపసు చేయబడవు. ఏ టెండరుమగాని మొత్తముగాగాని కొంతభాగముగాని, కారణము తెలుపకయే ఒప్పుకొనుటకుగాని త్రోసివేయుటకుగాని కమీషనరు వారికి అధికారము గలదు.

తిరుపతి } (సం) కే. సీతారామ రెడ్డి,
5-5-36. } కమీషనరు.

ఎన్నికలు

శ్రీ వార్ధనారథిస్వామి దేవస్థానము - తిరువల్లిక్కేణి.

ప్రస్తుతము ఖాళీగానుండు ఒక ధర్మకర్త (ఆర్యవైశ్య) స్థానమునకు యీదిగువ కనుపఱచబడిన అభేక్షకుల తీర్మానమైన జాబితా:—

1. మ-రా-శ్రీ రావుబహదూరు వి.రంగనాథం శెట్టిగారు, 7 సౌత్ గూడ్సీస్ట్రీటు, తిరువల్లిక్కేణి.
2. మ-రా-శ్రీ ఏ. వాథమునిశెట్టిగారు, అల్లత్తూరువిల్లా, పూనమల్లిహైరోడ్, మదరాసు.
3. మ-రా-శ్రీ సి. సుబ్రహ్మణ్యంశెట్టిగారు, 53 లాడర్సుగేటురోడ్, పురశైవాక్కం, మద్రాసు.
4. మ-రా-శ్రీ పి. సంచెరుమాళ్ శెట్టిగారు, 5, మణిగండమొదలివీధి, మదరాసు.

1936 సం॥ జూన్ నెల 7-వ తేది ఆదివారం ఉదయం 7 గంటలు మొదలుకొని 12 గంటల వరకును, మధ్యాహ్నము 1 గంట మొదలుకొని సాయంత్రం 7 గంటలవరకును, తిరువల్లిక్కేణి నెం. 31, సింగరాచారివీధిలో నున్న N. రామరావ్ హైయర్ ఎలిమెంటరీస్కూలులో ఓటు పేపరు (Ballot) మూలముగ ఎలక్షన్ జరుగును.

ఏ. రంగనాథ మొదలియార్, సెక్రటరి.
పైవిధాన బోర్డు ఆఫీసు తిరువల్లిక్కేణి. 10-5-36

కలకటా సోడా గేస్

PURE Co 2OF LITTLE'S AERATING GAS CO.

మాగొడవును డెలివరుకు 20పై॥ రు 3-0-0. జి. కె. శ్రీరామమూర్తి, విశాఖపట్నం.

హిందూస్థాన్ మ్యూచుయల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.

భీమా యేజంటులారా, గమనింపుడు!!

పత్రాభీమా ఏజంట్లు సాధారణముగ రెన్యుయల్ కమీషను పొందకుండుటకు కారణములు

1. ఇతర కంపెనీలకు పనిచేయుచున్నారని.
2. ప్రతి సంవత్సరము కనీసపు వ్యాపారము చేయలేదని.
3. ఏజంటు చనిపోయే యెడల.

(కొన్ని కంపెనీలలో రెన్యుయల్ కమీషన్ వారసులకు కూడ చెల్లింతురు. కాని వారసులు కూడ కనీసపు వ్యాపారము చేయుచు నితర కంపెనీలకు పోకుండా నున్నచో మాత్రమే కమీషను చెల్లించబడును. అనగా ఏజంటు అతని వారసు లట్టి కంపెనీలకు శాశ్వత సేవకులన్నమాట.

మేము కావించిన నూతన సదుపాయములు

1. కంట్రాక్టు గడువు పిమ్మట యేకంపెనీకైనా పనిచేయవచ్చును. మేమిచ్చు రెన్యుయల్ కమీషను పోదు.
2. కనీసపు వ్యాపారము చేయనప్పటికిని నూటికి 4 వంతున రెన్యుయల్ కమీషను యియ్యబడును.
3. ఏజంటు చావు బ్రతుకులతో నిమిత్తము లేకుండా ప్రతి పట్టామీద యిరవై సంవత్సరముల పాటు రెన్యుయల్ కమీషన్ చెల్లించు సదుపాయము.

వివరములకై క్రిందివిరునామా వ్రాయుడు.

జనరల్ మేనేజరు,
ప్రధాన కార్యాలయము, మచిలీపట్టణము.

ఆర్థిక లేఖ

జంధ్యాల వెంకట సోమయాజులుగారు

బ్యాంకు వడ్డీలు

రిజర్వు బ్యాంకు ఇండియా	3/
బ్యాంకు ఆఫ్ ఇంగ్లాండు.....	2%
ఫెడరలు రిజర్వుబ్యాంకు	1½%
బ్యాంకు ఆఫ్ ఫ్రాన్సు	5%

ఆర్థికరాజకీయ, ప్రపంచముల సంబంధము-మార్కెటు మందముగానుండుట-ప్రెంచి ప్రభుత్వ విశేషములు-నియమియర్ గారి రిపోర్టు-హిందూదేశపు అసమ్మతి-స్టీలు షేరుల ప్రాముఖ్యత:...

ఆర్థిక ప్రపంచమంతయు అరాచకముగనే ఉండెను. రాజకీయ రంగమున దినదినము చిత్రవిచిత్రములైన మార్పులు కలుగుచుండుటవలన, భావి ఆర్థిక పరిస్థితులెట్లుండునో తెలిసికొనుట దుర్లభముగనుండెను. ముస్సోలినిగారు క్రమక్రమముగ యితోపియాను ఆక్రమించుకొని, అట్టుపిమ్మట ఉత్తర ఆఫ్రికాయందు కొంతహక్కును సంపాదించి, మధ్యధరాసముద్రమునందు బ్రిటిషువారికికూడ ఏమాత్రము సందు నీయక ఆక్రమింప జూచుచున్నారు. హిట్లరుగారు తమ ప్రయత్నము తీవ్రముగానే సలుపుచుండిరి. ఇట్టియెడ రాజకీయమార్పులతోపాటు, ఆర్థిక పరిస్థితులుకూడ మారును.

ఫ్రాన్సునందు కమ్యూనిష్టు పార్టీవారు ప్రభుత్వమునకు వచ్చిదానను బట్టియునూ, సాధారణముగా మార్కెటునందు గవర్నమెంటు ప్రతిమలధరలు తగ్గుచుండెను. అమెరికా స్టాకు మార్కెటునందు కూడ ఈవారమున చాల ప్రతిమలధరలు తగ్గెను. 1929 సంవత్సరము తరువాతి, ఇంత ఎక్కువగ ఎన్నడును న్యూయార్కు స్టాకు మార్కెటునందు ధరలు తగ్గలేదు

రాజకీయ రంగమున ముందు జరుగనున్న మార్పుల క్రమము పూర్తిగ తెలియకుండుటచ, మార్కెటు లన్నియు కొంచెము మందముగనే ఉండెను. ప్రత్తి, గోధుమ, మొదలయిన ముడి పదార్థములధరలు, నెండి మొదలయిన వాటిధరలు మరల కొంచెము మందముగనే ఉండెను. మిగత మార్కెటు లన్నియుకూడ మాంద్యమును తాల్చియుండెను.

ప్రెంచి ప్రభుత్వపు విశేషములు.

ఈ వారాంతమున జరుగనున్న ప్రెంచి ప్రభుత్వపు ఎన్నికల ఫలితములకొరకు ప్రపంచమునందంతటను ఆతురతతో ఎదురుచూచుచుండిరి. ఎన్నికలయందు కమ్యూనిష్టుపక్షమువారు జయమును పొందెదరనియా, వారు ప్రాంసును బంగారపు ప్రమాణమునుండి తగ్గించెదరనియు, జర్మనువారి తాడినుండి గాపాడుకొను నిమిత్తము వైశ్యులపైనెక్కుడుగ వెచ్చించెదరనియు పలువురు భయపడుచున్నారు. కాపిటలిష్టుక్లాసుకు చేరిన వారందరు కమ్యూనిష్టు ప్రభుత్వము వచ్చునేమోయని చాల భయభ్రాంతులగుచుండిరి.

గత రెండు లేక మూడు సంవత్సరములనుండి ఫ్రాన్సు పలుపిగ్రములను ఆర్థిక బాధలననుభవించుచున్న సమూహము ఎల్లరకును విదితమే. ఎన్నికలర్కట్లు వాటిల్లినను, బంగారు ప్రమాణమును వదలకుండుటచే, వారి దేశపు పరిశ్రమల అభివృద్ధి తగ్గిపోవుటవలనను, ఎగుమతి వ్యాపారము మందగించుటవలనను అందు మూలమున నిరుద్యోగుల సంఖ్య హెచ్చుగుటవలనను, ప్రాన్సు చాల ఆర్థిక ఇబ్బందులత్వమునను భవించుచుండెను. ప్రెంచి ప్రభుత్వవారి బడ్జెటునందు క్రమముగ ఆదాయముకంటె వ్యయము హెచ్చుచుండెను. ప్రెంచి ప్రభుత్వమునకును ప్రజలకిని పరిణామైన అన్యోన్యత లేమి కారణమున పరియుంపన్నులను త్రొక్కుటకు వీలగుచున్నదికాదు. కొద్దినాళముల క్రిందట లండను నుండి తీసికొనిన అప్పునందును ప్రాన్సువారు వెచ్చించిరి. తమపరి ప్రెంచి ప్రభుత్వపు పత్రముల ధరలుకూడ తగ్గుచుండెను. వీటినిబట్టిచూడ ప్రభుత్వమువారు ప్రాన్సునందునగాని లిదితిరి మార్కెటులయందుకాని పయికమును సుళువుగ అప్పుతీసుకొను మార్గము కానరాకుండెను.

గతమూడు, లేక నాలుగు సంవత్సరములలో ప్రాన్సునందు వివిధ ప్రభుత్వములు వారి దేశపు ఆర్థికపుగ్గాభివృద్ధికి ప్రయత్నములొనర్చుటకు ప్రయత్నం చేసుకొని అవి అన్నియు వ్యర్థమయ్యెను. మాన్షియరు దాల్డియరు, ప్లాండెను దూమర్జి మొదలయిన ప్రముఖులు ప్రభుత్వమును వహించి, వారి దేశపు ఆర్థికపుగ్గాభివృద్ధికి ప్రయత్నములు సలిపిరి, కాని అవి అన్నియు వ్యర్థమయి వారు తమ పదవులకు రాజీనామాను ఇవ్వవలసివచ్చెను.

ఈసంవత్సరమున ప్రెంచి బడ్జెటునందు వ్యయముకన్న ఆదాయము సుమారు 12 మిలియనుల ఫ్రాంకులు హెచ్చుగనుండునని అంచనా వేయబడెను. కాని ఈ సంవత్సరము ఆదాయముకంటె వ్యయము 15 మిలియనుల ఫ్రాంకులు హెచ్చుగనుండునని పలువురు అభిప్రాయపడుచుండిరి.

ఏ పార్టివారు ప్రభుత్వమునకు వచ్చినను, వెంటనే ప్రాంకును బంగారు ప్రమాణమునుండి తొలగించెదరనిగాని, లేక హిట్లరుగారిపైకి త్రిక్కెత్తెదరని కాని ఈవిధముగ అనుకోలేము. మిగత పరిస్థితులన్ని అనుకూలముగనేనా, ఏమియుచేయజాలరు. గత రెండు లేక మూడు మాసములనుండి ప్రెంచి ప్రభుత్వపు ఆదాయము ఎక్కువగ వచ్చుచుండెను. ప్రాన్సు జర్మనుల ప్రమాణములనూడ కొంతవరకు తగ్గుచుండెను. కావున ప్రాంకును ఎప్పటికైనను "డివాల్యుయేట్" చేయవలసిన విధియైనప్పటికి, నూతన ప్రభుత్వమువారు వచ్చిన వెంటనే తెలపెట్టిన రమణుకు వీలులేదు.

నియమ యర్ గారి నివేదిక

చాల కాలమునుండి అందరును ఆతురతతో ఎదురుచూచుచున్న నియమ యర్ గారి రిపోర్టును, ఇండియా గవర్నమెంటువారు ఈ వారమున జలుపరించిరి. ఇండియా కేంద్ర ప్రభుత్వమునకును రాష్ట్ర ప్రభుత్వములకును గల ఆర్థిక సంబంధమునూర్చి, నియమ యర్ గారు విచారించి ఇండియా యందు ఫెడరియలు 1937 నాటికి నూతన రాజ్యాంగ పద్ధతులను ప్రవేశపెట్టుటకు వీలగునని తెలిపిరి

కేంద్ర ప్రభుత్వమునకును రాష్ట్రములకును ఉన్న ఆర్థిక సంబంధమును ఇదివరలో పలువురు చర్చించుటకు కాని సంతోషకర మార్గమును ఎవ్వరును తెలుపజాలక పోయిరి ఈ రిపోర్టుకూడ ఏమియు సంతృప్తికరముగ లేదు. • •

ఇందు ముఖ్యముగ, కేంద్ర ప్రభుత్వమువారు కనీసము 5 సంవత్సరములవరకు రాష్ట్ర ప్రభుత్వములకు ఒక కానీసైనను ఇవ్వవలసినపని లేదని తెలిపిరి. ఇందుకు ముఖ్యకారణము కేంద్ర ప్రభుత్వమును బలపరచుటకు ఆతదనంతరము, కేంద్ర ప్రభుత్వమునకు వచ్చుచున్న ఇన్‌కమ్ టాక్సునందు నూటికి 50 వంతున మిగతా రాష్ట్రములకు పంచిపెట్టవలెననిరి. అందు బెంగాలు, బొంబాయి, 20% వంతున వచ్చును. 10 సంవత్సరముల అనంతరము రాష్ట్ర ప్రభుత్వములు పూర్తిగ ఇన్‌కమ్‌టాక్సును అనుభవించవచ్చునని తెలిపిరి.

కాని హిందూదేశపు ఆర్థిక సౌష్టవము క్రమముగా అభివృద్ధిచెందుచుండి. హిందుదేశపు రైళ్లపై ఆదాయము హెచ్చి జనరలు రివిన్యూలకు సహాయ మొనర్చినయెడలను, ముందు సైన్యములపై ప్రభుత్వవారు ఎక్కువ పయికమును జెచ్చింపవలసిన అవసరము లేకున్నయెడలను, కేంద్ర ప్రభుత్వమునుండి రాష్ట్రములకు కొంత పయికము రాగలదు

కాని, నూతన సంస్కరణలను ప్రవేశపెట్టిన యెడల రాష్ట్రములపై కెక్కుడు బాధ్యతలకలదు. కావున వారికి ఎక్కువఆదాయములు కావలెను ఇట్లు వారి ఆదాయము హెచ్చగించిన, వివిధ రాష్ట్రముల యందు మంత్రివర్గములు ఏ కార్యమును పూర్తిగ నెరవేర్పజాలవు

కనీసము ఇంక అయిదు సంవత్సరములవరకు ఇండియా యందు రైల్వేబడ్జెటునందు ఆదాయ వ్యయములు సరిపోవునని తెలచుటకు వీలులేదు. ఆ పై సంవత్సరములయందుకూడ, రైల్వేపై ఆదాయము జెనరలు రెవిన్యూలకు కొంత భాగము వచ్చునని తెలచుటకుకూడ అవకాశములేదు. నూతన మంత్రి వర్గములు క్రొత్త పన్నులు విధింపవలసివచ్చును. సౌన్యముల పై ఖర్చుగుమెత్తములను తగ్గించుట వీలులేదు. అట్టియెడ ఈ నియమయర్ గారి రిపోర్టు మన దేశమునం దవ్వరికిని అనుకూలముగనుండనిది పలువురు ఖండించుట సమంజసము.

స్టీలు షేరుల అభివృద్ధి

గత రెండులేక మూడు నెలలనుండి మాంద్యమును తాల్చియున్న బొంబాయి స్టాకు మార్కెటు ఈ వారమున తేజోవంతముగనుండెను. యుద్ధము వచ్చును భయములు చాలవరకు తగ్గెను, పరిశ్రమలు చాల అభివృద్ధి నొందుచుండుటచే, ఈ పరిశ్రమల కంపెనీల వాటాలన్నిటి ధరలు క్రమముగ పెరుగుచుండెను. నేడు మన దేశమున ఇనుము, ఉక్కు, సిమెంటు మొదలయిన పరిశ్రమలు చాల అభివృద్ధి నొందుచుండెను. అన్నిటికంటెను ముఖ్యముగ స్టీలు కంపెనీలన్నియు చాల ఎక్కువగలాభములను పడయుచుండెను. తొలత స్టీలు కంపెనీనిగూర్చియు, దాని యొక్క అభివృద్ధినిగూర్చి, ఈ వ్యాసములయందు పలుమారులు వ్రాసియుంటిని. నేను నాలుగేళ్ల అయిదు వారముల క్రిందట ఊహవలన తెలిపిన లెక్కలన్నియు నేడు నిజమయ్యెను. ఈ కంపెనీవారు ఆర్డినరీషేరుపైన రు. 6ను డిఫరుడు షేరుపైన రు. 3112 వంతునను డివిడెండు ఈసంవత్సరము పంచుచున్నారు. ప్రస్తుతము ఆర్డినరీషేరు రు. 150 వంతునను, డిఫరుడుషేరు రు. 515 వంతునను ఉండెను. పై సంవత్సరము ఆర్డినరిషేరుపైన రు. 9 వంతునను, డిఫరుడుషేరుపైన కనీసము రు. 30లును డివిడెండు పంచిపెట్టుటకు చాల అవకాశములకలవు. నేడు అన్ని పరిశ్రమలకంటెను, ఎక్కువ అభివృద్ధి కాంచుచున్నది, ఉక్కుపరిశ్రమయే.

ఈపరిశ్రమనుగూర్చి ఇదివరకే విపులముగవ్రాసియుండుటవలన, మరల వ్రాయకుండ క్లుప్తముగ తేల్చవచ్చును. ఈ పరిశ్రమయందు పని చేయుచున్న మంచి కంపెనీల షేరులను ప్రస్తుత ధరలయందుకొన్నవారు, ఒకటి రెండు సంవత్సరములలో తమ పయికమును రెండింతలకు పెంపొందించెదరనుటకు సందేహములేదు. కావున ప్రతివారును ఈ స్టీలు కంపెనీల షేరులు కొనుట చాల ఉత్తమము.

సీమెంటు కంపెనీల షేరులుకూడ చాల అనువుగనుండెను. సీమెంటు మర్చెంట్లు ప్రయత్నములు చాలవరకు పూర్తి అయ్యెను. కొద్దిదినములలో ఈ ప్రయోజనమును వాటాదారులకు తెలిపెదరు. అట్టియెడ ఈ షేరుల ధరలు అన్నియు ఇంక ఎక్కువగ పెరుగుటకు అవకాశములకలవు. బుండి, పంజాబు, ఓఝా, రాయల్ సిమెంటు, కృష్ణదేవిపురము షేరు వగైరావాటి ధరలు క్రమముగ హెచ్చునని నమ్మవచ్చును.

తిరుపతి రిజిస్ట్రీమను ఏరియా

తిరుపతి పురపాలక సంఘపు కమిషనరు యిటుల ప్రకటించుచున్నారు:- తిరుపతి రిజిస్ట్రీమను ఏరియాలో నుండు ప్రజలు రాష్ట్రీయ అసెంబ్లీకి వోటర్లుగ తమ పేర్లను నమోదు చేయదలచువారు ఈ నెల 14 తేదీనుండి 20 వ తేదీలోపుగ ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకును మధ్యాహ్నం 4 గంటల నుండి 6 గంటల వరకును పట్టణములో నుండు 6 పోలింగు స్టేషనులందు తమ దరఖాస్తులను కమిషనరువద్ద దాఖలు చేసికోవలెను. దరఖాస్తు పత్రములు పురపాలక సంఘ కార్యాలయమున దొరకగలవు.

ప్రపంచ పరిణామము

ఫ్రెంచి ఎన్నికలు-సామ్యవాదుల విజయము - ఫ్రాన్సుయొక్క విదేశాంగ వ్యవహారదక్షతయందు మార్పు సూచనలు - జర్మనీ ఫ్రాన్సుకు సళ్ళత, కుగ్గనాళి - నానాజాతి సమితియొక్క భవిష్యత్తు

(డాక్టరు లంక సుందరంగారు)

ఆంధ్రపత్రికకు ప్రత్యేకము)

సింలా, మే 6:—

గత సోమవారంనాడు జరగిన ఎన్నికల ఫలితముగా, ఐరోపాఖండము యొక్క రాజకీయ పరిణామము విశేషమగు మార్పును పొందగలదను సూచనలు యిప్పటిలో అగుపడుచున్నవి. ఈ ఎన్నికలయొక్క ముఖ్యాంశములు రెండు. మొదటిది, సామ్యవాదులయొక్క విజృంభణము. రెండవది, యితరపార్టీలయొక్క సహాయములేకుండ, సామ్యవాదులు ప్రభుత్వమును నడుపగల్గుట. ముఖ్యముగా బ్రిటిషు పార్లమెంటరీ విధానమును బాగుగ గుర్తించు భారతీయులకు, ఈ ఫ్రెంచి ఎన్నికలయందు విడ్డూర్యమేదియు కనుబడజాలదు. ఏలనన, బ్రిటిషు సంప్రదాయము ననుసరించి, ఒకపార్టీయొక్క ప్రభుత్వము కొంతకాలము చలామణిచైసిన తరువాతి, మరియొకపార్టీవారికి ప్రభుత్వమును నడుపుటకు అవకాశము నిచ్చుట ప్రజాస్వామ్యకములయొక్క ముఖ్యమైన బాధ్యత అని వీరి సిద్ధాంతము యింగ్లండులో, కార్మిక ప్రభుత్వములు రెండు పర్యాయములు జరిగియుండలేదా! కావు, సామ్యవాదులు ఫ్రాంసుయొక్క శాసనసభయందు అత్యధిక ప్రాతినిధ్యమును, పదవీకాంక్షిణీరదవలన ప్రవేశము కలవర పడనవసరము లేదు, మన మభిప్రాయ పడవచ్చును ఇవేవిధముగా, సామ్యవాదులు యితర పక్షములయొక్క సహాయములేకుండ ప్రభుత్వమును నడుపగల్గుట ఆమోదింపదగు విషయమని మనము భావించుట సహజము. కాని, సంపూర్ణముగ విచారణజేసినయెడల, ఈ ఎన్నికలవలన ఫ్రాంసునందే గాక, ప్రపంచరాష్ట్రములందన్నిటియందు గూడ విశేషమగు మార్పులు కలుగగలవని మనకు గోచరము కాగలదు.

ఫ్రెంచి పార్లమెంటరీ విధానము - విదేశాంగ వ్యవహారదక్షత.

ప్రపంచ రాష్ట్రముల శాసనసభలన్నిటికన్నను, ఫ్రాంసు దేశముయొక్క శాసనసభయందు ఆర్థిక్యకరమగు విశేషము లనేకములుగలవు యింగ్లండును గురించి విచారించినయెడల, విశదమగు విషయమేమన, యుద్ధానంతర కాలమువరకు ముఖ్యముగా రెండు పార్టీలు మాత్రము పార్లమెంటునందుండెడివి. గత ముప్పది సంవత్సరములలోను, లేబరుపార్టీయొకటి ప్రజ్వరిల్లియున్నటిలో పార్లమెంటునందు మూడు ముఖ్య పార్టీలుండునటుల కనినది. అయినను, లేబరుపార్టీ తియారవనప్పటికి, లిబరలు పక్షము క్షీణింప సాగినది. యిప్పటిలో, బ్రిటిషుపార్లమెంటునందు లిబరలుపక్షము ఆనాయకత్వమును స్వీకరించినవనుటలో ఆశ్చర్యము లేదు. బ్రిటిషు పార్లమెంటరీ విధానమునకు కెంపుపార్టీల పద్ధతి ప్రబలమగు సహాయము జేయుచున్నది. యింగ్లండులమున యింగ్లండునందు ప్రభుత్వముల యొక్క కాలపరిమితి మూడు నాలుగు సంవత్సరములై యున్నది. యిందువలననే, బ్రిటిషు పార్లమెంటరీ విధానమునకు, బ్రిటిషు ప్రభుత్వములకు పటుత్వమెక్కువగా నుండుట తటస్థించినది.

ఇక, ఫ్రాంసు సంగతి విచారించినయెడల, రెండు మూడు ముఖ్యాంశములు తేలగలవు. ఫ్రాంసునందు లెక్కకు మించిన పార్టీలు గలవు. మూడవ నెపోలియనుచక్రవర్తి పదచ్యుతుడైనప్పటి నుండి యిప్పటివరకు యిట్టి అధిక సంఖ్యాకమగు పార్టీవిధానముమీద ఆధారపడి యుండుటవలన, ఫ్రాంసుయొక్క పరిపాలనావిధానము క్షణభంగురమగు ప్రభుత్వముల కార్యక్రమమును ఆవరించుకొనియుండుట తటస్థించినది. యిరువదవ శతాబ్దమున ఫ్రాంసుయొక్క రాజకీయ నాయకులలో ముఖ్యుడైనదగు బ్రియాండు మహాశయుడు తన జీవితకాలమునందు మూడుపర్యాయములు ప్రధాన మంత్రిగాను, పదునొకండు పర్యాయములు విదేశాంగ మంత్రిగాను, యిరువదిమూడు పర్యాయములు ఎదో వకశాఖయొక్క మంత్రిగాను దేశసేవ జేయగల్గెను !!! ఇంతటి ఘనమగు ప్రభుత్వములుండుటవలన యిట్టి అనుకూలమును ప్రభుత్వ సేవ బ్రియాండుగారికి చేయగల్గెను. యింగ్లండునందువలె పక్షప్రభుత్వము పార్లమెంటునందు ఓడిపోయినపుడు క్రొత్త ఎన్నికలు ఫ్రాంసునందు జరుగుట రివాజుకాదు. డెప్యూటీల నెంబరునందుగల వివిధ పక్షములలోనుంచి నాయకులను క్రొత్త పద్ధతి మీద ప్రాకుజాన్సీ, పరాజితుడైన ప్రధానమంత్రి మరియొకపర్యాయము ప్రభుత్వమును తయారుజేయుటగూడ ఫ్రాంసునందు అనేకసారులు జరిగియుండెను. ఫ్రాంసునందు పెద్దలశాసనసభకు ఏడుసంవత్సరములు డెప్యూటీల చేంబరుకు నాలుగుసంవత్సరములు కాలపరిమితియై యుండుటవలనను, ఈ కాలపరిమితిలో ఏలు ప్రభుత్వపరాజయమవలన శాసనసభ దద్దుచేయగూడదనుసిద్ధాంతమువలనను, ఫ్రాంసుయొక్క గాంభీర్యము, యితరరాజ్యాంగములవలె గాక, యొక ప్రత్యేక విధమున నడుపబడుచున్నది

డెప్యూటీ చేంబరును తీసికొని మనము విచారించిన, మూడుసమూహములు కనబడును ఫ్రెంచి భాషయందు, వీటికి, పక్షి, మధ్య, ఎడమపక్షసమూహములని నామధేయములు కుదిపికుయువారు యింగ్లండునందలి కన్సర్వేటివులకు, మధ్యపక్షమువారు లిబరలుపక్షమునకు, ఎడమపక్షము రుకార్మికపక్షమునకు మనముయోచ్చవచ్చును కాని, ఈమధ్యదు సమూహములందు లెక్కకుమించిన ఉపసమూహము లనేకములు గలవు. సర్వమును పార్టీవిధానము లేకపోవుటచేత, యిట్టియుపసమూహముల సమ్మేళనమునుమీద ఫ్రెంచిప్రభుత్వాలు ఆధారపడియుండుట తటస్థించినది. బ్రిటిష్ పార్టీల విధానమునందు అనేక గొప్పలక్షణములుండగలవు. మొదటిది, దేశమునందు పార్టీలఅభిరుచి పెండు. పార్టీనాయకులకు పార్టీసభ్యులందరు విశ్వాసముతో సహాయముచేయుట రెండవ లక్షణము. విప్లవపరిస్థితులలో కాక యితరసమయములందు ఒక పార్టీమరియొకపార్టీయొక్క సహాయముమీద ఆధారపడుట బ్రిటిష్‌వారెఱుగరు. కాని ఫ్రాంసునందు పార్టీల సమ్మేళనమునుండినగాని, ప్రభుత్వకార్యక్రమము సాగజాలదు. యిందువలన కక్షులు కుట్రలు ఫ్రాంసునందు పెండు. గతయిరువదిసంవత్సరములలో సగటున ప్రతిప్రభుత్వము తొమ్మిదినెలకన్న నెగ్గలేకపోవుట రివాజయినది. 1931 లో స్టీసుమంత్రి యొక్క ప్రభుత్వము మూడురోజులు మాత్రమే పరిపాలన చేయగల్గినది !!!

గతిసోమవారము జరిగిన ఎన్నికలలో న్యాయవాదులు 375 స్థానములు, మాధ్యమికపక్షమువారు 114 స్థానములు, కుడిపక్షమువారు 124 స్థానములు సంపాదించిరి. అనగా, పరియపక్షట్టు దట్టములుండిన, సామ్యవాదులు, కుడి, మధ్యపక్షములయొక్క సమ్మేళనమును గూడ అతిసులభముగా ఓడించగలరని రూఢిగా తేలుచున్నది. యిట్టివిషయము ఫ్రెంచి ప్రజాసామ్య చరిత్రయందు మనమెప్పుడు గమనించి యుండలేదు. యింగులకైనను, ఫ్రెంచి ఎన్నికలకు ప్రత్యేక ప్రాముఖ్యముండుట సహజము.

తదుపరి, సామ్యవాదులు ప్రభుత్వమును నడుపుట తటస్థించిన యెడల (నేను ఈవ్యాసమును వ్రాయుటకికి వారు ప్రభుత్వమునుఏర్పాటుచేయు సూచనలు మాత్రమే పొరిసునుండి బయలుపడియున్నవి) ఫ్రాంసుయొక్క విదేశాంగ సిద్ధాంతములు తారుమారగుట తప్పదు. సామ్యవాదులు "లియాన్ బ్లూం"అను కార్మిక నాయకునియొక్క ప్రధాన మంత్రిత్వమును ఖాయపరుప గలరు. లియాన్ బ్లూంగారు అంతర్జాతీయ కార్మిక నాయకులలో ముఖ్యులనుటలో సందేహములేదు. ఈయన గతపదిసంవత్సరములలోను అంతర్జాతీయ కార్మిక సభయందు ఫ్రాంసుయొక్క ప్రతినిధిగా ప్రాముఖ్యమునిచ్చియుండెను జనీవాలో జరిగిన ఈయనయొక్క ప్రతిభను వారు త్సరము ంమని చియుంటని ్లయొక్క మానసిక స్థైరి అందరికిని తెలసిన విషయమే నానాజాతి మితి యు దీగాని ప్రపంచకల్యాణము ద్ధి పజాలదని ఈయనయొక్క గట్టి నమ్మకము నానాజాతిసమితిని పటుట ంయొక్క ముఖ్యోద్దేశము. ఇట్ట ్ల్ల కార్మికాధిమాని, కార్మిక నాయకుడు, అంతర్జాతీయ సౌభాగ్యమును విశ్వసించు మనీషి, యితరపక్షముల సహాయము లేకుండ ఫ్రాంసునందు కార్మికప్రభుత్వమును నెలకొల్పుట ప్రపంచ పరిణామమునకు ప్రత్యేకమగు ప్రాముఖ్యమును కల్గించు నను టలో ఆశ్చర్య మండిరాదు!

ఐరోపాఖండ పరిస్థితులు-లావాల్ సార్రోగారిలప్రవర్తి

ఫ్రాంసునందు కార్మిక ప్రభుత్వము వచ్చు సమయమునకు మనము గత రెండు మూడుసంవత్సరములలో ఫ్రాంసుయొక్క విదేశాంగ వ్యవహారము లెటుల నిర్వర్తింపబడినవో గమనించుట ఆవశ్యకము. లావాల్ యొక్క ప్రభుత్వము పోయి అయిదునెలలాయెను. ఆయనయొక్క మంత్రివర్గము యిటలీ-అబిసీనియా యుద్ధమునందు విముఖత వహించిన విషయము పాఠకులకు తెలియకపోలేదు. గత నవంబరులో నానాజాతి సమితి, యిటలీ అబిసీనియామీద అక్రమముగ యుద్ధముసిన దని తీర్మానించి, యిటలీమీద ఆంక్షలను ప్రయోగించు సమయమున, లావాల్ గారు ఫ్రాంసు తరఫున అతినీచముగా ప్రవర్తించి యుండెను. లావాల్ యొక్క ప్రతిఘటనవలనే, బ్రిటిషు విదేశాంగమంత్రి ఈడెన్‌గారు, గత డిశంబరులో విచారింపబడిన నూసి ఆంక్షలను యిస్పటికినీ ఇటలీమీద ప్రయోగింపబడ జేయలేక పోయెను ఈ లావాల్‌గారే, సర్ సామ్యుయల్ హోరుగారితో ఏకీభవించి, అబిసీనియా దేశమును ఇటలీకి ఇష్టమగు రీతిని పంచి యిచ్చుటకు కార్యక్రమమును తయారుజేసి యుండెను కాని, ఇంగ్లండు సర్ సామ్యుయల్ హోరుని పదచ్యుతుని గావించిన వెంటనే, లావాల్‌గారు కూడ తన ప్రధాన మంత్రిత్వమునకు రాజీనామా ఇచ్చియుండెను. యిదేవిధముగా, లావాల్ యొక్క యాజమాన్యము క్రింద, ఫ్రాంసు, జర్మనీయొక్క హక్కులను అణగద్రొక్కుటకు అమోఘమగు ప్రయత్నములు సల్పి యుండుట గూడ జగద్విదితము లావాల్‌గారి అనంతరము సార్రోగారు ప్రభుత్వమును నిర్వహించుచుండెను. గత నాలుగు మాసములలో, జర్మనీ, రైను ప్రాంతమును తన సేనలతో ఆక్రమించి, యుద్ధానంతర కాలమునందు, తదుపరి 1925 లో జరిగియుండిన అనేక అంతర్జాతీయ సంధి పత్రములను రద్దుజేసి యుండెను. యిందుమూలమున, ఫ్రాంసునందే గాక, ఐరోపా ఖండమునందంతను గగ్గోలు పుట్టినది. యిప్పటివరకును ఆ అలజడి తగ్గలేదు. హిట్లరు శాంతించిన గాని ఐరోపాఖండము శాంతింపజాలదు. హిట్లరు యొక్క కార్యక్రమము అనేక దేశములకు కష్టమగా తోచుట సహజము. కాని, హిట్లరు, జర్మనీకి, యుద్ధము సమాప్తియైన తరుణమున జరగియుండిన పరిణామమును గల్గిన యిక్కట్టులను తిప్పింప ప్రయత్నించుట సక్రమమని ఫ్రాంసు అప్పుకొనిన గాని, ప్రపంచము నందు శాంతి యుండజాలదు. యిట్టిక్లిష్ట పరిస్థితులలో, కార్మిక పక్షము విజృంభించి, ఫ్రాంసు యొక్క ప్రభుత్వమును నిర్వహించుటకు పూనుకొనియున్నది. విశేషములను మార్పు లుండుట యందాశ్చర్య మేమి?

ఫ్రెంచి కార్మిక ప్రభుత్వము-నానాజాతి సమితి యొక్క భవిష్యత్తు

కార్మిక ప్రభుత్వము ఫ్రాంసు యొక్క విదేశాంగ వ్యవహారముల నెటుల నిర్వర్తింపగలదు ? యితర ప్రపంచరాష్ట్రములు దేయుచున్న ముఖ్యమైన ప్రశ్న. నానాజాతి సమితియొక్క ప్రతిభ యిప్పటిలో చాలవరకుక్షీణించిపోయిన దనుటలో ఆశ్చర్యమేమియు లేదు. 1931 నుండి యిప్పటివరకు జపాను, చీనాలో జరిపియుండిన దుండగములను ఆపలేకపోయినందున జాతిసమితియొక్క ప్రతిష్ఠకు చాల కొరతిగల్గెను. కాని, అప్పటిలో ఈ చీనా సమస్యయందు విశేషబాధ్యతగలిగిన అమెరికా, రష్యాలు జాతిసమితి సభ్యత్వమును పొందియుండక పోవుటవలనను, వాటియొక్క విముఖత్వమువలనను, జాతిసమితియొక్క చిక్కులను గురించి అందరికి అవగతమగ్గలెను. కాని, ఆ యుగసన్నిసన్నజ సమాశేషము నిష్ప్రయోజనమగుటవలనను, జర్మనీయొక్క సమస్యను క్రమముగా విడదీయలేకపోవుట చేతను, అన్నిటికంటె ముఖ్యముగా, అబిసీనియాను యిటలీయొక్క బారినుండి తప్పింపలేకపోవుటచేతను జాతిసమితి విచ్ఛిన్నమైనదా అను ప్రశ్న యిప్పటిలో అందరు అనుటకు తటస్థించెను.

నా అభిప్రాయములో, జాతిసమితియొక్క నిష్ప్రయోజకత్వమునకు ముఖ్యకారణము ఫ్రాంసుయొక్క ప్రవృత్తి అనియే. పై ఉదహరించిన విషయములను గమనించినయెడల ఫ్రాంసుయొక్క దౌర్బల్యత విశదమగాగలదు. ఫ్రాంసుకు అన్ని విధములైన సహాయములు జాతిసమితివలన సమకూరవలయునని కోరిక. జర్మనీయొక్క "రుండగమలను" జాతిసమితి అణచివలయునని ఫ్రాంసు ఆశించుచున్నది, కాని, యిటలీయొక్క దుండగములను అణచుటలో ఫ్రాంసు జాతిసమితి కార్యక్రమమును ప్రతిఘటించి యుండెను. ఇట్టి స్వార్థపరాయణత్వ మున్నంతవరకు ఫ్రాంసు జాతిసమితిని నాశనమును జేయకమానదు.

కాని, కార్మికప్రభుత్వము ఫ్రాంసునందు నెలకొల్పబడిన విషయము, జాతిసమితియొక్క ప్రాముఖ్యత మరల ఉన్నతస్థానమును స్వీకరింపగలదను ఆశ యిప్పటిలో రాజకీయవేత్తలను ఆవరించియున్నది. లియాన్ బ్లూంగారు ప్రధానమంత్రి అనుట తటస్థించినయెడల యిట్టిమార్పులు రాగలవు. గత సంవత్సరానంతరమున, బ్లూంగారు ముస్సోలినీ చర్యలను తీవ్రముగ ఖండించియుండలేదా! వర్సైల్సు సంధిపత్రము, హిట్లరుయొక్క కార్యక్రమము వలన రద్దుజేయబడినది. అటుల రద్దుజేయబడినదని ఫ్రాంసు ఒప్పుకొనినయెడల, నానాజాతిసమితి నూతనవిధముగా నిర్మాణింపబడగలదు. బ్లూంగారి కార్మికవాదులు చేయవలసిన ప్రయత్నములలో యిది ప్రథమము. అటుల ఒప్పుకొనిన యెడల, జర్మనీ జాతిసమితియొక్క సభ్యత్వమును తిరుగ స్వీకరింపగలదు. హిట్లరు అటులచేయుటకు సంసిద్ధుడైయున్నాడు.

ఇక రెండవ విషయము. అన్యాయముగా, అబిసీనియా యిటలీచేత నాశనము జేయబడినది అబిసీనియా చక్రవర్తి దేశమునవలి పలాయితుడాయను. యిప్పటికైనను, నానాజాతిసమితి, అబిసీనియాను సంపూర్ణముగా రూపుమాపకుండ జేయగలదు. ఫ్రాంసు లేనిశ్రద్ధతో ప్రవర్తించిన యెడల, సంగతిసమయమున అబిసీనియాలో కొంత భాగమునకైనను నీలాసీ చక్రవర్తిని రాజుగా జేయుట ప్రథమ కర్తవ్యము. యిటుల ప్రవర్తించినయెడల, నానాజాతిసమితిని ఎత్తివేయవలసి వచ్చును.

ఫ్రాంసుయొక్క కార్మిక ప్రభుత్వము యొక్క కృషివలనగాని, నానాజాతిసమితి నిలువజాలదు. పైగా ప్రపంచశాంతి నిలువజాలదు.

శ్రీ దుర్గా కళామందిరము. బెజవాడ.

ప్రతిదినము మూడుప్రదర్శనములు

సాయంత్రం 6-30] [రాత్రి 9-45

1936 సం॥ మేనెల 8 వ తేదీ శుక్రవారం మొదలు

ఈస్టుయిండియా ఫిల్ముకంపెనీవారి క్రొత్త రెండు తెలుగుటాకీలు

సతీఅనసూయ

(సతీసతులందరు బాలబాలికలు)

ధువవిజయము

పాత్రధారులు:—

మాస్టరు జి. నరసింహస్వామిగారు	ధ్రువుడు
మాస్టరు జి. భాస్కరరావుగారు	ఉత్తను
మిస్ యం. హేమలత	సురుచి
,, సీతారాం	సునీతి
,, లలిత	వాసంతిక

భారతప్రజల కఱవుసంఘము

బెంగాలువఱదనష్ట పరిహారమునకు రు 25,000 గ్రాంటు

సిమ్లా, మే 9:—

భారతప్రజల కఱవుసంఘ కార్యనిర్వాహకులు సర్ జగదీశ ప్రసాదుగారి అధ్యక్షతనున్న సమావేశమై బెంగాలులో ఈమధ్య సంప్రాప్తమైన కఱవునష్ట పరిహారమునకు రు 25000 గ్రాంటు మంజూరుచేసిరి. ఈగ్రాంటు సద్వినియోగ పడినటుల సంఘమువారికి వచ్చిన పక్షమున మూడునెలలు గడచినతర్వాత ఇదేమొత్తమో మరల సహాయము చేయవలెనని సరవారు తీర్మానించిరి.

ఈమధ్య ఆరకాన్‌లో సుపానుగాలివలన కలిగిన నష్టమునుగూర్చి సభవారు చర్చించిరి. అధికారరీత్యా చేరినసమాచారమువలన, ఆప్రాంతములోని వారికి నష్టపరిహార మవసరమని తోచునెడల సహాయము చేసెదమని సభవారు స్పష్టపఱచిరి. (అ. ప్రె)

మైసూరుమహారాజు

ఊటీ చేరుట

ఉదకమండలము, మే 9 —

మైసూరుమహారాజు మైస